ఆంధ్ర సచిత్ర వార పత్రిక

1-5-81

ఒక రూపాయి





REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి

CASCP-4-244TL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]
శుక్రవారం : 1-5-'81
దుర్మతినామ సం. చైత్ర బ. ద్వాదశి
సంపుటము 74 : సంచిక 33
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

"ఉత్తరాలు"

ఉత్తరాల శీర్షిక విజ్ఞాన దాయకంగా ఉండాలి కాని కేవలము ఫలానా ముఖచిత్రం బాగుంది అని వ్రాసే ఉత్తరాలకు అవకాశం ఇవ్వకూడదు. ఈ మధ్య మూడు నాలుగు నెలలనుండి చూస్తున్నాను. ఆంధ్ర పత్రిక వారపత్రికలో ఉత్తరాల శీర్షికలో ఉత్తరాలు కూడా కథలవలె శ్రీయుతులు బద్వేలి రమేష్, కందిగట్ల ప్రభాకర్, నందిగామ మణిమోహనకృష్ణ, చంద్రశేఖర్ దేశాయ్, అన్వర్‌హుస్సేన్, రాకుర్తి సత్యనారాయణ, పెన్మెత్స సూరిబాబు మొ: కొద్ది మందికే పరిమితమై యుండంటే వాలి బాధకల్గిస్తోంది.

ఉత్తరాల శీర్షికలో కేవలము ఫలానా ముఖచిత్రము బాగుంది అని వ్రాసే ఉత్తరాల కన్నా పత్రిక అభివృద్ధికి చేయువలసిన మార్పులు, చేర్పులు, కూర్పులు మొ. సంబంధించిన సలహాలకు, విజ్ఞాన విషయాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే....

కొల్వ సత్యేంద్ర కృష్ణ (విశాఖపట్నం)

బొమ్మల మహా భారతం

శ్రీ మండపాక సీతారామాంజనేయులుగారి మహా భారతానికి చిత్రానువాదం నో బ్రహ్మ కార్యమే. వారికి మా కృతజ్ఞతలు. ముఖ్యంగా యుద్ధం దృశ్యాలు అద్భుతంగా ఉండడమేగాక, పద్మవ్యూహం అంటే ఎలా ఉంటుంది చాలమందికి ముఖ్యంగా బాలలు దీనిమాత్రంగా తెలుసుకోవచ్చు.

ఎస్. కె. రావు (కొవ్వూరు)

పంటలు

నేను 4—3—81న వ్రాసి పంపిన "ఎండ లో ప్రాయుజాగ్రత్త" ను— 10—4 —81 వార పత్రికలో ప్రచురింపసందులకు ధన్యవాదములు. కాని రచయిత్రిపేరు "ఎం. వి. రమణమ్మ" బిలాస్‌పూర్ కు బదులు "ఎం. వి. రుక్మిణమ్మ — బిలాస్‌పూర్" అని ప్రచురించితిరి. ఈ చిన్న ముద్రా రాక్షసమును సరిచేయుమని కోరుతున్నాను.

ఎం. వి. రమణమ్మ (బిలాస్‌పూర్)


కవిత

దుర్మతి ఉగాది సంచిక మా అభిమానపత్రిక ఆంధ్ర పత్రిక వారపత్రిక సుందరంగా ఉంది. ముఖచిత్రం, ఆనందారామంగారి సీరియల్ తో సహా. ఐతే కథలకన్నా కార్టూన్లు, కార్టూన్లకన్నా కవితలు గొప్పగా ఉన్నాయి. 50వ పేజీలోఉన్న శ్రీ విద్యారణ్య కామ్లేకర్ గారి కవిత జీవన సత్యాన్ని చక్కగా వివరిస్తూ చెప్పింది. ఆ కవిత అదిశంకరుల మిథ్యావాదాన్ని స్ఫురణకు తెప్పించింది.

ఇ. పాండుకుమార్ (కాకినాడ)

(58వ పేజీ చూడండి)

లోకం పోకడ * డికెమెన్



సీరియల్

ఇంద్రసింహాసనం

సి. ఆనందారామం

7

(గత సంచిక తరువాయి)

నహుషుడు భూలోకంలో భారీగా దేవాలయ నిర్మాణానికి పూనుకొన్నాడు. శివకేశవు లిద్దరిలో ఎవరిని కాదంటే, ఎవరికి కోపం వస్తుందోనని, ఒక పట్నంలో శివాలయం కట్టిస్తే - మరోక పట్నంలో కేశవాలయం కట్టించాడు. సమర్థులైన శిల్పులతో దేవాలయం గోడలమీద ఆయా దేవతల క్రీడావిశేషాలన్నీ చెక్కించాడు. సంప్రోక్షణలూ, పూజలూ, హోమాలూ, అన్నీ భారీఎత్తున జరిపించాడు.

దక్షిణాలు కూడా దండిగా ఇచ్చాడు. సంతర్పణలూ సమారాధనలూ జరిపించాడు. భూలోకంలో అంతటా నహుషుడి ఖ్యాతి వ్యాపించసాగింది.

ఆదేసమయంలో సామాన్యజనంలో హాహా కారాలు చెలరేగ సాగాయి భూలోకంలో కుబేరుడి అనుచరులవల్ల సామాన్యులకు కలుగుతున్న బాధలు రోజురోజుకీ క్రమిమించ సాగాయి.

దిక్పాలక పదవిలోఉన్న కుబేరుడికి అంత సంపద ఎలా పోగుపడిందో ఎవరికీ తెలియదు. ఎవరి ఊహాగానాలు వాళ్ళవి. అతడు అందరికీ పెట్టుబడి పెడ్తాడు. ముఖ్యంగా ఇంద్ర పదవిలో ఎవరున్నా అడిగినంత అప్పు ఇస్తాడు. ఎందుకైనా మంచిదని ఘంటాకర్ణుడనే పిశాచాన్ని తనకు అనుచరుడిగాఉంచుకొన్నాడు. దిక్పాలకుడికి — అందునా, దేవలోక పాలకుడికి పిశాచం అనుచరుడిగా ఉండటమేమిటని అందరూ విడ్డూరంగా వ్యాఖ్యానించినా లక్ష్యపెట్టలేదు. అతని ధన రాసులే అతని బలం. వాటి సంరక్షణకీ, పెంపుదలకీ ఘంటాకర్ణుడులాంటి పిశాచాలు అవసరం. కుబేరుడు తను అప్పు పెట్టిన వాళ్లందరినీ అప్పు తీర్చమని వేధించడు. సమయం సందర్భం చూసుకొంటాడు. అవతలి వ్యక్తులు ప్రబలురుగా ఉన్నంతవరకూ వాళ్ళు తన దగ్గిర అప్పు తీసుకోవటమే తన మహా భాగ్యమన్నట్లు ప్రవర్తిస్తాడు. వాళ్ల అధికారం తగ్గిపోగానే, అప్పు వసూలు చేయ టానికి ఘంటాకర్ణుడిని పంపిస్తాడు. ఘంటాకర్ణుడు ఏం చేస్తాడో, ఎలాసాధిస్తాడో అప్పు వసూలు చేసుకుని వస్తాడు.

కుబేరుడి అనుయాయి వర్గమంతా భూలోక కుబేరులుగా వున్నట్లే, ఘంటా కర్ణుడి అనుచరులు కూడా గూండాలుగా ఆ భూలోక కుబేరుల దగ్గిర ఉన్నారు. ఈ కుబేరులంతా ఒకవంక ఇంద్ర పదవిలో వున్న వారి పలుకుబడి పెరగటానికి ధనరాసులు కుమ్మరిస్తారు. మరొక వంక తమ గూండాల ద్వారా నిర్దాక్షిణ్యంగా తాము అప్పులు పెట్టిన వారి దగ్గిర నుంచి చక్రవడ్డీలతో ధనం వసూలు చేస్తారు. వాళ్ల ధనరాసులు పెరిగే ప్రధాన సూత్రం ఇదే! మరి కొందరు వర్తక వ్యాపారాలు పేరిట జనాన్ని దోచుకొంటూ ఉంటారు. అయితే ఈ హాహాకారాలన్నీ సామాన్య జనంలోనే వినిపించటానికి అనేక కారణాలున్నాయి. సామాన్యులే అనేక కారణాల వల్ల అప్పులు చేస్తారు. ఈ భూలోక కుబేరుల ఇనుప పిడికిళ్లలో ఇరుక్కొని వారి గూండాలకు ఎర అవుతూ వుంటారు. రాజ పురుషులకూ, రాజ వంశీకులకూ అప్పులు చేయవలసిన అవసరం అంతగా ఉండదు. అప్పులు చేసినా, వారిని పీడించటానికి భూలోక కుబేరులు వెనుకముందాడు తుంటారు. వారికి స్వర్గంతో రాకపోక లుంటాయి. అంచేత మిగిలిన వారు వాళ్లని గౌరవిస్తారు. ఆ వర్గాల మధ్య జరిగే వ్యవహారాలు సామాన్యుల వరకూ రావు. సామాన్యులు స్వర్గానికి ప్రయాణంచెయ్యలేరు. వారితో స్వర్గలోక వాసులకి అవసరమూ ఉండదు. అంచేత అవస్థలన్నీ సామాన్యులే అనుభవించవలసి వస్తోంది. సామాన్యులకు నిత్యావసరాలే గడవని స్థితి ఏర్పడసాగింది. సంతర్పణలలో భోజనంచేసే మరీ క్రింది వర్గంవారి సంగతెలావున్నా, మానమర్యాదలకు కట్టుబడి గుంభనగా జీవించాలనుకొనే మధ్య తరగతి ప్రజలు, అడకత్తెరలో పోక చెక్కల్లా నలిగిపోసాగారు. క్రిందివర్గం వారికైనా సంతర్పణలు రోజూ ఉండవుకదా! అలాంటి రోజుల్లో పొట్టకింత తిండి దొరకటం కూడా కష్టం కాసాగింది. ఈ నిర్భాగ్యులకు సదుపా యాలు కలిగించే దేవుళ్ళు కొందరు లేక పోలేదుకాని, ఆ దేవుళ్ళకూ, ఈ నిర్భాగ్యులకూ మధ్య పూజారులు లెక్కలేనంతమంది! ఎక్కడ లేని సదుపాయాలూ ఆ పూజారుల దక్షిణలకే చాలకపోవటంవల్ల నిరుపేదల దగ్గిరకి వచ్చేసరికి శూన్యహస్తాలే మిగిలేవి.

ఒక సామాన్య కుటుంబం శోకభారంలో మునిగిఉంది. వరదలలో స్థిరాస్తులు కొట్టుకు పోయాయి. ఇంట్లో సంపదనంతా గూండాల

జరిగినకథ — 3 : వృషపర్వపురానికి చెందిన రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ అందం, తెలివితేటలు, ధైర్య సాహసాలు కల రాకుమారి. ఆమె, మానవ రాకుమారుడు యయాతి ఇరువురూ ఒకరినివిడిచి ఒకరు వుండలేనంత గాఢంగా ప్రేమించుకొంటూరు. యయాతిని కలుసుకొని తమ నగరంపై దేవతల దండయాత్ర ఆపించమని శర్మిష్ఠను వృషపర్వుడు అజ్ఞాపిస్తాడు. తమ అను బంధానికీ, రాజకీయాలకూ తండ్రి ముడి పెట్టడం ఇష్టంలేకపోయినా యయాతిని కలుసుకోవచ్చుననేభావం ఆమెకు ఆనందం కల్గిస్తుంది. ఇంద్రుడు చేసిన ఘోరాలను సహించలేక సప్తఋషులు అతన్ని పదవీ చ్యుతుని గావించి, ఆ స్థానంలో యయాతి తండ్రి నహుషుడ్ని నియ మిస్తారు. అతన్ని ఎలాగయినా దింపేసి మళ్లీ ఇంద్రుడ్ని ఆ స్థానంలో నిల బెట్టాలని ఇంద్రాణి శచీదేవి ఆలోచి స్తూంటుంది. ఆమెకు నారదుడు సహాయ పడతాడు. అతడు నహుషుణ్ని రెచ్చగొట్టి, అగ్ని, వాయు, వరుణ, నిరృతులలో పరస్పర కలహాలూ, అధికార దాహమూ రగిలేటట్లు ప్రవర్తిస్తాడు. యయాతి, శర్మిష్ఠలను ఒకటిగా చేస్తుంది ఇంద్రాణి.



పట్టుకుపోయారు, కుబేరుల బాకీల కింద. కట్టుబట్టలతో, మిగిలింది ఆ కుటుంబం. ఆ సమయంలో ఆ కుటుంబీకులమధ్య ఇంద్రాణి ప్రత్యక్షమయింది.

వారంతా తమ కళ్ళను తాము నమ్మలేక పోయారు. ఇంద్రాణికి సాష్టాంగ నమస్కారాలు చేసారు. పరి పరి విధాల స్తోత్రాలు చేసారు. తమ పాలిటి దేవత తమ ముందు ప్రత్యక్షమైనందున తమను తామే అభినందించుకున్నారు.

ఇంద్రాణి ఆ కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించింది. వారి కష్టాలు తెలుసుకొంది. కంటనీరు పెట్టుకొంది.

"బిడ్డలారా! ఈ ఇబ్బందులన్నింటికీ మూలకారణం మీకు తెలుసునా?" అని అడిగింది.

"ఈ భూలోక కుబేరులు!" అన్నారు వాళ్ళంతా అక్కసుగా.

"కాదు! నహుషుడు!" పొరపాటున కూడా ఇంద్రుడని అనలేదామె!

"అదెలా?"

"బిడ్డలారా! మీరంతా అజ్ఞానంలో మునిగిఉన్నంతవరకూ మీరేమీ తెలుసుకోలేరు. ఈ అజ్ఞానం నుండి బయట పడేంతవరకూ మీకు విముక్తిలేదు. మిమ్మల్ని చైతన్యవంతం చేయటానికే నేను దిగివచ్చాను. ఈ నాడు నహుషుడు ఇన్ని పుణ్య కార్యాలు చేస్తున్నాడంటే, ఆ డబ్బంతా ఎక్కడిది? కుబేరుడిచ్చాడు. ఆ కుబేరుడి కెక్కడిది? ఋణాల పేరిట, వ్యాపారం పేరిట, మిమ్మల్ని దోచుకుంటాడు. ఈ రకంగా నహుషుడు మిమ్మల్ని దోచి, తాను ఇంద్ర పదవిలో నిలవాలని– తనకు అండగా ఉండే, బ్రాహ్మణులకూ, ఉన్నత వర్గాలకూ, రాజపురుషులకూ మీ సంపదనంతా దోచి పెడుతున్నాడు. ఆ ధనికులు మరింత ధనికులవుతున్నారు. మీరు మరింత నిరుపేదలవుతున్నారు."

"ఆఁ!"అన్నారు, విభ్రాంతితో అందరూ. విచిత్ర మేమంటే, ఈ విషయాలలో చాలా వరకు వాళకు తెలుసు. కానీ, ఇంద్రాణి వివరించే వరకూ వాళ్ళు ఈ కోణంలోంచి ఆలోచించలేదు. నహుషుడిపైన తీవ్రమైన ద్వేషంతో, కసితో, వారి అణువణువూ రగిలిపోయింది. ఆ క్షణంలోనే పోయి, నహుషుణ్ని అతని పరివారాన్నీ వధించి వద్దామా! అన్నట్లుగా వుంది, వాళ్ళ ఆవేశం. ఇంద్రాణి తానే వాళ్ళను శాంత పరచి "నాయనలారా! ఉద్రేకపడకండి. ఉద్రేకంతోనూ, ఆవేశంతోనూ సమస్యలు పరిష్కారం కావు! మన ఆర్ష ధర్మాన్ని అనుసరించి ఇంద్రుడు నిరంకుశుడుకాడు ఇంద్ర పదవి వంశపారంపర్యంగా వచ్చేదీకాదు. మీరంతా ఇంద్రుడు సద్గుణ సంపన్నుడని కీర్తించినంతకాలమే, ఏ ఇంద్రుడయినా, ఇంద్రపదవిలో ఉండగలడు. మీరంతా ఏకకంఠంతో ఏ ఇంద్రుణ్ని నిరసిస్తారో, ఆ ఇంద్రుడు పదవీచ్యుతుడు కావలసిందే! మనోబలంతో, బుద్ధిబలంతో సాధించగలిగిన దానికి హింసామార్గ మెందుకు?"

ఈ బోధతో వారి ఆవేశం చల్లారింది. నారి విలువ వారికి తెలిసింది. తామంతా తలుచుకొంటే, నహుషుణ్ని ఇంద్రపదవినుండి దింపెయ్యగలమనే, ఆత్మవిశ్వాసం కలిగింది. నిరాశలో, కష్టాలలో- పీడితులంతా ఒకటై కాసాగారు.

ఆ ఒక్క కుటుంబాన్ని పరామర్శించి ఆగిపోలేదు ఇంద్రాణి — ఎక్కడెక్కడ ఎవరు కష్టాలలో ఉన్నా ఆమె ప్రత్యక్షమయ్యేది. వారిని సమాశ్వాసించేది. వారి కష్టాలకు కారణం నహుషుడనే సత్యాన్ని వారి మనసుకు స్ఫురించేలా చేసేది.

ఈ రకంగా ఆమె అనాధలపాలిటి ప్రత్యక్ష దైవం కాసాగింది. తమను ఈ కష్టాలనుండి గట్టెక్కించే చల్లని దేవత ఆ తల్లేననే విశ్వాసం జనసామాన్యంలో అతిత్వరలో వ్యాపించింది.

ఒకవంక దేవాలయ ప్రతిష్ఠాపనలతో, హోమాలతో, దానాలతో నహుషుడి కీర్తి వ్యాపిస్తూ ఉండగా — సత్కార్యాల పేరిట నహుషుడే జనాన్ని దోచుకుంటున్నాడనే అపకీర్తి, ఆ కీర్తిని మింగసాగింది.

8

మేనకతో కలిసి విమానంలో విహరిస్తున్నాడు జయంతుడు. విమానం కిటికీ లోంచి భూలోకమంతా కనిపిస్తోంది. ఎవడో ఒక రాజు తన ఆస్థాన నర్తకిని శత్రు రాజ్యానికి పంపిస్తున్నాడు. ఆమె రథంలో ప్రయాణమవుతోంది. తిరిగి రాగలనో లేదో అనే ఆందోళనతో, కన్నీళ్లతో తనవారందరికీ వీడ్కోలు చెపుతోంది ఆ దృశ్యం చూసి నిట్టూర్చింది మేనక. మేనక సౌందర్యాన్నే పరవశత్వంతో గమనిస్తోన్న జయంతుడు, ఆశ్చర్యంగా "ఇంత సంతోష సమయంలో నిట్టూర్పు దేనికి?" అన్నాడు.

"సంతోష సమయమా ?"

"మనం ఇలా కలిసి మెలిసి విహరిస్తున్న ఈ సమయం సంతోష సమయం కాదా?"

అదోక మాదిరిగా నవ్వింది మేనక— ఆ గుండెలలో కరుడు కట్టిన విషాదమంతా ప్రతిఫలించింది. "ఈ సంతోషానికి ఆయుర్దాయమెంత? ఈ కొత్త ఇంద్రుడు నన్ను మరొక ముని దగ్గరకో, లేక భూలోకంనుంచి తనకు సహాయంగా వచ్చిన ఏ మహారాజు దగ్గరికో, పంపేవరకే కదా !"

ఈ మాటలతో జయంతుడి మనసుకూడా వికలమయింది. అతడు మేనకను నిజంగా ప్రేమించాడు. ఆమె బలవంతంగా ఎవరి దగ్గరికో పంపబడుతుందనే వేదన నిజం అతడి మనసు సహించలేక పోతోంది. మేనక అనేది కేవలం ఒక అప్సరస పేరుకాదు. ఒకరి తర్వాత మరొకరిని మేనకగా నియమిస్తాడు ఇంద్రుడు. మేనకలలో ఒక మేనకకు మాత్రమే హిమవంతుడి భార్యఅయ్యేఅదృష్టం దక్కింది. ఎవరికోకాని, ఆ భాగ్యం లభించదు. ఈ మేనక కొత్తగా నియమించబడింది. ఏ లోకం నుంచి వచ్చిందో, తలిదండ్రులెవరో ఎవరికీతెలియదు. ఆమెకైనా తెలుసో ? తెలియదో ?

మేనక ముఖంలో విషాదం చూసి భరించలేక "ఈ నహుషుడు నిన్ను ఎక్కడికీ పంపడు. నేను పంపనీయను." అన్నాడు. మేనక జాలిగానవ్వి "ఇంద్రుడి మాట ఎవరూ అతిక్రమించలేరు. అది స్వర్గ శాసనం" అంది. జయంతుడేమి మాట్లాడలేకపోయాడు. తన కోసం అలా ఆరాటపడుతున్న జయంతుణ్ని చూసి మేనక కొంత ఆశ్చర్యపడింది. ఎందుకంటే, ఆమెకు తెలిసినంతవరకు స్వర్గంలో మమతలూ, ప్రేమాభిమానాలూ, ఇలాంటివేమీలేవు అందరూ ఎవరికిష్టమయినవారితో వారు కాలం గడుపుతారు. ఏ విధమయిన భావోద్వేగాలూ లేకుండా విడిపోతారు. అప్పుడప్పుడు స్వర్గంలో వ్యక్తులు — అదీ పురుషులు - భూలోకంలో స్త్రీలకోసం కూడా ఎగబడతారు దేవతలలో ఈర్ష్యలూ, కక్షలూ, ద్వేషాలూ లేకపోలేదు. కానీ అవన్నీ పదవుల కోసమూ - అధికారంకోసమూ - ప్రేమకోసం ప్రాకులాడిన సంఘటన దేవలోకంలో చాలా అరుదు. అప్పుడప్పుడు భూలోకంనుంచి వచ్చిన రాజులు మాత్రమే ప్రేమగురించి ప్రస్తావిస్తారని వింది. అదైనా తాత్కాలికమేనని కూడా తెలుసుకొంది. అంతేత జయంతుడు చూపుతోన్న ఈ మాత్రం ఆదరం కూడా ఆమెకు అపురూపంగానే ఉంది. అతడిని తన హృదయానికి హత్తుకొని "నేనెక్కడ వున్నా, ఏమయి పోయినా, నీ అనురాగం మాత్రం మరిచిపోను" అంది. జయంతుడు ఆమాటలు సహించలేక పోయాడు.

"నువ్వెక్కడికీ పోవు. ఏమీ అయిపోవు. నాతోనే ఉంటావు. నావనిగానే వుంటావు" అన్నాడు.

వారి విమానం పక్కగా మరొక విమానం సాగిపోతోంది అందులో రంభ, నలకూబరులు ఉల్లాసంగా నవ్వుకుంటున్నారు. తన విమానంలోంచి నలకూబరుడు జయంతుణ్ని పలకరించాడు.

"జయంతా! ఇంద్రుని భూలోకసంచారం ముగిసిందా ?"

"నాకు తెలియదు. బహుశః ముగిసి వుంటుంది."

"ఓహో! మళ్ళీ మేనకతో విహారాలలో మునిగి వున్నావన్న మాట ! ఇన్నాళ్లకు రంభ కూడా తిరిగి వచ్చింది. శుక్రాచార్యుల తపసు రంభ భగ్నం చెయ్యలేకపోయింది. తిరిగి వచ్చేసింది. ఇన్నాళ్లకు ఇద్దరమూ కలిసి తిరుగుతున్నాము. ఈసారి శుక్రుడి దగ్గరకు ఎవరిని పంపుతారో ?"

జయంతుడు మాట్లాడలేదు. అతని మనసులో ఏదో అనుమానం తలెత్తింది. మేనక ముఖం కూడా కాంతివిహీన మయింది.

"మేనకా ! నువ్వు ఆందోళన పడకు. నేను నిన్ను వివాహం చేసుకుంటాను." మేనక చేతులు తన చేతులలో బంధించాడు

జయంతుడు. అతడామాటలు అనటం అది మొదటిసారికాదు. కానీ, దేవపురుషులు అప్సరసలను వివాహం చేసుకోవటం అంతవరకూ స్వర్గంలో జరగని విషయం ఆ మాటలో మేనకకు నమ్మకం లేదు. కానీ, జయంతుడి ప్రేమలో నమ్మకం ఉంది. అందుకే తన చేతులు జయంతుడి చేతులలోనే ఉంచి మరింత గాఢంగా అదిమింది. విమానం జయంతుడి భవనంముందు క్రిందకు దిగింది. మేనకా జయంతులు విమానం దిగుతుండగానే దేవభటులు ఎదురయ్యారు.

"మేనకను సభకు రమ్మని దేవేంద్రుల ఆజ్ఞ!" అని చెప్పి వెళ్ళిపోయారు.

మేనక భయాలు నిజమయ్యాయి. ఒకసారి, తుదిసారిగా చూస్తున్నట్లు వీడ్కోలు చెపుతున్నట్లు చూసి బయలుదేరింది. ఇంద్రుడి ఆజ్ఞ మీరటానికి వీలేదు. అది నేరం, అలా జరిగితే నేరస్థులను ఇంద్రుడు యమసభకు పంపి విచారణ జరిపిస్తాడు.

మేనకను ఆపేశక్తిలేక— ఒంటరిగా వదలలేక తానూ ఇంద్రసభకు బయలుదేరాడు జయంతుడు. అది మహాసభ. ఆ సభలో అష్టదిక్పాలకులూ ఉన్నారు. వారు దేవలోక పాలకులు. భూలోకంలోని తపస్వివర్గమంతా ఉంది. మేధావి వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సప్తర్షులూ ఉన్నారు. ఇంకా యయాతి మొదలైన రాజకుమారులూ, దేవదానవ యుద్ధంలో ఇంద్రుడికి సహాయపడటానికివచ్చిన మహారాజులూ ఉన్నారు. అప్సరసలు కొందరు నిలబడివున్నారు. ఆ అప్సరసలకు స్థానం లేదు. వారా సభలో దేవసభలో కూచోటానికి అర్హులుకారు. పిలిపించినపుడు వచ్చి నాట్యంచేసి వెళ్ళిపోవాలి. లేదా, రావించిన పని చెప్పే వరకూ నిలబడేఉండాలి. మేనక వచ్చి నమస్కరించి మిగిలిన అప్సరసల సరసన నిలబడింది. నహుషుడు తమ గురువు బృహస్పతిని చూసి "వీరిలో ఎవరిని శుక్రాచార్యుల దగ్గరకు పంపవచ్చో నిర్ణయించండి" అన్నాడు. బృహస్పతి వారిని నఖశిఖపర్యంతము పరిశీలించి "వీరిలో ఈ కొత్త మేనక ఈ పనికి తగినదని తోస్తోంది" అన్నాడు. ఈ పని చేస్తున్నపుడు అది అకార్యంగా తోచలేదు బృహస్పతికి. అత్యంత సాధారణంగా యాంత్రికంగా తన ఆలోచన చెప్పేశాడు. దేవసభలో ఇది చాలా సహజమైన విషయం.

"మేనకా! తక్షణమే భూలోకానికి వెళ్ళి నీ రూపలావణ్యాలతో శుక్రాచార్యులను వశపరచుకొని ఆయన తపసు భగ్నం చేసిరా!" అన్నాడు నహుషుడు.

"చిత్తం!" అని చేతులు జోడించింది మేనక. కానీ జయంతుడు నిగ్రహించుకోలేకపోయాడు.

"వీలేదు. మేనకను భూలోకానికి పంపటానికి వీల్లేదు. ఆమె నా ప్రియురాలు!" అన్నాడు.

నహూషుడికి అంతులేని కోపం వచ్చింది. "ఎవరు, నా ఆజ్ఞను ధిక్కరిస్తున్నది?" అన్నాడు.

"నాదో చిన్న సలహా..."

చీకటి ... తాను
చింత పండుకన్నా నలుపని
ఎప్పుడైనా ... చిన్న బోయిందా ?
ఎడారి ... తాను
ఎండ, మండి పోతున్నానని
ఏనాడైనా ... కంట తడి పెట్టిందా ?
శిశిరంలో 'తరువు' ... తాను
ఆకులన్నీ రాలిపోయి — మోడునౌతానని
అనవసరంగా ... కలవర పడిందా ? ...
కష్టాల కన్నీళ్ల వాగులో
కొట్టుకుపోతూ ... కరిగిపోయే —
కలతలకు కలవరపడే ... మనిషీ
నాదో చిన్న సలహా ...
చీకటి ... ఎడారి ... శిశిరం ...
వీటిని చూసైనా ...
ఆనందంగా వుండడం నేర్చుకో ...
ఆ పై...ముందడుగు వేయి నేర్పుతో!!...

— మరువాడ భానుమూర్తి

జయంతుడు తన ఆసనం నుండి లేచి ముందుకు వచ్చాడు. ఎలాగైనా జయంతుడి మీద కక్ష సాధించాలని అవకాశం కోసం కాచుకుని ఉన్నాడు నహూషుడు. ఇన్ని రోజులకి అతనికి చక్కని అవకాశం ఎదురయింది.

"ఎంత సాహసం; మహేంద్రుడి ఆజ్ఞను ధిక్కరిస్తావా ? అంతేకాదు — లోకకల్యాణం కోసం నేను తలపెట్టిన కార్యాన్ని ఆటంకపరచటానికి సాహసించావు. నువ్వు లోకద్రోహివి. ఇతడిని ఇప్పుడే యమలోకానికి తీసుకుపొండి. అతడినేరాన్ని విచారించి శిక్షించమని యమధర్మరాజుకి నా ఆజ్ఞగా చెప్పండి."

దేవసభ దద్దరిల్లేలా హుంకరించాడు నహూషుడు. సభ నివ్వెరపోయింది. ఎంతయినా జయంత కుమారుణ్ని యముడి ముందు నిలబెట్టి విచారింపచెయ్యటం అందరికీ చాలా కష్టంగా తోచింది. కానీ, ఎవరూ నోరు మెదపలేకపోయారు. అధికారాలన్నీ నహూషుడి చేతులో వున్నాయి. అందరి ముందూ జయంతుణ్ని యమలోకానికి తీసుకుపోయారు. అక్కడ నిర్బంధంలో వుంచారు.

శుక్రాచార్యుడి తపసు భగ్నంచెయ్యటానికి వెళ్ళమని మేనకను మరోసారి హెచ్చరించి సభ చాలించాడు నహూషుడు.

మేనక ఇంద్రాణి భవనానికి వెళ్ళింది. తన కారణంగా జయంతుడికి సంభవించిన ఆపద తలచుకొని కుమిలిపోతోంది ఆమె. ఇంద్రాణిని చూడటానికి ఎంత భయంగా వున్నా, ఈ పరిస్థితుల్లో అందరినీ కాపాడగలిగింది ఇంద్రాణి మాత్రమేనని ఆమె దర్శనానికి వచ్చింది. పరిచారికలు మేనక రాక ఇంద్రాణికి తెలియపరిచారు. మేనక భయపడినట్లు ఇంద్రాణి ఆమెను చీదరించుకోలేదు. సాదరంగా ఆహ్వానించింది. మేనకభయపడుతూ, సిగ్గుపడుతూ జరిగిన విషయమంతా చెప్పింది. క్షమించమని కోరుకొంది.

జయంతుడు యమలోకానికి పంపబడ్డ వార్తవిని ఆ తల్లి మనసులో ఎంతసంక్షోభం చెలరేగిందో కాని, పైకి చాలా నిశ్చలంగా ఉంది. మేనకను తన దగ్గర కూచోబెట్టుకుని "బిడ్డా!..." అని ఏదో చెప్పబోయింది. అదిరిపడింది మేనక. ఇంద్రుని ఇల్లాలు, త్రైలోక్యరాణి ఒక అప్సరసను "బిడ్డా!" అని పిలవటమా? రెండు చేతులు జోడించింది కృతజ్ఞతగా.

"బిడ్డా! నువ్వు ఆందోళన పడకు. నహూషుడు ప్రస్తుతం అధికారంలో ఉన్నాడు. అతని మాట కాదనే శక్తి ప్రస్తుతానికి మనకు లేదు. నువ్వు భూలోకానికి వెళ్ళు. అక్కడ నీకు ఏ ఆపదా రాకుండా నేను ప్రయత్నిస్తాను."

ఇంద్రాణి పాదాలకు భక్తితో నమస్కరించి భారమంతా ఆమెపై వేసి, చేసేదిలేక భూలోకానికి బయలుదేరింది మేనక.

(ఇంకా వుంది)

హైదరాబాద్ నోట్‌బుక్

మొరార్జీ ప్రకటన :

"హరిజన, గిరిజన ప్రయోజనాలకు రక్షణ ఉండాలి. కాని, అది ఇతరులకు ఇబ్బంది కలిగించ రాదు" అని మాజీ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మార్చి23న పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు. దేశంలో వెనుకబడినతనం ఉన్నంతవరకు కొన్ని వర్గాలకు రిజర్వేషను రక్షణ తప్పదని ఆయన స్పష్టం చేశారు. కులవ్యవస్థ నిర్మూలనను గాంధీజీ తర్వాత చిత్తశుద్ధిలో ప్రయత్నించిన వారు లేరని ఆయన విచారం వెలిబుచ్చారు. కాని, దేనికైనా ఉద్యమాలు ప్రశాంతంగా జరగాలని, అవి హింసా స్వరూపం దాల్చినప్పుడు ఖండించక తప్పదని ఆయన అన్నారు. భారతదేశం రష్యా వైపు మొగ్గుతున్నదనే అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్నదని, ఇది దాదాపు 30 సంవత్సరాలుగా జరుగుతున్నదని ఆయన అన్నారు. అంత మాత్రాన 68కోట్ల జనాభాగల భారతదేశం ఆరుకోట్ల మంది ఉన్న పాకిస్తాన్‌కు భయపడడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. జనతా ప్రభుత్వం ధరలు తగ్గించిందని, ప్రస్తుత ప్రభుత్వానికి ధరలు తగ్గించే శక్తియుక్తులు లేవని, ప్రభుత్వం మారితే తప్ప ధరలు తగ్గే అవకాశం లేదని ఆయన నొక్కి చెప్పారు.

సభాపతి ప్రభాకరరావుకు సన్మానం :

శ్రావణి సాంస్కృతిక సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సభాపతి శ్రీ కోన ప్రభాకరరావుకు మార్చి 19వ తేదీన త్యాగరాజ గాన సభ హాలులో సన్మానం జరిగింది. శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి, మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ ప్రభాకరరావుకు శాలువ కప్పి సన్మాన పత్రం అందజేశారు. శ్రీ ప్రభాకరరావు న్యాయ స్థానాలలోను, శాసన సభలోను విజయం సాధించారని, శ్రీ భాట్టం ప్రశంసిస్తూ, రాజధానిలో రంగస్థల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు కేటాయించిందని ప్రకటించారు. శ్రీ పి. జగన్నాథరావు, డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ ప్రభాకరరావు చిన్ననాడే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని దేశ భక్తుడుగా, కళాకారుడుగా, చలనచిత్రనటుడు, దర్శకుడుగా, నిర్మాతగా, క్రీడాకారుడుగా, కళా సంస్థల పోషకుడుగా రాణించారని కొనియాడారు. శ్రీ ప్రభాకరరావు కృతజ్ఞత తెలుపుతూ, నగరంలో మరొక ఉత్తమ రంగస్థల నిర్మాణం అవసరమన్నారు. సమావేశం ప్రారంభంలో యువ కళాకారుడు శ్రీ శివప్రసాద్ తన ఈల పాటతో శ్రోతలను తన్మయులను చేసి అందరి మన్ననలు పొందాడు.

మద్యపాన నిషేధం — ముఖ్యమంత్రి సూచన:

మార్చి 19, 20 తేదీలలో ఇక్కడ జరిగిన దక్షిణ మండలి మద్యపాన నిషేధ కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య తన ప్రసంగంలో ప్రజలు మద్యపాన దుర్వ్యసనం నుంచి విముక్తులైనప్పుడే సంక్షేమ రాజ్యం నెలకొంటుందన్నారు. ఇందిరాగాంధీ 12 సూత్రాల మద్య నిషేధ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధతో అమలుపరుస్తుందనీ, దేవాలయ, విద్యాలయాల సమీపంలో మద్యశాలలకు అనుమతించమనీ, ఆయన నొక్కి చెప్పారు. సాంఘిక దురాచారాలు అరికట్టడంలో ప్రభుత్వానికి ప్రజా సంస్థల సహకారం అవసరమని ఆయన కోరారు. సమావేశానికి గాంధీజీ శిష్యురాలు, అఖిల భారత మద్య నిషేధ మండలి అధ్యక్షురాలు డాక్టర్ సుశీలానయ్యార్ అధ్యక్షత వహించారు.

ఉపశ్రుతి :

ఏం సార్! ఉగాది సన్మానితులలో మీ పేరు కనిపించలేదే?— అనడిగాను ఒక ప్రముఖ రచయితను. పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసినప్పుడు, ఆయన ప్రతిమ కాయాన్ని చూసి ఎన్. సి. రాజగోపాలాచారిగారికి కోపం వస్తుందేమోనని భయపడి ఆ ఛాయలకే రాని మహా నాయకుల వరుసలో నేనెందుకు?— అన్నారా రచయిత.

— తిరుమల రామచంద్ర

ఆంధ్రసచిత్రవారపత్రిక

పాఠకులకు...

పత్రిక ప్రచురణకు అవసరమగు న్యూస్‌ప్రింటుపై ప్రభుత్వం అదనపు పన్ను విధించడంచేతనూ, ముద్రణ కవసరమగు యితర ముడివస్తువుల ధరలలో పెరుగుదల చేతనూ 8-5-1981 తేది నుండి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ధర తప్పని సరిగా పెంచవలసి వచ్చినది.

8-5-1981 నుండి ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విడిప్రతి వెల 1-25 పైసలు

కొత్త రేట్ల ప్రకారం చందా వివరాలు


	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
	రు. పై.	రు. పై.
3 నెలలకు	16-25	16-90
6 నెలలకు	32-50	33-80
1 సంవత్సరం	65-00	67-60

పాఠకులు ఎప్పటి మాదిరిగానే తమ పూర్తి సహకారాన్ని అందిస్తారని ఆశిస్తున్నాము.

బిజినెస్ మేనేజరు,
ఆంధ్రసచిత్ర వారపత్రిక.

N.B- : 8-5-81 తేదీకి పూర్వపు పోస్టలు చందాల గడువును కొత్తరేట్ల ప్రకారము సవరించబడును.

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు




కోల్గేట్ డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:




మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులతో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా తోముకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.


ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!



DC.G.74 TL



నెక్లెసు తగవు - పట్టుచీరె తీర్పు

ఆర్.ఎస్.కె.మూర్తి

"అవునే నేనింక బయలుదేరేదా? ఏమీ మరిచిపోలేదు కదా" అంతా ప్రయాణమై హడావుడి పడ్డారు మూర్తి మేస్టారు.

"మరిచిపోకేం, ముఖ్యమైందే మరిచి పోయారు" ముసిముసిగా నవ్వింది మేస్టారి భార్య.

"ఏమిటే, ఏమిటి మర్చిపోయాను? పర్సుగాని తీసుకోలేదా ఏమిటి?" జేబులు తడుముకున్నారు, మేస్టారు.

"పర్సుకాదండిబాబూ, నా బహుమానమే మరచిపోయారు." మధురానుభూతుల ముద్దయిపోయింది–ముసిలావిడ.

"ఓసి నీ అసాధ్యం దొంగలతోలా. ఈ వయసులో యింకానీకు బహుమానాలేమిటే! సర్లే"

హాయిగా నవ్వింది మేస్టారిభార్య.

"సర్లెండి సంబడం. నడవండి. మళ్లీ వర్షం వచ్చేస్తుంది. నేనేదో చిన్ననాటి ముచ్చట గుర్తుచేస్తే, తగుదునమ్మాఅంటూ మడి తగలెట్టేశారు. నడవండి."

*   *   *

"మేస్టారూ..."

అమాంతంవచ్చి ... నడుస్తున్న మూర్తి మేస్టారికాళ్లను చుట్టేసుకున్నాడోయువకుడు.

"ఏమిటి రవిబాబూ, ఏమిటైంది? ఈ ఏడుపేమిటి!" కంగారుపడ్డారు మూర్తి మేస్టారు.

"మేస్టారూ..." మరోసారి నీటికుండ భళ్ళుమంది.

"ఏమిట్రా రవీ! ఏమిటైంది?" కంగారు పడింది మేస్టారి భార్య.

"అబ్బె!... ఏం లేదు... మేస్టారూ!... ఇది... ఇది... ఏడుపు కాదు. ఆనందం" తేలిపైన ముఖంతో, అమాయకంగా చూశాడు రవిబాబు.

"ఆనందం అంటూ ఆ కన్నీళ్లేమిట్రా రవీ, అసలు సంగతేమిటి? మీ మేస్టారు ఊరెళుతున్నారు కూడాను" అనునయించింది మేస్టారి భార్య.

"చెప్తాను చిన్న మేస్టారూ! అం చెప్తాను. కాసేపు మేస్టారి దగ్గర కూర్చో నివ్వండి" ఆయన కాళ్ళను చుట్టేసు కున్నాడు– రవిబాబు.

ఆనందం ఆక్రమించుకుంటున్న అత ముఖాన్ని చూస్తూ నిలుచున్నది– మేస్టా భార్య.

"నాకు ఉద్యోగం వచ్చింది మేస్టారూ!" వేటగాని వలను కొరికేసిన విహంగంలా ఉప్పొంగి పోయాడు– రవి.

"ఓరి నీ అసాధ్యం దొంగల తోలా... ఉద్యోగం వచ్చిందని చెప్పటానికా యింత కంగారు పెట్టేశావు? ఏదీ! ఆ బ్యాంకు ఉద్యోగం వచ్చిందా?"

"అయినా, నీకు ఉద్యోగం రాకేం చేస్తుందిరా రవిబాబూ! దానికింత...సర్లే... ఉండు... రెండు సున్ని ఉండలు తెచ్చి పెడ్తాను నోరు తీపి చేసుకుందువు గాని."

(38 వ పేజీ చూడండి)

మలేషియాలో... తెలుగు మహాసభలు

అమర్ & మోహన్



ఆ గీత రచయితెవరో మీక్కూడా తెలీదా! ఐతే చివరి పేజీ చూడండి.

సీరియల్

రాగబంధితులు

వేమకోటి సీతారామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

లలిత, రాంబాబు సత్యమూర్తి విషయం విని గాఢంగా నిట్టూర్చారు.

"కానీ సునంద అలా చెయ్యడం అన్యాయం" అంది లలిత కోపంగా.

"అన్యాయమో, న్యాయమో పరమాత్ముడికి తెలుసు. అప్పట్నుంచీ అన్నయ్య యింటికి రావడం తరచు మానేశాడు. వస్తే ఆ జ్ఞాపకాలు, మధుర స్మృతులు వాడిని వెంటాడేవి. వాటినుండి తప్పించుకుని అవన్నీ మర్చిపోవాలని, పర్ణశాలలో ప్రశాంత జీవనం గడపొచ్చుననుకొని వెళ్ళాడు. ఎంత పనిలో లీనమైనా, రోజుకొకసారైనా ఆ జ్ఞాపకాల నీడలు, వాడిని వెన్నంటి బాధించక మానవు. అలాంటి సమయంలో వాటిని మర్చిపోవడానికి వేణువు వూదుతూ కూర్చుంటాడు" అంది శాంతి గాద్గదికంగా.

"తర్వాత మరేం పెండ్లి సంబంధాలు రాలేదా ?" రాంబాబు ప్రశ్న.

"ఎందుకు రాలేదు. డబ్బు, హోదా, సాంప్రదాయం కలవాళ్ళకి సంబంధాలు రావడానికేం తక్కువ. ఎంతోమంది పిల్లనిస్తామని, దండిగా కట్నం యిస్తామని వచ్చారు. కానీ అన్నయ్య ఇంక పెండ్లి ప్రసక్తి తేవద్దని అమ్మకు గట్టిగా చెప్పేశాడు" అంది శాంతి.

తోలుబొమ్మలాటకు లలిత, నీరజ సుబ్బన్న సహాయంతో బయల్దేరారు. ఇంటి పనులలో శాంతికి తీరుబాటు కాలేదు. రాంబాబు నిద్ర వస్తున్నాదని గదిలోకి పోయి పడుకున్నాడు.

పనులన్నీ ముగించుకొని శాంతి వెండిగ్లాసుతో మీగడ పాలు పట్టుకొని రాంబాబు గదిలోకి వచ్చింది. బూరుగుదూది పరుపులమీద నిద్రపట్టక రాంబాబు అటూ, యిటూ దొర్లుతూ ఏదో పుస్తకం చదవడానికి ప్రయత్నిస్తున్నాడు.

"ఇంకా మీకు నిద్రపట్టలేదా ?" అంది పాలగ్లాసు అతని చేతికిస్తూ.

"పడుతూ, పడుతూ వుంది. అది సరేగానీ రాత్రి పాలు త్రాగటం నాకు అలవాటు లేదు" అన్నాడు.

"కానీ మా మర్యాదల్ని మీరు మన్నించాలిగా" అంది నవ్వుతూ శాంతి. తెల్లని గ్లాస్కోచీర కట్టుకుంది. నీలం పువ్వులు ఎంబ్రాయిడరీ చేసిన గ్లాస్కో జాకెట్టు తొడుక్కుంది.

"కానీ మరి నా ఆరోగ్యమో" అన్నాడు అమాయకంగా.

"దానికి మేం హామీ ఇస్తాం" అంది నవ్వుతూ. రాంబాబు పాలు త్రాగేశాడు.

"మీ యింటి మర్యాదలు, అభిమానం, వాతావరణం యివన్నీ చూస్తూంటే వాస్తవానికి నాకు జీవితాంతం, ఈ పల్లెటూళ్ళోనే వుండిపోవాలన్న భావన కలుగుతోంది" అన్నాడు.

"నిజంగా" అంది మెరిసే కళ్ళతో శాంతి.

"ఏ అలాగడుగుతున్నారు. నే నెప్పుడేనా అబద్ధాలు చెప్పానని మీకు గుర్తుందా" అన్నాడు నవ్వు ముఖంతో.

ఇద్దరూ కలిసి డ్రాయింగు రూములోకి వచ్చారు. వయస్సులో వున్న యువతీ యువకులు వొంటరితనం రాంబాబుకు కథలులో వర్ణనలు గుర్తుకు వచ్చాయి. శాంతికి ఏం మాట్లాడాలో తోచలేదు.

"ఏమిటి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు" అన్నాడు. శాంతి నవ్వేసింది.

"అబ్బే యేం లేదు. నేను గూడా కథలు రాయటం నేర్చుకోవాలనుకుంటున్నాను" అంది సాలోచనగా.

"తప్పకుండా రాయండి. అందులోనూ మహిళా దశాబ్దం. కొంతకాలానికి రచయిత్రులే యెక్కువయి పోయేటట్లుంది దేశంలో" అన్నాడు నవ్వుతూ.

"అదిగో మీ మగవారి అసూయ" అంది శాంతి బుంగమూతి పెడుతూ.

"అబ్బే. నేను ఊరికే అంటున్నాను. తప్పకుండా రాయండి. మీకు మంచి అవకాశాలు ఉన్నాయి. పైగా బోల్డంత టైముంది" అని ప్రోత్సహించాడు.

"నేను యిప్పటికే రెండు మూడు కథలు రాసాను. రండి చూపిస్తాను" అని తన గదివేపు నడిచింది.

రాంబాబు శాంతి గది చూశాడు. అన్ని గదుల కన్నా ఆ గది అలంకరణ కొంచెం భిన్నంగా వుంది. రెండు మూడు గాడ్రెజ్ బీరువాలు, ఇనప్పెట్టె మున్నగునవి ఉన్నాయి. వెండి సామానంతా శుభ్రంగా తోమి గోడమీద బల్లలమీద పెట్టబడివున్నాయి. శాంతి గాడ్రెజ్ బీరువా నుండి కొన్ని కాగితాలు తీసి రాంబాబుకు యిచ్చింది. అక్షరాలు ముత్యాలులా వున్నాయి. మొదటి కథ పేరు 'నిరీక్షణ' చదివాడు రాంబాబు. "ప్రేమకథ... శైలి బాగానే వుంది. పాత్రలను గూడా వీలయినంత దగ్గరగా పరిశీలించి రాయాలి" అన్నాడు. రచయిత ప్రశంసకు శాంతి పొంగిపోయింది. తన కథ నిరీక్షణలో అమ్మాయి అకస్మాత్తుగా హీరోను ప్రేమించేస్తోంది. అది కొంచం అసహజంగా వుందేమోననిపించి అడిగింది.

"ఫర్వాలేదు. ప్రేమ సహజం. అదొక సెంటిమెంటు. తప్పలేదు" అంటూ రాంబాబు కథలు రాయడానికి కొన్ని చిట్కాలు చెప్పాడు. అతను చెబుతూంటే శాంతి తదేకంగా అతన్ని చూస్తూ కూర్చుంది. తర్వాత ఇద్దరిమధ్యా కాస్సేపు నిశ్శబ్దం. రాంబాబు కాగితాలు మరోసారి చదువుతూ కూర్చున్నాడు.

"రాంబాబుగారూ! నేనొక మాట అడుగుతాను మీరేమీ అనుకోరా" శాంతి పెదాలు వణుకుతున్నాయి. రాంబాబు ఆమెలో మార్పును కనిపెట్టాడు.

"అడగండి ! నేను మీ అతిధిని" అన్నాడు నవ్వుతూ.

జరిగిన కథ-7: ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్కుగా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్ళి చేసుకుంటాననీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది. జీవితంలో చావుదెబ్బ తిన్న తన స్నేహితురాలు పద్మ గత చరిత్ర గురించి నీరజతో చెప్తుంటుంది లలిత. తన మేనేజర్ సతీష్ పుట్టిన రోజునాడు అతను కోరిన కోర్కె – అతనితో సినిమా ప్రోగ్రాం, ఆ తరువాత అతని ఇంట్లో భోజనం చేయటానికి అంగీకరించుతుంది పద్మ. సతీష్‌ను నమ్మి అతనికి తన సర్వస్వమూ అర్పించుకొంటుంది పద్మ. ఫలితంగా గర్భవతౌతుంది. ఆమెకు తెలియకుండా సతీష్ ఎబార్షన్ చేయిస్తాడు. తరువాత అతని నిజస్వరూపం తెలుసుకొని కుమిలిపోతుంది. సతీష్ ఆమెను ఉద్యోగంలోంచి తీసివేస్తాడు. ఇప్పుడు మరో ఉద్యోగం సంపాదించుకొని గత జీవితాన్ని మరిచిపోవటానికి ప్రయత్నిస్తూంటుంది పద్మ. అజ్ఞాతంగా 'బాబు' అన్న పేరుతో రచనలు చేస్తున్న రాంబాబు తన గత జీవిత చరిత్ర గురించి లలిత, నీరజలకు చెప్తుంటాడు. శివకుమార్ తండ్రి రమణయ్య దశరధరామయ్యగారి కుటుంబాన్ని సర్వనాశనం చేస్తాడు. దశరథ రామయ్యగారి సహాయం పొందిన ఒకాయన ఇప్పించిన ఉద్యోగంలో చేరతాడు రాంబాబు. అక్కడికి శివకుమార్ మేనేజర్‌గా వచ్చి అతనిని నానా హింసలు పెడుతుంటాడు. రాంబాబు పరిస్థితుల ప్రభావానికి తలవొగ్గి తన కుటుంబాన్ని అలానే నెట్టుకొస్తుంటాడు... రాంబాబు దయనీయమైన గత జీవితాన్ని తెలుసుకొన్న ఆ రోజు చాలా మంచిరోజుగా భావిస్తారు లలిత, నీరజలు. మూడు రోజులు శెలవులు కలసిరాగా లలిత, నీరజ, రాంబాబు ముగ్గురూ కలిసి నీరజ పిన్నిగారి వూరు వెళతారు. ఆ పిన్ని కూతురు శాంతి, కొడుకు సత్యమూర్తి. ఓ పసిపిల్ల ప్రాణం కాపాడబోయి తన కాలు పోగొట్టుకొన్న సత్యమూర్తిని అంతవరకూ గాఢంగా ప్రేమించిన సునంద అతన్ని కాదని తండ్రి కుదిర్చిన సంబంధమే చేసుకొంటుంది. సత్యమూర్తి ఆ జ్ఞాపకాలను మర్చిపోలేక అలా పర్ణశాలలో నిర్జీవంగా బ్రతుకుతూంటాడు.

''మరి...మరి...''

''చెప్పండి''

''నేను మిమ్మల్ని ... ప్రేమిస్తున్నాను'' అంది శాంతి, తలవంచుకుని కాలి బొటనవేలు తివాచీ మీద రాస్తూ.

రాంబాబు ఆశ్చర్యపోయాడు. ఊహించని సంఘటన. ఏం సమాధానం చెప్పగలడు ? శాంతి తడబడుతున్న అడుగులతోనే లేచింది. గాడ్రెజ్ బీరువా తెరిచింది. ''ఇవిగో! మా నాన్నగారు నా పేరున రెండు లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసారు. అదీగాక ఇవిగో యాభై వేల రూపాయల పైచిలుకు చేసే నగలు వున్నాయి. పదెకరాలు మాగాణీ వుంది. ఇదిగో. ఇదీ నా ఆస్తి'' అంటూ డాక్యుమెంటు, నగలు అన్నీ మంచంమీద పడేసింది. అందులో పదివేలో, పదిహేను వేలో డబ్బుకూడా వుంది.

రాంబాబుకు నోటమాట రాలేదు. చివరకు ''ఏమిటి శాంతిగారూ యిదంతా'' అన్నాడు.

''మిమ్మల్ని మొట్టమొదటిసారి చూడగానే అనుకున్నాను. మీలాంటివారిని భర్తగా పొందే అదృష్టం కలుగజేయమని దేవుణ్ని ప్రార్థించాను. మీరు ఈ ఇంటి వాతావరణం, వూరు వచ్చారు. హాయిగా మీ అమ్మగార్ని, నాన్నగార్ని తెచ్చుకొని యిక్కడే వుండిపోదురుగాని. వెధవ గుమస్తా ఉద్యోగానికి గుడ్‌బై కొట్టేసి, మంచిమంచి రచనలు చేసి, ప్రపంచ ప్రఖ్యాత రచయితగా పేరు సంపాయిద్దురుగాని'' అంది ఆశగా అతని కళ్లల్లోకి చూస్తూ. రాంబాబుకు యెంతో కోపం వచ్చింది. అయినా తమాయించుకున్నాడు.

''మీరు చాలా పొరపడ్డారు శాంతీ ! ఇదివరకే నన్నొకామె ఏరించింది. ఆమెకు నేను లొంగిపోయాను'' అన్నాడు నిదానంగా.


''యెవరామె'' అంది శాంతి ఆశ్చర్యంగా.

''దరిద్రదేవత'' అన్నాడు నవ్వుతూ. శాంతి మాట్లాడలేకపోయింది.

''నన్ను గురించి చాలా తప్పుడు అంచనాలు వేసుకున్నారు శాంతీ! జీవితం సుఖంగా గడవడానికి వొక్క డబ్బే ప్రధానమనుకునే మనస్తత్వంకాదు నాది. డబ్బునుచూసి ఆకర్షింపబడే బలహీనత గల మనిషిని కాను నేను. మీ కోరికలు, మీ అభిలాషలు, మీ హోదాకు అంతస్థుకు తగినట్లుగా సమంజసమైనవిగానే కన్పించవచ్చు. అలాగే వొక ఆడదాని డబ్బుమీద బ్రతికి బాగుపడాలన్న నీచమైన మనస్తత్వం నాకు లేదు. నా గురించి మీరు పొరపాటు అంచనా వేసుకున్నారు. ముందివన్నీ తీసి దాచండి'' అన్నాడు కొంచెం కోపంగా. శాంతి మరేం మాట్లాడలేకపోయింది.

''మీ మనస్సుని యేవిధంగానయినా బాధపెడితే నన్ను క్షమించండి'' అంది శాంతి కళ్లనీళ్ళు పెట్టుకుంటూ. రాంబాబు శాంతి దగ్గరగా వచ్చాడు. చుబుకాన్ని పట్టుకొని తలమీద కెత్తి కన్నీరు తుడిచాడు.

''శాంతిగారూ! కొంతమందికి జీవితాలు వేరు. మరికొంతమందికి బ్రతుకులు వేరు. ఈ రెంటినీ నిర్వచించటం కష్టం. చచ్చిపోయిన మా చెల్లి కళ్ళు మీ కళ్ళలాగే వుండేవి. రాగానే మీలో మా చెల్లెల్ని చూసాను''అన్నాడు గాద్గదికంగా. ఎప్పటి స్మృతులో అతనికి జ్ఞాపకంవచ్చాయి. అతను కళ్ళు తుడుచుకుని ''శాంతిగారూ! జరిగినదంతా వొక పీడకల అనుకుని మనం మర్చిపోదాం. మామూలుగానే ఉందాం. గుడ్‌నైట్'' అంటూ రాంబాబు తన గదిలోకి వెళ్ళిపోయాడు. అతనిలో గల సంస్కారానికి శాంతి మనస్సులోనే నమస్కరించింది.



రాగబంధితులు

తెల్లవారింది. నీరజ లేచినా లలిత యింకా లేవలేదు. లలిత నిద్రలోనే నవ్వుకుంటోంది.

"ఏమే లలితా! నిద్రలోనే నవ్వుకుంటున్నావ్ ఏ రాజకుమారుడైనా కనిపించాడా యేమిటి" అంటి లేపుతూ నీరజ. లలిత కళ్ళు నులుపుకుని లేచి కూర్చుంది.

"ఆ! రాజకుమారుడూగాదూ! పాడుగాదూ; నిన్నరాత్రి తోలుబొమ్మలాటలో పోలిగాడు కన్పించాడే" లలిత విరగబడి నవ్వుతోంది.

"సరేలే తొందరగా స్నానం చేసిరా, టిఫిన్ చేద్దాం" అంది నీరజ.

లలిత వచ్చేసరికి శాంతి కన్పించలేదు.

"శాంతిగారేరే" ఉడిగింది.

"పొరుగూరు వెళ్లింది. మాకు తెలిసినవాళ్ళ పిల్ల వ్యక్తురాలైంది. సాయంకాలం వచ్చేస్తుంది" అంది టిఫిన్ వడ్డిస్తూ.

"నే నలా కాస్సేపు వూళ్ళో తిరిగొస్తాను" అన్నాడు రాంబాబు కాఫీ త్రాగి, నీరజవేపు చూస్తూ.

"ఆ! జాగ్రత్తగా వెళ్లిరండి. పొలాలగట్లమ్మట వెడితే పురుగూ పుట్రా ఉంటుంది. జాగ్రత్త" అంది నీరజ. రాంబాబు తలవూపి వెళ్లిపోయాడు. మళ్లా లలిత నిద్రపోవడానికి గదిలోకి వెళ్లిపోయింది. నిద్రలో గూడా లలితకు సత్యమూర్తి మీద ఆలోచనలు ముసురుకున్నాయి.

మధ్యాహ్నం పన్రెండున్నర గంటలు దాటింది. నీరజ వీధి అరుగుమీద వరకు వచ్చి నిల్చుని చూసింది. రాంబాబు జాడ కన్పించలేదు. అన్నయ్యకు క్యారియరు పంపించాలి. సుబ్బన్న శాంతితో వెళ్లిపోయాడు. పదేళ్ల పాలేళ్లకుర్రాడు గోగు పేనుతూ గోశాలలో కూర్చున్నాడు. లలిత గదిలోకి వెళ్లింది. లలిత మంచి నిద్రలో వుంది.

"ఎందుకే లేపావు? మంచి నిద్రపోయింది" అంది లలిత లేచి కూర్చుంటూ.

"బాగుందే. ఒంటి గంట కావస్తోంది. భోజనం చెయ్యవేమిటి?"

"మరి రాంబాబుగారో?"

"ఆ మహానుభావుడు యింతవరకూ అంతు లేడు. ఎక్కడ నిద్రపోతున్నాడో యేమో" అంది చిరుకోపంతో.

"పోనీ ఆయన రానీ. అందరం కలిసి తిందాం" అంది మళ్లా మంచంమీద వాలిపోతూ లలిత. నీరజ బలవంతంగా రెక్కపట్టుకుని లేవదీసింది.

"ఇవాళ నీ భోజనం ఇక్కడ కాదే. పర్ణశాలలో" అంది చెవి మెలిపెడుతూ నీరజ.

లలిత ఉలిక్కిపడింది. అయోమయంగా చూసింది.

"అవునే అన్నయ్యకు భోజనం తీసుకువెళ్లాలి. ఎవ్వరూ లేరు. ప్లీజ్!" అంది నీరజ బ్రతిమాలుతూ.

"నేనా! అమ్మ బాబోయ్" అంది లలిత.

"ఏం భయమా" అంది నీరజ, నవ్వుతూ.

"అబ్బే నాకేం భయం" అంది లలిత ధైర్యంగా.

"తొందరగా తయారవు. ఇప్పటికే ఆలస్యమైపోయింది" అంది.

లలిత తొందరగా తయారయింది. పాలేరు కుర్రాడు క్యారియరు పట్టుకుని నడుస్తుంటే, తనూ వాడివెనక బయలుదేరింది. సత్యమూర్తి దగ్గిరకు వెళ్లాలంటే ఆమె హృదయం ఆనందంతో ఉడబడుతోంది. చిత్ర విచిత్రమైన ఊహలు ఆమె మనస్సులో నాట్యమాడుతున్నాయి. శీతాకాలం ఎండ కాస్త చురచురమనిపిస్తున్నది.

పర్ణశాల దగ్గర పడుతున్నకొద్దీ, అందులో నుండి వేణు నాదం వినబడుతోంది. లలిత సత్యమూర్తిని చూసింది. అతను తన్మయత్వంతో కళ్ళు మూసుకుని మరీ వాయిస్తున్నాడు. కన్నీరు జారినట్లుగా బుగ్గలమీద చారికలు. ఏదో శబ్దం వినిపించే సరికి గానప్రవాహం ఆగిపోయింది.

సత్యమూర్తి కళ్ళు తెరిచి చూసేసరికి ఎదురుగా నూరోనంబరు పాలపిట్టరంగు వెంకటగిరి జరీచీరలో లలిత హుందాగా నిల్చునివుంది. గుండ్రని వదనంమీద నయాపైస అంత ఎర్రబొట్టు.

"ఇదేమిటి. ఇవాళ మీరు తీసుకువచ్చారు. ఎవ్వరూ లేకపోతే నేనే వచ్చి వుండేవాణ్ని కదా ! మా నీరజకు అసలు కొంచెం గూడా ఆలోచనలేదు" అన్నాడు సత్యమూర్తి ప్రక్కనున్న టర్కీ తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ.

"ఏం నేను తీసుకురాగూడదా" అంది సోఫాలో కూర్చుంటూ.

"ఎందుకు తీసుకురాగూడదూ. కానీ మీరు మా అతిథులు" అన్నాడు సత్యమూర్తి వేణువులను స్టాండుమీద పెడుతూ.

"భలేవారే. నాకూ నీరజకు మధ్య అలాంటి భేదాలు లేవు. అంటే వొక కుటుంబంలా కలిసి మెలసి వుంటాం" అంది క్రీగంట అతనిని చూస్తూ.

"సరే కానియ్యండి. మీ ఇష్టం" అన్నాడు చేతులు కడుక్కోవడానికి వెళుతూ. లలిత ప్రక్క గదిలో డైనింగ్ టేబిల్ మీద సత్యమూర్తికి భోజనం పెట్టింది. వంటకాలన్నీ ఘుమ ఘుమ లాడి పోతున్నాయి.

"అదేమిటి మీరో" అన్నాడు సత్యమూర్తి భోజనం దగ్గర కూర్చుంటూ.

"నేను తర్వాత తింటాను" అంది లలిత సిగ్గుతో పైటను భుజం నిండుగా కప్పుకుంటూ.

"నో. నో! అదేం కుదరదు. మీరు కూడా నాతో భోంచేయాల్సిందే" అని పట్టు పట్టాడు. లలితకు వడ్డించుకోక తప్పిందికాదు. ఇద్దరూ యెదురెదురుగా కూర్చున్నారు. లలిత అన్నం కెలుకుతున్నాది. "మీరలా అన్నం తినకుండా గణాంక శాఖ పని చేశారంటే నేనే బలవంతంగా తినిపించాల్సి వుంటుంది" అన్నాడు సత్యమూర్తి. లలిత ఉలిక్కి పడింది కాస్సేపు యిద్దరి మధ్యా నిశ్శబ్దం.

"ఏమిటి యివాళ మీరు మూడ్‌లో లేనట్టున్నారు. చాలా డల్‌గా వున్నారు" అన్నాడు పెరుగు వేసుకుంటూ.

"ఛబ్బే! లేదండీ. చాలా హుషారుగా వున్నాను" అంది నవ్వుతూ.

"అయితే యింకేం ! కబుర్లు చెప్పండి" అన్నాడు ఆమె వేపు చూస్తూ.

"ఏముంటాయి కబుర్లు" అంది. కొంచెం చనువు పుంజుకుంది.

"ఎలా వుంది మా ఊరు?"

"చాలా బాగుంది. ముఖ్యంగా ఈ పర్ణశాల నాకు బాగా నచ్చింది. యాంత్రిక జీవనానికి బద్ధులైన మాలాంటి వాళ్ళకి, యిలాంటి ప్రశాంత ప్రకృతిని చూస్తే ప్రాణం లేచివస్తుంది" అంది.

"మీరన్నది నిజమే. నాకూ ఒకప్పుడు పట్నవాస జీవితం అంటే యెంతో మోజుగా వుండేది. కానీ యిక్కడికి వచ్చిన తరువాత అభిప్రాయం మార్చుకున్నాను. పట్నవాసంలో వుండే సదుపాయాలన్నీ మా యిండ్లలో అమర్చుకున్నాం" అన్నాడు సత్యమూర్తి చేయి కడుక్కుంటూ. లలిత యెంగిలాకులు ఎత్తబోతే, సత్యమూర్తి పనిమనిషి తీస్తాడని వారించాడు.

ఇద్దరూ కలిసి హాలులోకి వచ్చారు. సత్యమూర్తి పాన్‌దానా తీస్తూ, "నాకు వొకే వొక అలవాటు వుంది. అదేమిటంటే భోజనం చేసిన తరువాత తాంబూలం వేసుకోవటం" అన్నాడు.

లలిత పాన్‌దానా తెరచిచూసింది. అందులో తుని తమలపాకులు, వొకవేపు జాజికాయ, జాపత్రి,

"మీరేమనుకోనంటే నాదో కోరిక" అంది

"చెప్పండి" అన్నాడు ఆసక్తిగా.


"మీరు వేణువు వాయించాలి"

"ఓ. తప్పకుండా" సత్యమూర్తి వేణువు తీసుకున్నాడు. హిందూస్థానీ రాగాలంటే అతనికెంతో యిష్టం. శుద్ధ సారంగి రాగం ఆలపించాడు.

లలిత ఈ లోకంలో లేదు. ఎడారిలో నడుస్తున్న పాంథురాలికి ఒయాసిస్సు దొరికినట్లుగా, ప్రాణం పోతున్న జీవికి అమృతం లభ్యమైనట్లుగా అనుభూతి పొందుతోంది. మోడువారిన ఆమె హృదయంలో నవ వసంత రాగాలు, ఊపిరి నింపు కుంటున్నాయి. ప్రకృతంతా ఆమెకు పచ్చగా, ఆశాజనకంగా కన్పించుతోంది. ఏదో భావన. అనిర్వచనీయమైన భావన. కళా తపస్వి ముందు చెప్పుకోలేని మూగ ఆరాధనా భావం. లలిత వీటన్నిటి మధ్య లీనమైపోయింది. పాట ఆగిపోయింది.

"లలితగారూ!"

లలిత పలకలేదు. సత్యమూర్తికి భయం వేసింది. దగ్గరకు వెళ్లి భుజం పట్టి కుదిపాడు.



పచ్చకర్పూరం, లవంగాలు, ఏలకులు, ఇంకో గిన్నెలో సుగంధ సున్నం వున్నాయి. నెమ్మదిగా ఆకులకు సున్నం రాస్తోంది లలిత. పచ్చని తమలపాకులమీద, ఆమె సన్నని చేతివేళ్ళ కదలికలను చూస్తున్నాడు సత్యమూర్తి. ఆకులు చీరి సత్యమూర్తికి యెదురుగా పెట్టింది.

"మీరూ వేసుకోండి తాంబూలం" అన్నాడు సత్యమూర్తి తీసుకుంటూ.

'నా కలవాటు లేదండీ" అంది సిగ్గుతో.

"ఒక్కసారి వేసుకుంటే అలవాటుకాదులెండి" అన్నాడు. లలితకు వేసుకోక తప్పలేదు. కాస్సేపయినాక "ఇప్పుడు చూసుకోండి అద్దంలో మీ పెదాలు యెంత యెర్రగా పండాయో! అచ్చు దొండపండ్లలా వున్నాయి" అన్నాడు సత్యమూర్తి. లలిత ముఖం సిగ్గుతో యెరుపెక్కిపోయింది. ఇద్దరి చూపులూ కలిసిపోయాయి.


అప్పటికి గాని లలిత ఈ లోకంలోకి రాలేదు. దగ్గర కూర్చున్న సత్యమూర్తిని చూసి సిగ్గుపడిపోయింది.

"ఏమిటలా అయిపోయారు ? మంచినీళ్లు తెప్పించమంటారా" అన్నాడు ఆందోళనగా.

"యేం లేదు ! మండిపోతున్న జీవితంమీద మంచుకణాలు వర్షించినట్లుగా అనుభూతి పొందాను" అంది, అతనివేపు ఆరాధనా భావంతో చూస్తూ. సత్యమూర్తి యెంతో గర్వపడ్డాడు.

"మీలాంటి భావనే నాకూ ఈ వేణువు వాయిస్తున్నపుడల్లా కలుగుతుంది. చిత్రంగా వున్నాయే ఇద్దరి అభిప్రాయాలూ" అన్నాడు. పాన్‌దానాలో వుండే ఆకులు యెండకు వాడిపోతున్నాయి. మూత పెట్టేశాడు సత్యమూర్తి.

"మీకూ ఏమైనా సమస్యలున్నాయా లలిత గారూ!"



ఈ అనుభవం ఈ అనుభూతి ఈ అనురాగం పెల్లుబికే ఆనందాన్ని వెల్లివిరిసేది

ఈ క్షణాలిక ఎంత మధురం రోజురోజూ



క్యాడ్‌బరీస్
చాక్లెట్లు
Cadbury's
MILK CHOCOLATE
DOUBLE DECKER
Milk chocolate covered
crunchy cocoa creme
Cadbury's
5 star
MILK CHOCOLATE COVERED
NOUGATINE AND CARAMEL BAR
అప్పుడప్పుడు మాటలతో తీరనిదది
క్యాడ్‌బరీస్ అందించేదది

లలిత సత్యమూర్తి వేపు బేలగా చూసింది. "ఎంతకాలం యెంతమంది ముందు నటించగలను. ఇక నటించలేను. ఎవరికేనా ఆర్ద్రత కలిగిన మనిషితో చెప్పుకోవాలి. అప్పటికిగానీ గుండెలో మండే హోమాగ్నిగుండాల పొగలు, సెగలు చల్లారవు" అనుకుంది. కానీ యేమని చెప్పగలదు. చెప్పగల సామాన్యమైన విషయం కాదది. జీవితానికి ముడిపడిన సమస్య.

లలిత కిటికీ గుండా జామచెట్టు వేపు చూస్తోంది. పచ్చని రెండు చిలకలు ఆకులమధ్య పండ్లు కొరకుతూ సరసాలాడుకుంటున్నాయ్. సత్యమూర్తి గూడా చూసాడు. ఇద్దరి హృదయాలలో యేదో అనిర్వచనీయమైన అనుభూతి.

"నా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు" అన్నాడు. చిరుగాలికి లలిత కొంగువచ్చి అతని భుజంమీద పడ్డాది.

"నాకు సమస్యలు వున్నాయి. కానీ అవి లేనట్లే" అంది లలిత, పెదవిని మునిపంటితో నొక్కిపెడుతూ.

"చిత్రంగా వుందే! ప్రతీదీ నాకులాగేవుంది మీకు గూడ" అన్నాడు. లలితకు ఆశ్చర్యం వేసింది.

"మీకు సమస్యలున్నాయా ?" ఆశ్చర్యంగా అడిగింది. సత్యమూర్తి నిట్టూర్చాడు.

"ప్రతీ మనిషి రెండు రకాల జీవితాలు అనుభవిస్తాడు. అంతరంగ జీవితం వేరు. బాహ్య జీవితం వేరు. బాహ్య జీవితం యెంత ఆనందకరంగా కన్పిస్తుందో, అంతరంగ జీవితం అంత కృంగదీసేస్తుంది" అన్నాడు బాధగా. ధైర్యంగా చిరునవ్వు నవ్వుతూ, అందరికీ సాయపడుతూ, చక్కని వ్యవసాయం చేసే సత్యమూర్తి మనస్సు నుండి యిలాంటి మాటలు రావటం, లలిత ఆశ్చర్యపోయింది.

"నిజమే. మీ గురించి కొంత నాకు తెలుసు.

రాగబంధితులు

చేయని నేరానికి మీరెందుకు శిక్ష విధించుకుంటారు."

"కాదు. నేను నేరమే చేసాను. ప్రేమించటమే పెద్ద నేరం."

"ప్రేమ నేరం కాదు. కాని దాన్ని ఒక దశలో సరిగ్గా అన్వయించుకోకపోవటంలోవుంది నేరం" అంది.

"అంటే మీ ఉద్దేశ్యం."

"పసితనంలో ప్రేమ ఇసుకలో పిచ్చుకగూళ్ల లాంటిది. యౌవనంలో ప్రేమ లక్కమేడ లాంటిది. నా ఉద్దేశ్యంలో ఆమె చేసినది తప్పుకాదు. ప్రేమ రెండు రకాలు. బాహ్య సౌందర్యాన్ని ప్రేమించటం వేరు. ఆంతరంగిక సౌందర్యాన్ని ప్రేమించటం వేరు. ఆమె మొదటి తరగతికి చెందినది. తండ్రిచాటు బిడ్డ. తన జీవితాన్ని వొక దశలో నిర్దుష్టంగా సరిదిద్దుకోవాలనుకుంది. సరిదిద్దుకుంది. కానీ మీరేం చేసారు. వెళ్లిపోయిన రైలును చూస్తూ కూర్చున్నారు. పగిలిన అద్దం ముక్కలను చూస్తున్నారు" అంది ఆవేశంగా.

"కానీ ఆమె జ్ఞాపకాలు ... నన్ను చిత్రవధ చేస్తున్నాయి" అన్నాడు బాధగా.

"జ్ఞాపకాలు ... చూడండీ. తల్లీ, తండ్రీ పెంచి పోషించి చదివిస్తారు. వారు చనిపోతే ఎంత వరకు మిగులుతున్నాయి ఆజ్ఞాపకాలు. రేగిన గాయాల్ని కాలానికి మాన్పగలిగే శక్తివుంది. రేగిన గాయాన్ని మరింత పెద్దది చేసుకోవటం సంస్కారవంతుల లక్షణం కాదు" అంది ఆవేశంగా. లలిత తీవ్రంగా మాట్లాడేస్తోంది, వొక స్నేహితుడితో మాట్లాడినట్లుగా అరమరికలు లేకుండా.

"ఏది ఏమైనా ఈ శేష జీవితం యిలా వెళ్లబుచ్చడానికే నిశ్చయించుకున్నాను" అన్నాడు.

"అవును. మీ శేష జీవితం, ఎడారిలోనే పయనించనీయండి. చివరకు ఒక దశలో దాహం వేసి, మంచినీరు గూడా దొరకని స్థితి ఏర్పడుతుంది సత్యమూర్తిగారూ ! ఎంతో చదువుకున్నారు. జీవితం జీవించడానికే కాదు. ఇతరుల జీవితాన్ని విగురింప జేయడానికి. సృష్టి పరిణామంలో పాలు పంచుకోవడానికి ... మీ ఆంతరంగిక విషయాలు మాట్లాడుతున్నానని మరోలా అనుకోకండి. మరొకసారి ఆలోచించండి. జీవితంలో యెవరి స్వార్థం వారు చూసుకోవాలి" అంది లలిత. సత్యమూర్తి లలితవేపే చూస్తున్నాడు. ఆమె అతని కంటికి ఒక ఆరాధ్య దేవతలా కనిపిస్తోంది. ధ్యేయసిలా కన్పిస్తోంది.

సత్యమూర్తి ఆలోచిస్తున్నాడు. నిజమే. లలిత చెప్పినవాంట్లో చాలా నిజాలున్నాయి తనకీ తెలుసు. లలితని చూసిన తరువాత, అతని మనస్సు కొంచెం విగురించింది. ఏదో అవ్యక్తభావన అతని మనస్సులో కొట్లాడుతోంది. జీవితానికి అర్థం, పరమార్థం రెండూ ఆలోచిస్తున్నాడతను.

"ఏమిటాలోచిస్తున్నారు. కోపం వచ్చిందా?" అంది లలిత నెమ్మదిగా అతనివేపు తిరిగి.

"లేదు. మీ మాటలు, నిద్రాణమైన నా జీవితాన్ని జాగృతం చేసాయి. ఒకరి కోసం నా జీవితం పాడుచేసుకోదల్చుకోలేదు. నా జీవితాన్ని నేను సరిదిద్దుకోవాలనుకుంటున్నాను" అన్నాడు దృఢంగా. లలిత కెంతో ఆనందం వేసింది. తన మాటల ప్రభావం యింతగా అతన్ని కదిలిస్తుందన్న సంగతి ఆమెకు గూడా తెలియదు.

"తప్పకుండా సరిదిద్దుకోండి. ఆ శుభ సమయం కోసం మేమంతా ఎదురు చూస్తుంటాం" అంది ఆనందంగా. రాగరంజితమైన ఆ పెదవులపై సూర్యకిరణాలు పడి, అవి మరింత మెరిసిపోతున్నాయి, జరీ కాంతితో పోటీపడుతూ.

"కానీ, దానికి మీ సహాయం కావాలి" అన్నాడు.

"నేనా !"

"అవును, మీరే. యేం చేయగలరా?"

"చెప్పండి! ప్రయత్నిస్తాను" అంది నేలచూపులు చూస్తూ.

"మీరే నా జీవితంలో ప్రవేశించి, నా జీవితాన్ని కాంతిమయం చేయండి" అన్నాడు ప్రాధేయపూర్వకంగా. లలిత అచేతనురాలయ్యింది.

"నేనా!" అంది. ఆ గొంతుక యెక్కడో నూతిలో నుండి పలికినట్లుగా వుంది.

"ఏమిటి. నేను కాలు లేని వాణ్ణని......" మరి మాట్లాడలేకపోయాడు సత్యమూర్తి. లలిత తన చేతులతో అతని పెదాల్ని మూసేసింది.

"అలా అనకండి. నేను భరించలేను...కానీ... కానీ..." చెప్పలేకపోతోంది లలిత. లలిత చేతుల్ని సత్యమూర్తి తన చేతుల్లోకి తీసుకున్నాడు.

"జీవితాంతం ఈ చేతుల్ని విడిచిపెట్టను లలితా!" అంటూ నెమ్మదిగా ముద్దుపెట్టుకున్నాడు.

లలిత వివశురాలయిపోయింది. ఆకర్షణ ... కాంతి ... సృష్టి అనాది నుండి వస్తోంది. కానీ అపశృతి గూడా ఆ పక్కనుండీ, విపరీతమైన విరుద్ధరాగాన్నిగూడా పలికిస్తోంది. ఎంతో లాలనగా చూస్తున్నాడు సత్యమూర్తి లలితను. అతని చూపుల్ని తట్టుకోలేకపోయింది లలిత.


(ఇంకా వుంది)

ఎంత పెద్ద ఆవలింతో!....

—ఫోటో : ఎస్. వెంకటేశన్.



ఈ వేసవిలో మీ పిల్లలకు ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?



ఎక్కడ పేలినప్పటికీ, జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరుతో అరికట్టండి. ఒక్క జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే 3 రకాలుగా పనిచేయు ఋజువైన ఔషధీయుక్త ఫార్ములా కలిగియున్నది.

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది.
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది.
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చేకూరుస్తుంది.

స్నానము తదుపరి మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు విరళంగా చల్లండి. అది ఒక్కటే తల్లులు విశ్వసించే ఔషధీయుక్తమైన పౌడరు; చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది — తక్షణమే.



చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

Johnson & Johnson





ప్రశ్నావళి * ప్రశ్నావళి * పశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి

జి. వి ఎస్. — అనంతపురం

ఎంతటి మగవారలైనా కాంత దాసులే. ఎంతటి కాంతలైనా మగవాని పాదదాసులే. మరి మీరే మంటారు ?

★ సొంత కపిత్వం వద్దంటాను! త్యాగరాజు నిన్నేం అన్యాయం చేశాడయ్యా, యిలా ఖూనీ చేయడానికి!

కె ఎస్. — తణుకు

మీలాంటి వారే కుల సంఘాలనూ, మత సంఘాలనూ ప్రోత్సహిస్తూంటే ఇక యీ సమాజం ఏం కావాలి ?

★ ఏం కాదు. హాయిగా పోరాడి హక్కులు తెచ్చుకుని రక్షణలు కల్పించుకొని బ్రాహ్మలూ మనుషుల్లా గుర్తింపబడి—రక్షింపబడాలని నా కోరిక. ఏ ఇతర కులం సంఘం స్థాపించినా మీకు అభ్యంతరం లేదు. కాని మేకా పులీ కథలోలాగా వేటాడబడుతూన్న యీ ముష్టి బ్రాహ్మణ కులం వాళ్ళు ఒకచోట కూడి కలిసికట్టుగా ఏడ్చి—'గవర్నమెంటువాడా మమ్మల్ని బ్రతకనీ' అని వేడుకోవటం తప్పుగా తోస్తోంది మీకు అంటే—నాకే వింతగా వుంది !

టి. వి. వి. — ఎమ్మిగనూరు

జీవితానికి ఖచ్చితమైన నిర్వచనం ఏమిటి ?

★ చలనం కలిగి వుండడమే —

నిరుద్యోగంపై ఆకలి రాజ్యం ప్రభావం ప్రజలపై ఎలా చూపుతోంది ?

★ చాలా ఖరీదుగా ఉంటుంది నిరుద్యోగి జీవితం అని తెలియచెప్పింది. వినాదాలు అన్నం పెట్టవంది. నిరుద్యోగికి కూడా ప్రేమ గొప్పదని చెప్పింది. మహాకవి కవిత్వం నిరుద్యోగి నోటవాని చరితార్థమైందని చెప్పింది. ఇప్పుడు నిరుద్యోగులంతా పాతబడిన ఖరీదైన జీన్సు వేటలో పడాలని పరుగులు తీస్తున్నట్టు కన్పిస్తూంది నాకు !

ఎ. ఎస్. కె. — విజయవాడ

ఈ రోజుల్లో ఇద్దరు భార్యలు ఫాషన్ అయింది. మీరు కార్తీకదీపం చూశారా ? సినిమాల్లో మటుకు ఒకర్ని చంపేస్తున్నారు.

★ జీవితంకంటే సినిమాలోనే కాస్త నీతి మిగిలివుంది ! ఏమంటారు ?

ఈమధ్య సినిమాలలో పాటల్లో కట్స్ వేస్తున్నట్టులేదు. ఎందుకని ?

★ సినిమా పాట అడవిని పుట్టిన బిడ్డ. ఏడిస్తే ఏమని అడిగే దిక్కులేనిది — ఎవరూ వినిపించుకోనిది — అంచేతనే కాబోలు ప్రాణం విసిగి పట్టించుకోడంలేదు కత్తెరవాళ్ళు ! అయినా — దేశం మీదికి రికార్డులు వదిలి పత్రికలా పాటలనే పబ్లిసిటీకి వాడి—పాపులర్ చేసేశాక కట్స్‌వాళ్ళు కత్తిరిస్తేనేం ? కత్తిరించకపోతేనేం సోదరీ, శృంగారం మితిమీరితే అర్థరహితం అవుతుంది. పైగా, వినలేదా అంతా చూపించేశాక ఆశ కెక్కడుంది చోటు ? వాళ్ళు రాస్తున్నారు. వీళ్ళాడుతున్నారు. మీరు చూసి రసిస్తున్నారు... కానివ్వండి.

కృష్ణవేణి - విజయవాడ

ఏది విడిచిపెడితే మనిషి అందరి అభిమానానికీ పాత్రుడవుతాడు ?

★ సిగ్గూ, లజ్జా చివరికి ఆత్మాభిమానం చంపుకున్నా కూడా ఏ ఒక్కరూ అందరికీ అభిమాని కాలేదు.

కె వి - అనంతపురం

నేను ముసలిదాన్ని, నిండుగా వుంటాను అంటారు. మీ కిష్టంలేదా ?

★ ఏ ఆడదాని కిష్టం ముసలితనం ? భరించలేని శరీరం ?... అయినా నిజం చెప్తితే — అయిష్టం అనుకుంటారా ఎవరేనా ? నేను చలాకీ అయిన ముసలిదాన్ని. అందమైన లావుదాన్ని ? అబ్బా - అలసిపోయాను.

యు యు. యు. — ఎమ్మిగనూరు

ఆస్తికుడనే అహంకారం కంటే నాస్తికుడిగా ఉండడమే మేలు ...

★ ఇప్పుడు నాస్తికులే చాలా గర్వపడుతున్నారని పిస్తూంది—లేకపోతే—'మేం నాస్తికులం' అంటూ బిళ్ళ కట్టుకు తిరగడం దేనికి ? ఆస్తికులెవరేనా అరుస్తున్నారా దేవుడున్నాడండోయ్ అంటూ.

ఎస్. వి కె ఆర్. — చినవంక

నేటి సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయలకు విముక్తిలేదా ?

★ లేదు—ఆడదీ తమసాటి మనిషి అనే దృక్పథం—పెరిగేవరకూ.

టి ఎస్ ఎస్. — హైదరాబాదు

మనసిచ్చి అవసరాలు తీర్చుకుంటుంది ప్రియురాలు. చివరికి బజారుపాలుచేస్తుంది. ఇలాంటి ఆడదాన్ని ఏమనాలి ?


★ మీ అవసరాలకి వెల అది ! అంచేత ఏమీ అనడానికి మీకు రైటులేదు. తెలివైన ఆడదాని చేత ఓటమిని హుందాగా స్వీకరించి తప్పుకుపోవడమే దారి.

— కె. రామలక్ష్మి



రేడియో నాటిక "పీలిపీడలు" జాతీయస్థాయి అవార్డు

ఆకాశవాణి నిర్వహించే జాతీయస్థాయి వార్షిక శ్రవ్య నాటికల పోటీలలో విజయవాడ కేంద్రం సమర్పించిన 'పీలిపీడలు' అనే రూపకానికి 1980 వ సంవత్సరపు ప్రథమ బహుమతి రు. 2500 లు నగదు — రోలింగు షీల్డు లభించాయి. వివిధభారతి వాణిజ్య విభాగంలో సీనియర్ గ్రేడ్ ఎనౌన్సర్‌గా పనిచేస్తున్న శ్రీ ఎస్. బి. శ్రీరామమూర్తి [రామం] రచించిన దీన్ని విజయవాడ కేంద్రంలో ప్రోగ్రామ్ ఎగ్జిక్యుటివ్‌గా పనిచేస్తున్న శ్రీ పి. పాండురంగారావు సంయుక్తంగా సమర్పించారు. మార్చి 26 వ తేదీ ఢిల్లీలో విజ్ఞానభవన్‌లో జరిగిన అవార్డుల ఉత్సవాలలో — సమాచార, రేడియో శాఖామాత్యులు శ్రీ వసంత్‌సాథే — విజేతలకు బహుమతుల నందజేస్తున్న దృశ్యం.— శ్రీ పి. పాండురంగారావు, శ్రీ ఎస్. బి. శ్రీరామమూర్తిలను ఆ వరుసలో చూడవచ్చును.



ఆ వూరు కూడా అన్ని వూళ్ళలాగే వుంటుంది. అయితే అందులో విశేషం ఏమీ లేదు.

ఆ వూరికి యింకా ఎలక్ట్రిసిటి రాలేదు. ఇంటింటికీ దీపం అన్న నినాదం మాత్రం వెలుగుతోంది. ఆ వూరికింకా బస్సు రాలేదు. పల్లెపల్లెకీ బస్సు అన్న మంత్రిగారి మాట మాత్రం ఆ గాంధీ జయంతినాడు వినిపించింది. ఇవన్నీ ఎలా వున్నా ఆ వూరికి తపాలా సౌకర్యం మాత్రం లేదు.

ఆ వూరికి దగ్గర్లో వున్న సబాఫీసు నుంచి వారానికోసారి తన వూరెళుతూ ఆ ఆరురోజుల్లో వచ్చిన టపా, ఏడు రోజులూ వచ్చిన వార్తాపత్రికలు యిచ్చి వెళతాడు. ఆ వూరికి ఆ రోజు పర్వదినం. దేశానికంతా సంక్రాంతి, ఉగాది, దసరా పర్వదినాలయితే అన్నీలేని ఆ వూరికి శనివారం మాత్రం పర్వదినం.

సాయంకాలం అయిదు గంటలు దాటినప్పటి నుంచీ ఊరి మొగసాల్లో వున్న రచ్చ చావిడి ముందు జమవుతారందరూ! మునసబు, కరణాలూ, సర్పంచీ, గ్రామ ప్రముఖులూ అందరూ రచ్చ ముందే వుంటారు. మిగతావాళ్ళ రచ్చబండ క్రిందుగా వుంటారు. టెలిగ్రాములూ, ఉత్తరాలూ, దిన పత్రికలూ ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎదురు తెన్నులు చూస్తూ వుంటారు.

సరిగ్గా అయిదు నిముషాలు తక్కువ ఆరు గంటలకి వచ్చాడు రామచంద్రుడు. అతని సర్వీసంతా పోస్టుమెన్‌గానే గడిచిపోయింది. పెళ్ళైన కొత్తలో వచ్చిన ఉద్యోగం, పాన్పుమీద మామగారిచ్చిన సైకిల్ రెండూ పాతబడిపోయాయి. పెళ్ళైన కొత్తలో అరగంటకల్లా డ్యూటీకి చేరేవాడు. తర్వాత్తర్వాత ప్రయాణం గంటదాకా పెరిగింది. రివ్వున దూసుకెళ్ళే సైకిల్ యిప్పుడిప్పుడు మెల మెల్లిగా వెళుతోంది.

"ఇంకా రాడేం రామచంద్రుడు?" అడిగాడు కరణం.

"అదిగో వస్తోనేవున్నాడు!" అన్నాడుమునసబు.

"నిండు నూరేళ్ళ బ్రతికిపోతాడా!" అందుకున్నాడు సర్పంచ్.

సైకిల్ దిగేడు రామచంద్రుడు. గద్దలాగా అతని చేతిలోని వార్తాపత్రిక అందుకున్నాడు సర్పంచ్. ఏడురోజుల పత్రికలూ తాజా వార్తల్లాగా చదువుకుంటాడతను. అక్కడినుంచి టీచర్ యింటికి, అక్కడనుంచి మునసబు, కరణాల యింటికీ వెళతాయి అవి. వీక్లీ కూడా అందించాడు రామచంద్రుడు.

"ఉత్తరాలున్నాయా?", ముగ్గురూ ఒకేసారి అడిగారు.

''ఆc'' అంటూ ముందు సర్పంచ్‌కి అందించాడు. ఒకటి అల్లుడు రాసిన ఉత్తరం. అమ్మాయిని పిలుచుక రమ్మని. 'అబ్బే రేపే వెళ్లాలే' అనుకుని గాబరాపడ్డాడు అతను. మరో వుత్తరం డి. ఎల్. పి. వో. నుంచి. కేంప్ వస్తున్నానని — అతనూ రేపే దిగబడుతున్నాడు. 'ఎలారా భగవంతుడా ?' అనుకున్నాడు సర్పంచ్.

కరణానికి, మునసబుకి మామూలు క్షేమ సమాచారాల వుత్తరాలే వచ్చాయి. ముందుకి కదిలాడు రామచంద్రుడు.

వీధి మలుపు తిరుగుతూ వుండగానే ఎదురయ్యాడు శివయ్య. శివయ్య శివాలయం పూజారి. సాక్షాత్తూ వీరభద్రుడిలా వుంటాడతను. దాదాపు ముప్ఫయి ఏళ్లు వచ్చేవరకూ పెళ్లీ పెటాకులూ లేకుండా గడిపిన శివయ్య ఊర్లోవాళ్లు ఓ యింటివాడివి కమ్మని పోరటంతో దక్షిణాదికి వెళ్లి ఓ మళయాళీ అమ్మాయిని కొనితెచ్చుకున్నాడు.

సీతాలుగా మారిన ఆ అమ్మాయి తెలుగు నేర్చుకుని, శివయ్యకి అర్థమై, అర్థమయ్యే సమయంలో ఓ యువకుడు ఆమెని తనతో లేవదీసు కెళ్లాడు. గుండె గాలమైందావార్త శివయ్యకి. అంతే ! వరద రాకముందూ, వరద తీశాకా నిశ్చలంగా వుండే నదిలా అయిపోయాడు శివయ్య.

శివయ్యకి ఎవరూ లేరు. స్మశానవాసికీ శివయ్యకీ ఆట్టే తేడా లేదు. నిర్లిప్తతలో, నిర్వికారంలో సాంబశివుడికి సాటి శివయ్య.

'ఉత్తరం శివయ్యగారూ !'

ఆశ్చర్యపోయాడు శివయ్య. అతని యీ నలభయ్యయిదు సంవత్సరాలవయస్సులో అతనుత్తరం రాయలేదు. అతని కెవరూ వుత్తరం రాయలేదు. ఎవ్రరాశారా యిప్పుడంటూ ఆశ్చర్యంగా అందు కున్నాడు. ఉత్తరం చించాడు. చించి చదివాడు. అక్షరాలవెంట కళ్లు పరిగెత్తేకొద్దీ అతని ముఖంలో అసహ్యం, కోపం చకచకా పరిగెత్తాయి. ఉత్తరం పూర్తవగానే స్వరున చించాడు శివయ్య.

శివయ్య చేష్టలు చూసిన రామచంద్రుడు ఆశ్చర్యపోయాడు. సహా శివుడు ప్రళయకాల రుద్రుడయ్యాడే అనుకున్నాడు. అందుకే అలాగే చూస్తూ వుండిపోయాడు.

ఉత్తరం చించివేసినా అందులోని మాటలు మాత్రం అతని కళ్లెదుటే కనిపిస్తున్నాయి.

శివయ్యగారూ !

మీరిప్పటికి నన్ను మరిచిపోయేవుంటారు. అవును నేను చేసిన ద్రోహానికి మీ రా శిక్షే విధించి వుంటారు. అది ధర్మమే. అందుకే యిప్పుడు నన్ను నేను గుర్తు చేసుకుంటున్నాను. నేను చెంగాయిని, మీ సీతాలుని. మీ భార్యనై ఆరు నెలలు మీతో కాపురం చేసి ఓ దుర్మార్గుడి వెంట లేచిపోయినదాన్ని.

ఇప్పటికీ మీకు ఉత్తరం రాయకూడదనే అనుకున్నాను. కానీ మన సంతానం — మన అబ్బాయి — అవును నేను లేచివెళ్లేనాటికే వాడు గర్భాన వున్నాడు — వాడికోసం రాస్తున్నాను. నేను వెంటవచ్చిన రెడ్డిగారబ్బాయి నాపై మోజు తీరగానే నన్ను దార్లో వదిలేసి వెళ్లాడు. అప్పటినుంచీ నేను

చల్లగా వర్ధిల్లు

జాగ్రత్తగానే బ్రతికాను. నాకు యిప్పుడు కాన్సర్ వ్యాధి. పిల్లవాడికి పదకొండేళ్లు. నే నెటూ పోవటం ఖాయం. అందుకే వాడిని మీవద్దకి చేర్చాలని నా తపన.

మీరు హాలాహలం మింగిన శివుడిలా నన్ను క్షమిస్తారనీ, కుమారస్వామిని కాపాడతారనీ ఆశిస్తూ కొండంత నమ్మకంతో యీ వుత్తరం రాస్తున్నాను.

మరోసారి మండిపోయిన నా బ్రతుకుని పండించండి.

మీ దాసి,
సీతాలు.

ఉత్తరం గుర్తుకు రావటంతో 'శివ శివా !' అనుకుంటూ వెళ్లిపోయాడు శివయ్య.

ఆశ్చర్యంగా కదిలాడు రామచంద్రుడు.

మరో వీధి తిరిగి 'మామా !' అంటూ కేకేశాడు అతను.

లోపలినుంచి డెబ్బయి ఏళ్ల వృద్ధుడూ, ఓ ముసలమ్మా బయటికి వచ్చారు. 'ఓల్డ్ ఏజ్ పెన్షన్' తెచ్చాడు రామచంద్రుడు. ఇద్దరూ సంతకాలు చేసిన తర్వాత ఎవరి డబ్బు వాళ్లకి యిచ్చాడు.

''రామచంద్రుడూ ! మేమిద్దరం ప్రేమించు కున్నాం. మావాళ్లు ఒప్పుకోకపోటంతో యిద్దరం విడివిడిగా పెళ్లిళ్లు చేసుకున్నాం. నా భార్య పోయింది. కూతుళ్లు అత్తారింటికి, కొడుకులు ఉద్యోగాలకి పోయారు నన్ను గాలికి వదిలేసి. ఆమె భర్త పోగానే ఆమె గతీ అలాగైంది. భగవంతుడు మమ్మల్నిద్దర్నీ యిప్పుడు కలిపాడు అనుకుని కలిసి బతుకుతున్నాం. ఎవరేమనుకున్నా మాకు లెక్కలేదు. కానీ నువ్వు మమ్మల్నిద్దర్నీ విడివిడిగా చూస్తూ డబ్బు యిలా యివ్వడం బాగాలేదు'' అన్నాడు ముసలాడు.

'కిష్టయ్య మామా ! ఇది ఉద్యోగ ధర్మం ! అంతే !' అంతకుమించి యింకేమీ అన్లేదు రామచంద్రుడు. మెల్లిగా ముందుకి కదిలివెళ్లాడు డ్యూటీమీద.

మరో మలుపు తిరగ్గానే ఎదురైంది చంద్రమ్మ.

'చంద్రమ్మా ! మణియార్డరు !' నవ్వుతూ అన్నాడతను.

'ఎక్కడినుంచి ?'

'ఇంకెక్కడినుంచి, మద్రాసులో సినిమాలో నటిస్తోన్న నీ కూతురునుంచి !'

'ఆ ముదనష్టపుదాన్నుంచేనా ?'

'చంద్రమ్మా ! చిత్రం చిత్రమా అని ఏమ్మాట్టాడతావ్ ! అందరూ సినిమాల్లో చేరాలని ఎగబడుతూ వుంటే కాంతమ్మని తిడతావేం ?' వేలిముద్ర వేయించుకుని, డబ్బిస్తూ అన్నాడు.

'చిత్రం చిత్రమాని ! నువ్వూ నమ్ముతున్నావా రామచంద్రుడూ ! అది సినిమాల్లో వెయ్యటం లేదయ్యా ! దాని ముఖానికి వేషాలెక్కడివి ? అది ఒళ్లమ్ముకుని బతుకుతోంది. ఆ మాట సీతో చెప్పకోగలను — నువ్వు రామచంద్రుడివి. కానీ అందరితో ఎలా చెప్పగలను ?' అంది విషాదంగా.

'చ్ఛ ! ఎవరి కర్మ కెవరు కర్తలు !' అని కదిలాడు రామచంద్రుడు. అతను నాలుగడుగులు వెయ్యగానే రిటైర్డ్ టీచర్ జాన్ ఎదురయ్యాడు.

'ఎనీ ఎం. వో ?'

'లేదు సార్ !'

'ఎనీ లెటర్ !'

'నో సర్ !'

'థాంక్యూ !' అన్నా జాన్‌గారి ముఖం కందగడ్డలా అయింది. 'రామచంద్రుడూ ! నువ్వదృష్టవంతుడివోయ్ ! ఉన్న ఒక్క కూతుర్నీ బామ్మరిది కిచ్చుకున్నావ్. కొడుకులు లేరు. అది మరీ అదృష్టం !'

'సర్ !'

'అవునోయ్ ! నాకు నలుగురు కొడుకులు. ఒకడు డిఫెన్స్‌లో, మరోడు సెక్రటరియేట్‌లో, ఇంకోడు ఏర్‌పోర్స్‌లో, ఆఖరివాడు టెలీ కమ్యూని కేషన్స్‌లో పని చేస్తున్నారు. ఏం లాభం... మొదటి వారం దాటినతర్వాత నేను ఎదురుతెన్నులు చూడాల్సిందే తప్ప పైసా పంపడు ఎవడూ ! థాంక్‌లెస్ పీపుల్ !'

సమాధానం యివ్వకుండా కదిలాడు రామచంద్రుడు. మరో వంద గజాలు నడవగానే 'నమస్కారమండీ !' అంటూ ఎదురయ్యాడు ఓ యువకుడు.

'నమస్తే నమస్తే !'

'ఏమైనా ?'

'ఆc రెండున్నాయి !' భుజానికున్న సంచిలోంచి తీస్తూ అన్నాడు. ఆ యువకుడి ముఖం మాడిపోయింది.

కానీ రామచంద్రుడు యిచ్చినవాటిని చూడగానే అతని ముఖం విప్పారింది. అందులో ఒకటి ఓ వారపత్రిక. అందులో అతని కథ అచ్చయింది. ఇంటిమేషన్ లేకుండానే అచ్చేసుకున్నారు. ఆరేడు నెలల తర్వాత. చాలా సంతోషించాడు కృష్ణమోహన్. మరొకటి ఓ మాసపత్రిక నుంచి కథ అంగీకరించి నట్టు ఉత్తరం. అతని ఆనందానికి హద్దులేదు. అవి రెండూ అతని తొలి విజయ వార్తలు.

'మరొక్కటి !'

'ఇంకానా ?' ఉత్సాహంగా అడిగాడు.

'అవును. అయితే ఇది తిరిగొచ్చిన కథ !' నవ్వుతూ అన్నాడు.

'ఫరవాలేదులెండి ! రాసినవన్నీ అచ్చవుతాయా ! స్పోర్టివ్‌గా తీసుకోవాలి !' నవ్వేడు.

'కృష్ణా ! నువ్వు మన వూరికి పోస్టాఫీసు రావాలనేవాడివి. ఇప్పుడు చూడు. నీ కథ సోమవారం తిరిగొచ్చింది. ఆ ఉత్తరం బుధవారం వచ్చింది. ఈ రోజు ఆ పత్రిక వచ్చింది. నీకు ఉత్సాహంగా ఉండాలని యిలా మార్చి యిచ్చాను. అదే నువ్వనప్పట్టయితే నీకు ఎంత నిరుత్సాహంగా వుండేది ఈ వారారంభం !' నవ్వుతూ అని ముందుకి కదిలేడు రామచంద్రుడు.

'ఈసారి నారం మనియార్డరు!' అనుకున్నాడు కృష్ణ.

మరో వీధికి మళ్లి లక్కడ వుత్తరాలు యిచ్చి తన వూరి దారిపట్టేడు రామచంద్రుడు. ఊరి చివరిగా అతని దారిలో వున్న మరో యింట్లో ఓ ఉత్తరం యిస్తే అతని డ్యూటీ అయినట్టే.

ఆ యిల్లు కరిణీది. అక్కడ ఎప్పుడూ రామ నామం వినిపిస్తూ వుంటుంది. అది ఆ వూరివాళ్లకి

భద్రాద్రి. అతను రామదాసు. అతనిది ఏ వూరో ఎవరికీ తెలియదు. ఎక్కడివాడో తెలియదు. ఉద్యోగం చేశాక రిటైర్ అయి యిక్కడికి వచ్చాడు. ఈ పాతికేళ్ళుగా అతను వూరివారికి భక్తశిరోమణిగా అయ్యేడు. అతనికి భార్యలేదు. ఉన్న ఒక్క కొడుకూ మిలిటరీలో చేరిపోయాడు. నెల నెలా డబ్బు పంపుతూ వుంటాడు. ఏడాదికో, రెండేళ్ళకో వచ్చి వెళుతూ వుంటాడు భార్యా, పిల్లలతో. నెలో రెండు నెలలో వుండి వెళతాడు.

'కరీం భాయ్ !' కేకేశాడు రామచంద్రుడు.

'రామచంద్రా !' గొంతులో తీయదనం వెల్లి విరుస్తూవుండగా బదులు పలుకుతూ బయటికి వచ్చాడు కరీం. తెల్లటి జుబ్బా, కలర్ గళ్ళలుంగీ, తెల్లగా రొమ్ము దాకా వ్యాపించిన గడ్డం, పెరిగిన శిరోజటలు ... పల్లెల్లో బతుకుతున్న ఋషిలా వుంటాడు కరీం.

'మనియార్డరు వచ్చిందా భాయ్ !'

'ఎప్పుడూ డబ్బు ఏంతేనా భాయ్ ! కొడుకు యోగక్షేమాలు తెలుపుతూ వుత్తరం రాశాడా అని అడగవేం ?'

'రామచంద్రా ! డబ్బు కోసం కాదయ్యా ! మనియార్డరయితే త్వరగా సంతకం చేసేస్తే నువ్వు వూరికెళతావుగా ! పాపం నీ భార్య ఎదురు చూస్తూ వుండదూ అందుకని !'

నవ్వేశాడు రామచంద్రుడు. ఉత్తరం అందించాడు. అది చించి 'ఇదేదో ఇంగ్లీషులో ఉత్తరం వుందయ్యోయ్ ! నువ్వే చదివిపెట్టు !' అన్నాడు కరీం.

'నీ కొడుకు గొప్పోడయిపోయాడు. నాయనకి ఇంగ్లీషులో ఉత్తరం రాసేంత పైకిపోయాడు. ఇంకేం ! పెద్ద ఉద్యోగమే అయివుంటుంది. స్వర్గ సుఖాలు అనుభవిస్తూ వుంటాడు !' అని ఉత్తరం చదవడం ప్రారంభించాడు.

'ఇదిగో రామచంద్రా ! ఎప్పుడు చదువుకున్న చదువో—ఒక్కో ముక్కే అర్థం చేసుకుని నిదానంగా చదువు. ఇంకా చీకటి పడలేదులే !' నవ్వుతూనే అన్నాడు కరీం.

నిదానంగా పదం పదం కూర్చుకుంటూ చదవ సాగాడు రామచంద్రుడు. అతనికి ఉత్తరం చదివే కొద్దీ మతిపోతున్నట్టైంది. అప్పుడే చీకటి కమ్మినట్టైంది.

అది డిఫెన్స్‌వాళ్ళు రాసిన ఉత్తరం. డ్యూటీలో వున్న రహీం బోర్డరు రక్షణలో వుండగా, అవతలి సరిహద్దు నుంచి ఎవడో ద్రోహి విసిరిన బాంబు దెబ్బకి బలి అయిపోయాడు రహీం. అతని దేశ సేవని అభినందిస్తూ, అతని త్యాగాన్ని పొగడుతూ, అతడి తండ్రికి పెన్షన్ ఏర్పాట్లు చేస్తూ రాశారు వాళ్ళు.

'ఇతను బతికినన్ని రోజులు యిక బతకడు. డబ్బు ఎలాగూ ప్రభుత్వం పంపుతుంది. ఇప్పుడీ విషయం చెప్పి యితన్నెందుకు బాధపెట్టాలి. ఏకపుత్ర వియోగ వ్యథకెందుకు గురిచెయ్యాలి ? ఒక చిన్న అబద్ధం ఆడి యితన్ని తృప్తి పరుస్తాను!'

'ఏం రామచంద్రా ! ఇంగ్లీషు బొత్తిగా మరిచి పోయావా ఏమిటి ? నాకే యిచ్చెయ్. రేపు వెలుతుర్లో తీరిగ్గా చదువుకుంటాను !' సదా వెలిగే చిరునవ్వుతో అన్నాడు కరీం.

'అహ అదికాదు భాయ్ ! నీ కొడుకు వీరోచిత కృత్యం చేశాడట ! అందుకే అతనికి ప్రమోషన్ యిచ్చారట. జీతం పెరిగింది కాబట్టి యిక నీకు నెల నెలా ఎక్కువ డబ్బు యిస్తాడట !' తడబాటు నణుచుకుని గబగబా అన్నాడు రామచంద్రుడు.

'అహా అలాగా'

'ఆఁ అవును !' లేస్తూ అన్నాడు.

'అరే ! ఉత్తరం నువ్వే తీసికెళుతున్నావేం భాయ్ !'

తడబడ్డాడు రామచంద్రుడు ఏం జవాబు చెప్పాలా అని.

'పోన్లే ! జాబు చదివేశావు కదా ! ఇంకెందుకులే నాకు ! నువ్వే వుంచేసుకో !' మళ్ళీ నవ్వుతూ అన్నాడు.

'బ్రతికించావు !' అనుకుని జేబులో పెట్టుకుని 'పోనీ ! నువ్వే వుంచుకో !' అన్నాడు రామచంద్రుడు సైకిల్ కదిలిస్తూ.

'రాముడు నిన్ను కాపాడుతాడు ! వెళ్లిరా !' అన్నాడు కరీం ఇక ఆ ఉత్తరం సంగతి ప్రస్తావించకుండా.

రామచంద్రుడు సైకిలెక్కాడు.

'రామచంద్రా ! నువ్వెంత మంచివాడివి. నా కొడుకు చనిపోయాడని తెలిస్తే నేనేమయి పోతానో అని భయపడ్డావు. చిన్న అబద్ధం ఆడేశావు. జీవితాంతం ఇక నాతో అబద్ధాలే చెప్పాలి నువ్వు ! అయినా నువ్వెంత గొప్పవాడివి బాబూ ! నిజంగా నువ్వు మనిషివి. నీలాటివాళ్ళు చల్లగా వర్ధిల్లాలి.

నువ్వు చదివేప్పుడే నేనూ ఆ ఉత్తరం అలా అలా చూశాను. అది డిఫెన్సువాళ్ళు రాసే వుత్తరమని చూడగానే గ్రహించుకున్నాను. వాళ్ళెప్పుడు తల్లిదండ్రులకి రాస్తారు ? కొడుకులు వీరస్వర్గం అలంకరించినప్పుడే ! రామచంద్రుడూ ! నా కొడుకు మిలటరీకి వెళ్లినవాడే దేశమాత పుత్రుడయ్యాడు. దేశభక్తుడయ్యాడు.

వాడివి గురించి నేనీనాడు గర్విస్తున్నాను ! అంతేకాదు. వాడెంత గొప్పవాడో నువ్వూ అంతటి గొప్పవాడివే ! నిన్ను అభినందించాలి అందరూ !

రామచంద్రా ! నిన్ను భగవంతుడు చల్లగా చూడాలి ! నువ్వు నిండు నూరేళ్ళూ బ్రతకాలి !'

అస్తమిస్తున్న సూర్యకాంతిలో సైకిలెక్కి వెళుతున్న రామచంద్రుడు ధృవతారలాగా కనిపిస్తూ వుంటే, కరీం శుక్రతారలా వెలిగిపోతున్నాడు. ★

త్వరలో

రాగజ్వాల

సీరియల్ ప్రారంభం !



'ఎర్ర మల్లెలు'లో నవత, మురళీమోహన్

సినిమా విశేషాలు

—జి.వి.జి

వాడని మల్లిలో తాగుబోతుల మహాసభ

సారాకొట్టు... స్వామి కాస్త మందుకొట్టి, డప్పు వాయించసాగాడు. "మందు భక్తులారా! అప్పు చేసైనాసరే – నిప్పులాటి సారా తాగమన్నారు మా గురువుగారు రంగూన్ రామారావుగారు – అఖిల ప్రపంచ తాగుబోతుల మహాసభ జరుగుతున్న సమయంలో..."

అధ్యక్షుడు : మందు రేటు —

స్వామి : తగ్గించాలి.

అధ్య : తాగుబోతుల పరువూ —

స్వామి : కాపాడాలి.

అధ్య : కల్లు పంపులు ప్రతీ ఇంటికీ –

స్వామి : పెట్టించాలి.

అధ్య : సారా అప్పులు —

స్వామి : ఇవ్వాలి.

ఇంతలో ముత్యాలు వచ్చాడు, "య్యోరి నాయాళ్ళారా! తాగుబోతుల పరువు – తాగి తీస్తున్నాడు కదరా?" అంటూ.

స్వామి తూలుతూ, "గుడ్ మార్నింగ్, సర్రూ!" అన్నాడు.

"సందేళ గుడ్ మార్నింగ్ ఏంట్రా తాగుబోతు నా బిడ్డా! తాగి పెద్దమనిషిగా ఎప్పుడు తిరుగుతార్రా?" అంటూ కొట్టులోనికి వెళ్ళిన ముత్యాలు నాలుగు చుక్కలు నోట్లో వేసుకొని తూలుతూ బయటకు రాగానే "గుడ్ మార్నింగ్, సారా!" అన్నాడు.

స్వామి గుడ్లు తేలేస్తూ, "గురుగ్గ్రూ ముత్యాలుగ్గ్రూ! పట్టపగలు కనిపిస్తావుంటే – గుడ్ మార్నింగేమిటండీ తమ పిండాకూడు! గుడ్ నైట్ సెప్పాలి! అరగళాసుడు సారాయిలో అరడుగుళ నిజం వుంది గురుగ్గ్రూ!" అన్నాడు.

ముత్యాలు కళ్ళు నులుముకుంటూ, "కళ్ళు తెరిపించావురా మై డియర్ గురూగారూ! అప్పలమ్మ సారాయికి కొప్పులమ్మ పాట యింటే, కోటప్ప కొండ కనిపిస్తాది," అంటూ తందనాలాడసాగాడు.

విమలాదేవి స్క్రీన్‌ప్లే రాసి సమర్పించే ఎ. వి. ఎం. మురుగన్‌వారి "వాడని మల్లి" చిత్రానికి సత్యం సంగీతంలో వేటూరి గీతాలు రాశారు. టి. ఎస్. రామారావు సహకార దర్శకుడు. ఎ. వి. ఎం. మురుగన్ దర్శక నిర్మాత.

ఎ. ఎస్. ఆర్., దాసరి "పాదాభివందనం"

"సంగీత" అనంతరం జి. కామరాజు సమర్పించే ఉమా ఫిలిమ్స్ కంబైన్స్ "పాదాభివందనం" చిత్రానికి హరగోపాల్ నిర్మాత.

నంగునూరు శ్రీనివాసరావు సమర్పించే లక్ష్మీ ఫిలిమ్స్ కంబైన్స్ "రావోయి బంగారు మావ" చిత్రానికి ఎస్. ఆర్. అనూరాధాదేవి నిర్మాత.



'గడసరి అత్త సొగసరి కోడలు'లో ఒక దృశ్యం

రామాపురంలో సీత

"ఏప్రిల్ 9న చిత్తూరులో షూటింగ్ ప్రారంభమై, పూర్తి ఔట్‌డోర్‌లో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది," అన్నారు రామకృష్ణ. ఈయనతోపాటు ఆర్.కె. మూవీస్ "రామాపురంలో సీత" చిత్రంలో సుజాత, చంద్రమోహన్, సాక్షి రంగారావు, పి. ఎల్. నారాయణ, భీమరాజు, చిట్టిబాబు, పుష్పకుమారి, రమాప్రభ, మమత పాత్రధారులు. జె. వి. రాఘవులు స్వరకల్పనలో ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, ధవళ సత్యం గీతాలు రాశారు. ఉదయరాజ్ ఛాయ, రాజు కూర్పు, వెంకట్రాజు – గోపి సహకార దర్శకత్వం, శ్రీనివాస్‌కుమార్ ప్రొడక్షన్, రమణ నిర్వహణలో జి. గణేశన్, జి. శ్రీనివాస్ నిర్మాతలు. ధవళ సత్యం స్క్రీన్‌ప్లే, మాటలు రాసి, దర్శకత్వం నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 1న తొలిగీతం రికార్డయింది.

అగ్ని జ్వాల

"మే 1 నుంచి కేరళలో షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు బాబూరావు. ఈయన జి. వి. కె. ప్రొడక్షన్స్ పతాకంలో నిర్మించే పై చిత్రానికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. కృష్ణ, జయప్రద, చిరంజీవి, సత్యనారాయణ, జగ్గయ్య, గిరిబాబు, జయంతి ముఖ్య భూమికలు పోషిస్తారు. ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. జె. వి. రాఘవులు, లక్ష్మణ్ గోరే సంగీతం, ఛాయ నిర్వహిస్తారు.

'అద్దాల మేడ'లో అంబిక



త్రి ధవం

ఎమ్వీయల్ సారథ్యంలో ఆలపర్తి వెంకట బసవయ్య నిర్మించే బసవేశ్వర పిక్చర్స్‌వారి పై చిత్రంలో కొందరు కొత్త నటీనటులను, చొక్కాపు వెంకటరమణ అనే కొత్త గీత రచయితను, కొడాలి వెంకటేశ్వరరావు అనే నూతన గాయకుడ్ని పరిచయం చేస్తారు. పూనా ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో స్క్రీన్‌ప్లే, దర్శకత్వ శాఖలో డిప్లొమా పొందిన దువ్వూరి అనంత పద్మనాభమూర్తి ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తారు. మే 1 నుంచి జూన్ 15 వరకు కోలవెన్ను (కృష్ణాజిల్లా), రేపల్లె (గుంటూరు జిల్లా) ప్రాంతాల్లో గ్రామీణ వాతావరణంలో చిత్రీకరణ జరుగుతుంది. ఎమ్వీయల్ సంభాషణలు కర్త. పెండ్యాల స్వరకల్పనలో కోపల్లె శివరాం, ఎమ్వీయల్, చొక్కాపు వెంకటరమణ గీతాలు రాస్తున్నారు.

'త్యాగయ్య' లో ఒక సన్నివేశం





'పూరికి యిచ్చిన మాట'లో సుధాకర్, మాధవి, కాంతారావు

సినిమా

"ఊఁ! ఏమిటే, పెళ్ళా? మనిళ్ళల్లోనా? అర్థరాత్రి సూరీడు పొడవడమూ, మనిళ్ళల్లో పెళ్ళిళ్ళు జరగడమూ ఒకటేనే! మనం పుట్టింది పెళ్ళిళ్ళు చేసుకోటానికి కాదు. దగ్గరుండి పెళ్ళిళ్ళు చేయించడానికి. అందులోనూ జమీందార్‌గారితో సంబంధం అంటే–కత్తులమీద నడవడం లాంటిదే! ఇంకెప్పుడూ చినబాబుని కలుసుకోడానికి ప్రయత్నించకు. వెళ్లు లోపలికి. ఊఁ!" అని గర్జించింది సభారంజని.

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో డి. రామానాయుడు నిర్మిస్తున్న చిత్రం సురేష్ ప్రొడక్షన్స్ "ప్రేమ మందిరం."

ప్రేమ మందిరంలో రంజని చతుష్టయం

రాజశేఖరాన్ని (ఎ. ఎన్. ఆర్.) కలవటానికి మధుర రంజని (జయప్రద) వెళ్లిందని తెలిసి, సభారంజని (రాజసులోచన), ఆంగ్ల రంజని (సూర్యకాంతం), రాజరంజని (నిర్మల) అందరూ ఆగ్రహంతో మధుర కోసం ఎదురుచూస్తుండగా కాస్సేపటికి ఆమె రానే వచ్చింది.

సభా : "మధురా, ఎక్కడికి వెళ్లావే?"

ఆంగ్ల : "అలా స్టాచ్యూలాగా నిలబడతావేం? సమాధానం చెప్పు!"

రాజ : "చినబాబుగార్ని కలిసి వస్తున్నావా?"

సభా : "మాట్లాడవేమే? వాళ్ళకీ, మనకీ పొత్తుకుదరదు. వాళ్ళతో చనువు పెంచుకోవద్దు అని చెప్పానా – లేదా?"

పుటుక్కున "ఆయన నన్ను పెళ్ళి చేసుకుంటానన్నారు," అంది మధుర.

దాంతో మిగతా ముగ్గురు రంజనుల ముఖాలు పాలిపోయాయి.

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో రెండు చిత్రాలు

జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించే విష్ణుప్రియా ప్రొడక్షన్స్ "కోరుకున్న మొగుడు" చిత్రంలో శోభన్‌బాబు, శారద, గీత, నూతన్‌ప్రసాద్, రమాప్రభ నటవర్గం.

శోభన్‌బాబు, శారద నాయకా నాయికులుగా ఎం. శ్యామలారెడ్డి నిర్మించే సుమన్ క్రియేషన్స్ తొలి చిత్రానికి చక్రవర్తి సంగీత దర్శకుడు.

పై రెండు చిత్రాలకూ గొల్లపూడి కథ, మాటలు రాశారు.



'సప్తపది'లో సబిత



'రాశికాసుల రంగమ్మ'లో జయమాలిని

కె. ఎస్ ఆర్. దాస్

"పాటలన్నీ ఏప్రిల్ 24 లోగా రికార్డు చేస్తాం. ఏప్రిల్ 26 నుంచి 30 వరకు, మే 24 నుంచి 30 వరకు, జూన్ 18 నుంచి జూలై 6 వరకు జరిగే మూడు షెడ్యూల్స్‌తో పూర్తవుతుంది," అన్నారు నిర్మాత శ్రీకాంత్ నహతా. సుందర్‌లాల్ నహతా సమర్పించే శ్రీకాంత్ పిక్చర్స్ "గిరిజా కల్యాణం" చిత్రానికి యద్దనపూడి సులోచనారాణి కథ, డి వి. నరసరాజు సంభాషణలు రాశారు. శోభన్‌బాబు, జయప్రద, సత్యనారాయణ వగైరా తారాగణం. సత్యం, ఎస్. వి. శ్రీకాంత్, డి. వెంకటరత్నం, బి. ఎల్. వి. ప్రసాద్, మోహన్‌తిలక్, ఎన్. మణి, ఎస్. ఆర్.కె. మూర్తి తెరవెనుక కృషి చేస్తారు.

కొమ్మినేని

"కర్మయోగి" హిందీ హిట్ చిత్రం ఆధారంగా వై. వి. రావ్ నిర్మించే రవిచిత్ర ఫిలిమ్స్ 12వ చిత్రంలో కృష్ణంరాజు, చిరంజీవి, శారద, జయసుధ ఆదిగాగల వారుంటారు. సత్యం సంగీత దర్శకుడు.


పట్టణం వచ్చిన పతివ్రతలు

"ఒకే షెడ్యూల్‌లో మే 15 నుంచి జూన్ 15లోగా పూర్తిచేస్తాం," అన్నారు విజయబాపినీడు. ఈయన నేతృత్వంలో "రుద్రతాండవం" తర్వాత మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "పట్టణం వచ్చిన పతివ్రతలు" చిత్రంలో మురళీమోహన్ సరసన వనిత అనే కొత్త నటి నాయిక. శ్యామ్ సంగీతం, గోపాలరెడ్డి ఛాయ, కె. సత్యం కూర్పుతో జి. రామమోహనరావు దర్శకుడు.

'జేగంటలు'లో ఒక సన్నివేశం



'గువ్వల జంట'లో ఒక సన్నివేశం





'మాయింటి ప్రేమాయణం'లో ప్రసాద్‌బాబు, జ్యోతి

అద్దాల మేడలో అందాల జంట

రహస్యంగా రాత్రిళ్ళు మాత్రమే కలుసుకుంటున్న మురళీమోహన్, గీత — డైరెక్టర్ రావు కంటబడ్డారు. తప్పని మందలించాడు రావు.

''మేమెప్పుడో రిజిస్టర్ మేరేజ్ చేసుకున్నాం,'' చెప్పాడు మురళీమోహన్.

''పెళ్ళి చేసుకొని, దొంగచాటుగా కలుసుకోవాల్సిన అగత్యమేమొచ్చిందయ్యా? పెళ్ళాం బిడ్డలతో కాపురం చేస్తూ — మరొకదాన్ని ఉంచుకున్నవాడో, [illegible], పెట్టుకున్నవాడో ఎవడో దాచుకో[illegible]పడాలి. భయపడాలి. నువ్వు సినిమావాడివై — మరో తారను పెళ్ళి చేసుకొని ధైర్యంగా, ఆదర్శంగా లోకానికి చెప్పాలిగాని —'' అన్నాడు డైరెక్టర్ రావు.

''మా ఇద్దరికీ పెళ్ళయిందని తెలిస్తే, మమ్మల్ని ఇంకెవరూ సినిమాల్లో బుక్ చెయ్యరేమోనని ఎవ్వరికీ చెప్పలేదు,'' అన్నాడు మురళీమోహన్.

''నో...నిన్ను బుక్ చేసేవాళ్ళకు నీ పెళ్ళితోటి, నీ ప్రేమతోటి సంబంధంలేదు, మోహన్! ఈరోజు మార్కెట్టుకు కావల్సింది డిమాండ్. ఈ డిమాండ్‌కు కావల్సింది పాపులారిటీ. నీ పాపులారిటీకి కావాల్సింది నీ బిహేవియర్, నీ సిన్సియారిటీ, ఎన్‌థూసియాసమ్, ఎఫర్ట్ అండ్ టేలెంట్. ఆల్ దిస్ విల్ లీడ్ యు టు సక్సస్!'' అంటూ మురళీమోహన్ భుజం తట్టాడు డైరెక్టర్ రావు.

దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో అంజనీకుమార్ నిర్మించే ''అద్దాల మేడ'' చిత్రానికి ఎ. పి. రంగారావు, రాజన్ - నాగేంద్ర, కె. ఎస్. మణి, భాస్కరరాజా, జి. జి. కృష్ణారావు, సి. వి. రమణబాబు, గమిడి కనకేశ్వరరావు తెరవెనుక కృషి చేస్తున్నారు.

యువరాజు


''ఏప్రిల్ 16 నుంచి రెగులర్‌గా షూటింగ్ ఉంటుంది,'' అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో ఎ. ఎన్. ఆర్. హీరోగా కొడాలి బోసుబాబు నిర్మించే వీరరాణి ఎంటర్‌ప్రైసెస్ ''యువరాజు''లో జయసుధ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, నిర్మల, రమాప్రభ పాత్రధారులు. సెల్వరాజ్ ఛాయాగ్రాహకుడు. వేటూరి, సి. నారాయణరెడ్డి, రాజశ్రీ, దాసరి గీతాలకు చక్రవర్తి బాణీలు కూర్చారు.

తెలుగులో ఆఖ్రీకత్

''ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో షూటింగ్ మొదలవుతుంది,'' అన్నారు ఎస్. గోపాలకృష్ణ. ఈయన దర్శకత్వంలో కె. వి. నారాయణ నిర్మించే అమర్ ఆర్ట్ ఇంటర్నేషనల్‌వారి తొలి చిత్రానికి హిందీ ''ఆఖ్రీకత్'' ఆధారం. చెరువు ఆంజనేయ శాస్త్రి సంభాషణలకర్త.

'హరిశ్చంద్రుడు'లో ప్రభాకరరెడ్డి




కాలం కాటేసిన స్త్రీకి క్రాంతి చిత్రం
శ్రీ క్రాంతి చిత్ర
న్యాయం కావాలి
ఈస్ట్మన్ కలర్
నిర్మాత. క్రాంతికుమార్
దర్శకత్వం. ఎ.కోదండరామిరెడ్డి
సంగీతం చక్రవర్తి
సాయికృష్ణ
వి.యం.సి
ఎస్.ఎస్.ఎ.పి
THARAKAPRABHU ADS

సీతాదేవిలో పైవాడికి పైవాడు

అదొక పెద్ద ఆఫీసు... ఎ. సి. గదిలో ఆఫీసరు ఇంటర్వ్యూ చేయడానికి దర్జాగా కూర్చొనుండగా ప్రభాకరం (చిరంజీవి) లోపలికి వచ్చాడు. "గుడ్ మార్నింగ్, సార్! నేను బి. ఎ. ఫస్టుక్లాస్‌లో పాసయ్యాను. టైపు, షార్ట్‌హాండ్, హైయ్యర్ కూడా పాసయ్యా... సార్! నేను చాలా బీదవాడ్ని."

"ఈ దేశంలో నూటికి తొంభైమంది అంతే," అన్నాడా ఆఫీసర్ నిర్లక్ష్యంగా.

"మా కుటుంబంలో సంపాదించేవాడ్ని నేనొక్కడ్నే పైగా, పెళ్ళి కావల్సిన చెల్లెలు కూడా ఉంది."

"బంగారం గుడ్లు పెట్టే బాతులాంటి ఈ ఉద్యోగాన్ని అప్పనంగా ఎవరన్నా ఇస్తారయ్యా?



'తల్లి గోదావరి'లో అనుపమ, చంద్రమోహన్

దేముడయిన – ఫలం పుష్పం తోయం ఏదో లేనిదే కరుణించడు. కాలేజీల్లో సీటుకి, ఓటుకి, ఆఖరికి స్మశానంలో చోటుకి కూడా ఒక రేటు ఉందయ్యా. పాడి ఆవులాంటి ఉద్యోగం ఊరికే వస్తుందా? ఆవుకైనా గడ్డి వేస్తేనే పాలు ఇస్తుంది."

"అది పశువు కాబట్టి గడ్డి వేస్తాం. కాని, మనిషికి ఏం వేస్తాం?"

"పశువుకి గడ్డి వేస్తాం. మనిషికి డబ్బులు ఇవ్వాలి. చూడు, మిస్టర్! నాకు నిజంగా నీకు సాయం చేద్దామని ఉంది. కాని, ఇది నా ఒక్కడి చేతిలో లేదు. నేను నా పైవాడ్ని చూడాలి. ఆయన తన పైవాడ్ని చూడాలి. ఆ పైవాడ్ని ఆయన చూడాలి," అంటూ దేముడి పటం చూపించాడు ఆఫీసరు.

ప్రభాకరానికి ఒళ్ళు మండింది. "అందరికంటే ఆ పైవాడ్ని మీరు ఎప్పుడు చూస్తారు, సార్? అవును, సార్? మీలాంటివాళ్ళు చస్తేగాని ఈ దేశం బాగుపడదు," అంటూ చివాలున బయటకు నడిచాడు.

ఈరంకి శర్మ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. రామన్ నిర్మించే భూమి చిత్రవారి "సీతాదేవి" చిత్రంలో సుజాత, సత్యేంద్రకుమార్, హరిబాబు, పి. ఎల్., రాళ్ళపల్లి, జానకి, రజని, జయశ్రీ పాత్రధారులు.

మా ఇంటి ప్రేమాయణం

"యర్రంశెట్టి శాయి నవల 'ప్రేమకు ఫుల్‌స్టాప్ ఉందా?' ఆధారంగా ఆయనే సంభాషణలు రాసిన సంపూర్ణ హాస్యరస ప్రధాన చిత్రం," అన్నారు ఆలూరి రవి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో శ్రీమతి కె. చంద్రమణి నిర్మించే చంద్రమణి ప్రొడక్షన్స్ "మా ఇంటి ప్రేమాయణం"లో చంద్రమోహన్, నూతన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, శరత్‌బాబు, గోకిన రామారావు, హరిబాబు, సారథి, సులక్షణ, జ్యోతి, రమాప్రభ, కల్పనారాయ్, జయవాణి, నూతన నటి అన్నపూర్ణ, ఒక కీలక పాత్రలో చిరంజీవి నటిస్తున్నారు. జె.వి. రాఘవులు, వి. ఎస్. ఆర్. కృష్ణారావు, ఆరుద్ర, గోపి, జాలాది, నాయని మహేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పి. సూర్యనారాయణ, బి. త్రివేది తెరవెనుక కృషి చేస్తున్నారు.

'ఆశా'కి తాతినేని తెనుగు

ఎన్. టి. ఆర్‌తో ఏప్రిల్ 3న హైదరాబాద్‌లో నిర్మాత నందమూరి హరికృష్ణ ప్రారంభించిన రామకృష్ణా సినీ స్టూడియోస్ చిత్రానికి "ఆశా" అనే హిందీ హిట్ చిత్రం ఆధారం. జయసుధ, శ్రీదేవి నాయికలు. చక్రవర్తి సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయ, భాస్కరరాజు శిల్పం, రవి కూర్పుతో జూన్‌కు పూర్తవుతుంది.

తాతినేని "ఇల్లాలు" అనంతరం శోభన్‌బాబు హీరోగా ఎ. పూర్ణచంద్రరావు సమర్పించే బాబా ఆర్ట్స్ ద్వితీయ చిత్రానికి జి. బాబు నిర్మాత.

దాసరి రచన, దుర్గా దర్శకత్వం

ఎస్. సాంబశివరావు నిర్మించే శ్రీ నవజ్యోతి పిక్చర్స్ చిత్రం తొలి షెడ్యూల్ ఏప్రిల్ 1 నుంచి 10 వరకు జరిగింది. దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాశారు. మోహన్‌బాబు, అంబిక, సుమలత, ప్రసాద్‌బాబు, ఈశ్వరరావు, అత్తిలిలక్ష్మి, శ్రీగీత నటిస్తున్నారు. చక్రవర్తి, భాస్కరరాజు, బాలు, కె. సి. దొరై, వెంకటేశ్వరరావు ప్రభృతి సాంకేతిక వర్గం.

జయసుధ, మురళీమోహన్, మోహన్‌బాబులతో వై. శ్రీనాథ్ నిర్మించే సత్యనారాయణ పిక్చర్స్



'రామదండు'లో సరిత, మురళీమోహన

"సరిత" చిత్రానికి దాసరి స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసి, పర్యవేక్షణ జరుపుతారు.

నటుడు, కథకుడు డాక్టర్ ప్రభాకరరెడ్డి సమర్పణలో రెండు చిత్రాలు

రంగనాథ్, మోహన్‌బాబు, రాజా, అల్లు రామలింగయ్య, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, జయసుధ, కవిత, ఎస్. వరలక్ష్మి ముఖ్య భూమికలు నిర్వహించే శ్రీ విఘ్నేశ్వరా ఆర్ట్ పిక్చర్స్ చిత్రం షూటింగ్ ఏప్రిల్‌లో ప్రారంభమై, జూన్‌కు పూర్తవుతుంది. మద్దిపట్ల సూరి మాటలు, సత్యం సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, టి. లక్ష్మీసుందరరావు నిర్వహణలో వై. విజయేంద్రరెడ్డి నిర్మాత. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : బి. భాస్కరరావు.

శోభన్‌బాబు హీరోగా గుప్తా నిర్మించే కవితా ఫిలిమ్స్ చిత్రానికి దీపక్ దర్శకుడు. ★


తప్పక చూడండి!
హాసన్ బ్రదర్స్
అమావాస్య చంద్రుడు
కలర్
దర్శకత్వం
సింగీతం శ్రీనివాసరావు
సంగీతం
ఇళయరాజా
నైజాం: శ్రీ తారకరామ సీడెడ్: నవయుగ పిక్చర్స్
THARAKA PRABHU ADS.



'జతగాడు'లో కృష్ణ, సంగీత

నెక్లెసు తగవు—పట్టుచీరె తీర్పు

[14వ పేజీ తరువాయి]

లోనికెళ్తున్న మేస్టారి భార్యనే చూస్తూ నవ్వుతో మెలికలు తిరిగిపోయాడు — రవిబాబు.

"చిన్నమేస్టారి సున్నివుండలు మూలంగానే నాకీ ఉద్యోగం వచ్చింది మేస్టారూ."

"అదేమిటి రవీ ?"

"చెప్తాను మేస్టారూ, అంతా చెప్తాను."

మేస్టారి భార్య ఆప్యాయంగా నోటి కందించిన సున్నివుండను నములుతూ చెప్పసాగాడు—రవిబాబు.

"నేను గోల్డెను బ్యాంకులో ఇంటర్వ్యూకెళ్ళాను గదా — అక్కడేమైందనుకున్నారు..."

*   *   *

"ఓ, అయితే మీరు సిరిపురం స్కూల్లో చదివారన్నమాట" మేనేజరు ప్రశ్న. ఇంటరువ్యూ బోర్డులో ఆయనొక్కరే మెంబరు.

"యస్ సార్ !" రవిబాబు జవాబు.

"అయితే ఆ స్కూల్లో మూర్తి మేస్టారు మీకు తెలిసేవుండాలే ?"

రవిబాబు మౌనం !

"ఏం... మూర్తి మేస్టారు తెలియదా ?"

"వారు తెలియకుండా ఎట్లా ఉంటుంది సార్" రవిబాబు ముక్తసరి సమాధానం.

"మరి ఆ మాట చెప్పటానికేమిటి ?" మేనేజరు అనుమానం.

"మీకు తెలుసా మూర్తి మేస్టారు ?" రవి ఎదురు ప్రశ్న.

"నాకా ? బలేవాడివే. నాకు తెలియకేం !"

"మరింకేం ?" మరీ ముక్తసరి సమాధానం.

ఏదో అర్థమైనట్లున్నది మేనేజరు శశాంకకు.

"ఓ...ఓ.... అదా... వెరీగుడ్...వెరీగుడ్..." సంతోష సాగర తరంగాలపై తేలిపోయాడు శశాంక. "గుడ్. మీరలా కూర్చోండి. ఆర్డరు తీసుకు వెళ్దురుగాని."

*   *   *

మరో సున్నివుండ నోటనుంచుతూచెప్పాడురవి.

"మేనేజరుగారామాట అనంగానే నా గుండె ఎగిరివచ్చి మీ కాళ్ళదగ్గర పడింది మేస్టారూ. ఆర్డరు తీసుకొని వస్తుంటే మేనేజరు ఏమడిగారో తెలుసా ? మా చిన్నమేస్టారు బాగున్నారా — అని అడిగారు మేస్టారూ ! బాగున్నారని అంటే, చేతో సున్నివుండలు సంజ్ఞ చేస్తూ బాగా తినిపిస్తున్నారా — అని నవ్వారు. దాంతో నాకు అర్థమైపోయింది. ఆ మేనేజరుగారు కూడ చిన్నమేస్టారి సున్నివుండలు తిని పెరిగినవారేనని. మరిప్పుడు చెప్పండి — ఈ సున్నివుండలవల్ల నాకు ఉద్యోగం వచ్చిందా, లేదా ?"

మేస్టారి భార్య చేతో పట్టుకున్న మరో సున్నివుండను తన నోటికి అందించుకున్నాడు రవిబాబు.

"ఇంతకీ ఎవరా మేనేజరు ?" మేస్టారి ప్రశ్న.

"వారి పేరు శశాంకగారు మేస్టారూ."

"ఓరి నీ అసాధ్యం దొంగల తోలా, ఏదీ మన శశాంకా ? నేనిప్పుడు వెళ్తున్నది అతనికోసమే. అవునూ అతనుండేది వరంగల్లులో కదా. గుంటూరెప్పుడొచ్చాడు ?"

"ఏమో మేస్టారూ, ఎప్పుడొచ్చారో ?... అరే, అదేమిటి శశాంకగారే వచ్చేస్తున్నారే" సంభ్రమంలో పడిపోయాడు రవిబాబు.

*   *   *

వచ్చిన శశాంక స్ఫురద్రూపి. చిన్నారి. వస్తూనే "హలో రవీ, మీరిక్కడే ఉన్నారే. ఉంటారనే అనుకున్నానులెండి" అంటూ మేస్టారి ప్రక్కన చేరి "చిన్నమేస్టారూ" అంటూ లేగదూడలా ఆమెను పలకరించాడు.


"అవునోయి, నువ్వు వరంగల్లులోకదా ఉండేది. గుంటూరెప్పుడొచ్చావు ?" మేస్టారి ప్రశ్న.


"మొన్ననే వచ్చి ఛార్జి తీసుకున్నాను మేస్టారూ. మేనేజరుగానే అయినా కాస్తంత ప్రమోషన్‌లెండి. రాంగానే ఇంటరువ్యూలు."

"అవును శశీ, రవిని చూడంగానే ఉద్యోగం యిచ్చేశావుట ?"

"చూడంగనే యివ్వలేదు మేస్టారూ,


కె.బాలచందర్
మురళీమోహన్ సమర్పించు
రామదండు
APK 9590
LAKSHMI PUBS.
లక్ష్మీ ఫిలింస్


పలకరించే పశువులు, పులకరించే పొలాలు
నా ఆరవ ప్రాణం జేజే ని వదిలి నే రాలేను.
THARAKAPRABHU ADS
పల్లెస్వర్గం
కలర్
దర్శకత్వం:
నిర్మాతలు.



ప్రొ. ఎన్. వేణుగోపాలరావు [ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్] తాము వ్రాసిన "డైనమిక్స్ ఆఫ్ క్రయిమ్స్" అనే గ్రంథం తొలి ప్రతిని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఇటీవల సమర్పిస్తున్న దృశ్యం

మా మేస్టారి శిష్యుడవునో కాదో తెలసుకునే యిచ్చాను. మూర్తి మేస్టారు తెలుసా అంటే, వారు మీకూ తెలుసుగా అని సమాధానమిచ్చారు రవిబాబు. దాంతో అర్థమైపోయింది. వాళ్ళ పేరు వీళ్ళ పేరు చెప్పకొని ప్రయోజనాలు పొందరాదని మీరు నూరిపోసే పాఠం రవిబాబు బాగానే నేర్చుకున్నారని" ఆప్యాయంగ రవి చేతిని అందుకున్నాడు, శశాంక.

"అది సరేరా అబ్బాయి. ఇప్పుడేమిటలా అనుకోకుండా ఊడిపడ్డావు?" మేస్టారి భార్యకు అందరిని 'ఒరేయి' అనటమే అలవాటు.

"ఏముంది చిన్నమేస్టారూ, మన రవిబాబును చూడంగానే మీ సున్నివుండలు గుర్తుకొచ్చినై. రెండు తినిపోదామని వచ్చాను. మీరేమో అన్ని రవిబాబుకే పెట్టేస్తున్నట్లున్నారు" గారాబం నెరిపాడు – శశాంక.

"ఓరి నీ అసాధ్యం దొంగల తోలా – మీ చిన్న మేస్టారి సున్నివుండలు అక్షయం కదా – అవి అన్నీ ఒకరికే పెట్టేయటమేమిటి?" శశాంక వీపు నిమురుతూ మేల మాడారు మూర్తి మేస్టారు.

"అయితే యిట్లా ఎల్లకాలం చిన్నమేస్టారి సున్నివుండలు తినటమేనా – కాస్త అమ్మాయిచేత నాకు, మేస్టారికి నాలుగు లడ్డూలు చేయించిపెట్టట మేమైనా ఉందా? అయినా అమ్మాయిని తీసుకొని రాకుండా నువ్వొక్కడివే వచ్చావేమిటి?" సున్నివుండలు అందిస్తూనే సూత్రధారిణి పాత్ర నిర్వహించింది – మేస్టారి భార్య.

"చిన్న మేస్టారూ" ఆనందంగా ఉన్న శశాంక ముఖం వన్నె తగ్గింది. అది గమనించనట్టే మాట్లాడింది, సూత్రధారిణి.

"అవునా శశీ. అసలిప్పుడు మేస్టారు మీ యింటికే బయలుదేరారు – మీ కాపురం ఎట్లా ఉందో చూసొస్తానని. తీరా బయలుదేరుతూ, బహుమానం అంటూ, నా మడికూడ తగలేసేశారు. అది సరేగాని శశీ... నువుకూడ ఈ బహుమానాలూ అవీ అంటూ అమ్మాయిని అల్లరి పెడుతున్నావా –

నెక్లెసు తగవు—పట్టుచీరె తీర్పు

మీ మేస్టారికిమల్లే. అసలే అమ్మాయి బెదురుమనిషి కూడ" నాందీ ప్రస్తావన పలికింది.

"బెదురు మనిషేం కాదు చిన్నమేస్టారూ. పెద్ద బిజినెసు మనిషే. నాకే వ్యాపారపు పాఠాలు చెప్పటం ప్రారంభించింది. వాళ్ళ నాన్నగారి ఆర్థిక పురాణమంతా నాకు అందజేయాలని చూసింది. మా మేస్టారి చలవవల్ల నేను భ్రష్టుడ్ని కాలేదు" కుంకుమ పువ్వును ఎలిపినట్లయింది – శశాంక ముఖం.

నటన ఇక సాధ్యం కాదనిపించినట్లున్నది – సూత్రధారిణికి. అంతలో గంభీరమైంది, మేస్టారి భార్య.

"అదంతా విన్నాం శశీ. అమ్మాయి పుట్టింటి కెళ్ళిందిటగా. అది తెలిసే మీ మేస్టారు నీ దగ్గరకు బయలుదేరారు."

"అవునా మేస్టారూ" అన్నట్లుగా మేస్టారివంక చూశాడు. శశాంక కృతజ్ఞతతో అతని గుండె పూరింపబడినట్లయింది.

"ఇంకా మీకీ వయసులో ఈ ప్రయాణాలు, గొడవలు ఎందుకు మేస్టారూ?" ఆప్యాయంగా వారి చేతులు పట్టుకున్నాడు శశాంక.

"సరేలే, ఆయనకసలు ఇంట్లో ఉంటే క్షణం తోస్తుందా? మా శశాంక ఎట్లా ఉన్నాడో? మన రమకి మొగపిల్లవాడే పుట్టాడేవ్. ఆ అల్లరి గోపీ వెధవ యిప్పుడెంత బుద్ధిమంతుడయ్యాడనుకున్నావు! ఇట్లా రోజుకో కబురుతో నా ప్రాణం తీసేస్తుంటారు. అంచేత ఆయన వెళ్తానంటే చాలు, నేనూ ఊళ్ళకు పంపించేస్తున్నాను - కండువా చేతికిచ్చి" మేస్టారి భార్య సంబరాలు త్రవ్విపోసింది.

"మీరలా అంటారుగాని చిన్న మేస్టారూ, మీకు మాత్రం మా అందరి విషయాలూ తెలుసుకోవాలని ఉండదూ. కండువాతోపాటు ఇన్ని సున్నివుండలు కూడ యిచ్చిపంపుతుంటారు. అవునా?" శశాంక ముఖం మబ్బులీడింది.

"నిజం చెప్పావోయి శశీ. మీ చిన్నమేస్టారు నన్ను బొత్తిగా పోస్టు బంట్రోతులా వాడుకుంటున్నదనుకో."

"అక్కడి కంతా నా అజమాయిషీలో ఉన్నట్లు."

శశాంక ముఖం తేటనైంది – ఈ పుణ్య దంపతులు ప్రేమానురాగాల కబుర్లు వినటంతో.

"సర్లే ... ఈ కబుర్లేనా ... పిల్లలకేమన్నా నాలుగు మెతుకులు పడేస్తావా? లేక గోలీకాయంత సున్నివుండలతోనే వాళ్ళ కడుపులు నిండిపోయినై అనుకుంటున్నావా?"

నవ్వులతో వాతావరణం తేలికైపోయింది.

* * *

భోజనం చేసి, మంచంమీద నడుం వాల్చిన శశాంకకు మేస్టారి భార్య మాటలే మనసులో మెదలినై. సరోజ పుట్టింటికెళ్ళిన విషయం తెలిసి తనకోసం మేస్టారు బయల్దేరారా? అంటే, సరోజను తీసుకురమ్మని ఆదేశిస్తారా? అంటే జరిగిదంతా మేస్టారికి పూర్తిగా తెలియదన్నమాట. వెధవ రాళ్ళనెక్లెసు కోసం తన పరువుకు, మేస్టారి శిక్షణకూ అగౌరవం కలిగించిన సరోజను వారు క్షమించగలరా?

* * *

ఆ రోజు ...

బ్యాంకు నుంచి యింటికెళ్ళేసరికి సరోజ మెళ్ళో తళుక్కున మెరిసింది – రాళ్ళనెక్లెసు. వాళ్ళ నాన్న వచ్చి వెళ్ళారుగదా—యిచ్చి వెళ్ళారేమో అనుకున్నాడు శశాంక. తీరాచూస్తే వాళ్ళనాన్న "ఇప్పించి" వెళ్ళారుట.

సరోజ నాన్నగారు ఆ రోజసలు బ్యాంకుకే వచ్చారు—మరో నలుగుర్ని వెంటేసుకొని.

తనను చూడవచ్చారని, అల్లుడ్ని తమ స్నేహితులకు పరిచయం చేయవచ్చారని, వారిని సాదరంగా రిసీవు చేసుకున్నాడు—శశాంక.

తీరా ఆయన వచ్చింది – తనచేత తప్పుడు పనులు చేయించటానికి.

"ఈయన మా వూరి పేద జనోద్ధరణ సంఘం ప్రెసిడెంటు. బర్రెలు, గేదెలు అంటూ బ్యాంకులో అప్పులు యిస్తున్నారుగా. ఓ వంద అప్లికేషన్లు తెచ్చారు. తలా రెండువేలు రుణాలిస్తే, అహ ... మన వాడేగా. మన సంగతి మరిచిపోడులే" అదోరకంగా నవ్వారు, మామగారు.

శశాంకకు ఆ నవ్వులో ఏదో కల్తీ కన్పించింది.


అప్లికేషన్లు యిచ్చి వెళ్తే, బ్యాంకు వాళ్ళొచ్చి, గేదెలు అవీ కొనే యివ్వగలరన్నాడు శశాంక.

"మళ్ళీ కొనటాలు అమ్మటాలూ ఎందుకు సార్. ఏకంగా క్యాష్ యిచ్చేస్తే, తమ వాటా తమకు ... " ఈ మాటన్నది ఆ సంఘం ప్రెసిడెంటు.

శశాంకకు తల తిరిగిపోయింది.

పరమ పవిత్రమైన మూర్తిమేస్టారి శిక్షణలో పెరిగినవాడు తాను. ఇంతటి అసహ్యకరమైన మనుష్యులే అతనికింత వరకు తటస్థపడలేదు.

మూర్తిమేస్టారు ఎప్పుడూ చెప్తుండేవారు! "ఒరేయ్ అబ్బాయిలూ, రేపటి జీవితంలో మీరంతా గొప్పవాళ్ళవుతారు. కాని ఎప్పుడన్నా ఎక్కడన్నా తప్పుడుపని చేశారో, నేనే లోకంలో ఉన్నా, మీ



కాల్షియంలోపించిన ఎముకలు బలహీనంగా ఉంటాయి.
సులభంగా దెబ్బ తింటాయి.
కాల్షియం-శాండోజ్
ఎముకల నిర్మాణాన్ని బలపరుస్తుంది
ఎముకలు కంటికి కనిపించవు. అయినా అవి మీ పిల్లల పెరుగుదలకు, వికాసానికి అతిముఖ్యమైనవి. కాల్షియం ఎముకలలోను, పళ్లలోను గల అతిముఖ్య పదార్థ భాగం. కాల్షియం లోపం వల్ల ఎముకలలో బలహీనత, పెళుసుతనం సంభవిస్తాయి. పళ్లు వదులై చిల్లులు పడిపోతాయి.
శక్తివంతమైన పళ్లకోసం, ఆరోగ్యవంతమైన ఎముకలకోసం మీ బిడ్డడికి రోజుకు 3-4 వెనిల్లా వాసనగల కాల్షియం-శాండోజ్ బిళ్లలు ఇవ్వండి. ప్రతి బిళ్లా కాల్షియంతోపాటు C, D, B12, విటమిన్లతో పటిష్ఠం చేయబడింది.
మీ బిడ్డడు ప్రతి రోజూ కాల్షియం కోల్పోతాడు. అది తిరిగి సమకూర్చాలి. లేకపోతే అతని పెరుగుదల దెబ్బతింటుంది. మామూలు భోజనం కావల్సినంత కాల్షియం ఇయ్యలేక పోవచ్చు.
ఈ రోజే అతనికి కాల్షియం-శాండోజ్ ఇవ్వడం మొదలు పెట్టండి-ఎక్కువ ఆలస్యం అయిన తర్వాత ఎంత కాల్షియం యిచ్చినా కాల్షియం లోపంవలన కలిగిన హానిని మరమ్మతు చేయటం సాధ్యం కాదు.
గుర్తుంచుకోండి. అన్ని కాల్షియం బిళ్లలు ఒకటేకావు.
కాల్షియం—శాండోజ్ మాత్రమే కావాలని అడగండి. మారుగా యిచ్చే ఏ యితర వాటితోను సరిపెట్టుకోకండి.
కాల్షియం-శాండోజ్— స్విట్జర్లండులోని శాండోజ్ వారిచేత పెంపొందించబడిన అత్యుత్తమమైన కాల్షియం.
గట్టిపళ్లు, పటిష్ఠమైన ఎముకల కోసం కాల్షియం-శాండోజ్®
SANDOZ
daCunha/S-25/TL

తీపులు మెలేస్తాను. మీ చిన్నమేస్టారు మీకు సున్నివుండలు పెట్టరు. తెలుసా. గుర్తుంచుకోండి.''

అటువంటి పవిత్రతలో పెరిగిన తనను ఇప్పుడీ మామగారు జాతి సంపదను స్వార్థపరులపాలు చెయ్యమంటున్నారు. దేశద్రోహం నెరపమంటున్నారు.

ఏం మాటలు చెప్పి, మామగారిని అక్కడి నుంచి మర్యాదగా బయటకు పంపించాడో శశాంకకు తెలియదు.

తీరా ఇంటికొస్తే సరోజ మెళ్ళో నెక్లెసు. ఆ సంఘం వారిచేత వాళ్ళనాన్న యిప్పించారుట!

వాళ్ళనాన్న చెప్పిన ''వ్యాపార సందేశం'' తనకు సరోజ అందజేస్తుంటే శశాంక జీవనాడుల నెవరో మెలిత్రిప్పినట్లయింది. అవును, సరోజపై చేయి చేసుకున్నమాట నిజమే! భర్త మనసు తెలియకుండా ప్రవర్తించటంగాక ''ఇప్పుడే నాలుగు రాళ్ళు వెనకేసు కోవాలండి'' అంటూ తనకు మామన్ (ధనదేవత) పురాణం చెప్తుందా ?

ఆమె అంటే తనను కాదని పుట్టింటికి వెళ్ళింది కాని తానామెను కాదనుకోలేదే! పవిత్ర మైన తమ వివాహబంధానికి ద్రోహం తలపెట్టలేదే!

మేస్టారు మాత్రం యివన్నీ తెలిసి సరోజను మన్నిస్తారేమిటి ?

మంచంమీద శశాంక ఆలోచనలతో సతమతమై రోజు గడిపాడు. ఆ రోజంతా మళ్ళీ మేస్టారు ఆ విషయమే తన వద్ద ఎత్తకపోవటం మరింత బాధ కలిగించింది—శశాంకకు.

* * *

ఏ తెల్లవారుఝామునకోగాని నిద్రపట్టని శశాంక నిద్రలేచేటప్పటికి బాగా ప్రొద్దెక్కిపోయింది. మొగమదీ కడుక్కొని వచ్చేసరికి మేస్టారిప్పుడే ఎక్కడికో ప్రయాణమవుతున్నారు.

''ఇదిగో రవీ, మన శశాంక నాలుగురోజులు సెలవు వ్రాసి యిస్తాడుగాని, తీసుకెళ్ళి బ్యాంకులో యివ్వు. నువ్వు మాత్రం మళ్ళీ ఆదివారం రావాలి సుమీ. మన ఇంగ్లీషు మేస్టారు లేరూ, వాళ్ళమ్మాయిని నీ కిస్తామంటున్నారు. నువ్వొచ్చి పిల్లను చూస్తే, తర్వాత నేవెళ్ళి మీ అమ్మా, నాన్నతో మాట్లాడుతాను. సరే, నేను వెళ్ళిరానా?''

''జాగ్రత్తగా వెళ్ళిరండి. సాయంత్రానికల్లా వచ్చేయండి. మళ్ళీ ప్రొద్దుటా అదీ అంటారేమో— నేను వంటచేసి ఉంచుతాను'' చిన్నమేస్టారి వీడ్కోలు.

ఈ ప్రయాణం ఏమిటో, పెళ్ళికబుర్లేమిటో, సెలవు పెట్టటాలేమిటో ... ఏమీ అర్థం కాలేదు రవి, శశాంకలకు.

''నా కిప్పుడే పెళ్ళేమిటి చిన్నమేస్టారూ, నే నిప్పుడే చేసుకోను'' ఋంగమూతి పెట్టాడు రవిబాబు.

''ఆయన దగ్గర మాట్లాడకుండా, నాతో చెప్తావేమిట్రా ? ముందా సెలవు తీసుకొని, ఉద్యోగానికెళ్ళు. బస్సు తప్పిపోయేను.''

''ఉహు నేనుండలేను. నాలుగురోజులు నేనిక్కడ ఉండలేను చిన్నమేస్టారూ!'' శశాంక పేచీపెట్టాడు— సెలవు చీటీ వ్రాసి యిస్తూనే. వాళ్ళ గారాబమంతా ఆమె దగ్గరే కదా !

''ఏం, ఎందుకని ఉండలేవు ? ఏమిటి

నెక్లెసు తగవు—పట్టు చీరె తీర్పు

నీ కిక్కడుంటే కష్టం ?''

''కష్టం — కాదు. కష్టాలు. బహువచనం. లిస్టు చెప్పమన్నావా ? ఒకటి — నేను రోజూ గడ్డం చేసుకోవాలి. ఇవ్వాళ అష్టమి, రేపు మంగళవారం, ఎల్లుండి పర్వదినం అంటూ ఆడవి పెంచమంటారు— మాస్టారు.

నెంబరు టు — మరి మీరు కోప్పడకూడదు. నేనిప్పుడు కాఫీ కాస్త ఎక్కువగా తాగుతున్నాను, చిన్నమేస్టారూ. మేస్టారేమో కాఫీ త్రాగితే కోప్పడ్తారు కదా !

ఇక నెంబరు త్రీ — బాబోయి, పెద్దకష్టం. మహాకష్టం. ఈ వూళ్ళో సినిమాలు లేవు. నాలుగు రోజులు సినిమా చూడకుండా... బాబోయి... చిన్న మేస్టారూ, మీరెట్లాగైనా చెప్పి, నన్ను పంపించే సెయ్యాలి.''

పడమటిల్లు

మధుమాసం పోతోందని
మావిపైన కోకిలా
మూగవోతి వెందుకే ... ?

తొడిమ వీడి పడిపోయిన
పూవు కొరకు తుమ్మెదా
విరహగీత మెందుకే ... ?

శిశిరమందు పడిరాలిన
పండుటాకు చోటులే
పూలకారు చివురుల
పురిటికి పొత్తిళ్లలే ...

పడమటింటి పడగ గదికి
సూరీడే పోయినా
తీపిరేపు రూపానికి
సుప్రభాత మద్దుటకే ... !

— సాంధ్యశ్రీ

''ఇవేకదా నీ కష్టాలు. సర్లే విను. నువ్వు రోజూ గడ్డం చేసుకోవద్దు. అసలు మేస్టారే నిన్ను చేసుకోమంటారు. ఇక కాఫీ అంటావు — ఎట్లా ఉంది, ఎవరు కలిపారు అన్న ప్రశ్నలు వెయ్యకుండా, బుద్ధిగా త్రాగితే ఎన్నిసార్లయినా త్రాగవచ్చు. మూడోది — మేస్టారు చెప్పినట్లు వింటే మీరు టౌను కెళ్ళి సినిమాకూడ చూసిరావచ్చు. సరేనా.''

''మీరు — అంటే ?''

''అదేలే, లేచి త్వరగా, ఆగడ్డమేదో చేసుకొని, స్నానం చేసి, శుభ్రంగా ఉండు. మీ మేస్టారువాళ్ళూ పెందలాడే వచ్చేస్తారు.''

''మేస్టారువాళ్ళూ అంటే — వాళ్ళెవరు ?''

''అదేలే, మా బంధువులమ్మాయి ఓ అమ్మాయి ఉందిలే. ఆ అమ్మాయిని తీసుకురావటానికేగా మేస్టారు వెళ్ళారు. సర్లే. నా కొంగు వదులు. పెళ్ళిళ్లయి కాపురాలు చేసుకుంటున్నా... నేను వంట చేసుకోవాలి. మళ్ళీ ఆకలంటూ గోల పెట్టావు.''

* * *

శశాంకకు అర్థమైంది. మేస్టారు వెళ్ళింది సరోజను తీసుకురావటానికే.

అంటే, మేస్టారికి సరోజ బుద్ధి తెలియదన్న మాట. ఆమె వస్తుందనే వారి ఆశ కాబోలు !

సాయంత్రానికల్లా వరండాలోకి చేరిన శశాంకకు మనసు సుడిగుండాలు తిరిగింది. ఒకవేళ సరోజ వస్తే తనతో మాట్లాడుతుందా? తాను మాట్లాడక పోతే చిన్నమేస్టారు ఊరుకుంటుందా ? ఏ మొగం పెట్టుకొని తానామెతో మాట్లాడగలడు ? ఎంత ధీమాగా వెళ్ళిపోయిందో !

ఇంతలోనే సరోజతో బండి దిగారు — మూర్తి మేస్టారు.

అరే, సరోజ ! ఎంత బేలగా ఉందో ! ఏమై పోయిందో ఆమె ధీమా అంతా ! తనవంక ఆమె చూసిన చూపుల్లో వేల ఆశలు బలహీనంగామెరిసినై.

''వచ్చావా సరోజా ! రామ్మా... రా... మన శశాంక వచ్చాడు చూశావా ?'' అంటూ ఆమెను లోపలికి తీసుకెళ్ళింది, మేస్టారి భార్య.

లోపల వాళ్ళ కబుర్లు వరండాలోకి విన్పిస్తూనే ఉన్నాయి.

''నాల్రోజులు సెలవు పెట్టమని వాళ్ళ మేస్టారంటే, నేనీ ఊళ్ళో ఉండలేనని నా దగ్గర గారాబం చేశాడు. ఏం చేసేది — వాడు పెట్టిన షరతులన్నీ ఒప్పేసుకొని, ఉంచేశాను'' అంటున్నది మేస్టారి భార్య. సరోజ మాటలు మరిచిపోయిందా ?

''ఇదిగో, ఏమేవు... విన్నే'' గుడ్డలు విప్పకుంటూ, ఆగకుండా కేకలు పెట్టారు హాల్లో మేస్టారు.

''వచ్చె... వచ్చె... ఏమిటలా ఊపిరి తిప్పకో నివ్వరు ?''

''ఏంలేదు, కోడలు సంబరంలో పడిపోయా వేమోనని ఇంతకీ వంట కానిస్తున్నావా, లేదా ? శశాంక అసలే ఆకలికుండలేడు.''

''అక్కడికి మీరు మహా ఉండగలిగినట్లు. అమ్మాయి కూడ ఉందిగా — ఎంతసేపట్లో చేస్తానేమిటి ?''

* * *

నేను తర్వాత తింటానులెండని ఎంత గోల పెట్టినా... భార్యనుకూడ తమతోపాటే ఆ రాత్రి భోజనానికి మేస్టారు ఎందుకు కూర్చోపెట్టారో ముందు తెలియలేదు — శశాంకకు.


సరోజను తన ప్రక్కన కూర్చోపెట్టటానికే వారా పని చేశారని తర్వాతగాని అర్థంకాలేదు అతనికి.

అన్నం తింటున్నంతసేపు సరోజనే గమనిస్తు న్నాడు — శశాంక. ఎంత సింపిల్‌గా, అమాయకంగా ఉందో! పలకరిస్తే, నెత్తిన గంగ దిమ్మరించే టట్లున్న దీనత్వం ! ఏమిటీ మనిషిలో వచ్చిన మార్పు ? ఎట్లా వచ్చిన మార్పిది ?

''ఏమిటమ్మా, నీకా గారెలు సయించటం లేదా ? శశాంకకు వేసేసెయ్యి. మనకు నచ్చవుగాని, వాళ్ళ చిన్నమేస్టారు ఏంచేసినా వాళ్ళకు అమృతమే'' మేలమాడారు — మేస్టారు. మురిపెపు మేలం మాత్రమేనా అది !

Only for those who like to be sure





The VIP label. Your guarantee of comfort and confidence. Confidence that your anatomy demands from scientifically designed underwear.

Made from the choicest fabric. With the softness, the smoothness... and the feel that gives the VIP feeling.

Durable underwear from VIP.
A complete price range...
because every person is important.

VIP®
UNDERWEARS

CASHH-1-244

Distributors for Andhra Pradesh

Mahavir Agencies

4-1-938, Tilak Road
Abids, Hyderabad-1
Phone: 221198, 34819

"అక్కడికి మీకేదో అవి విషమైనట్లు!" మేస్టారి భార్య కవ్వింపు.

"సరే. తాళి కట్టావుగదా — తన్నినా పడాలన్నదిట వెనుకటికి నీలాంటి ఓ సత్యభామ. తప్పేతుందామరి. విషమైనా తప్పదు. గరళమైనా తప్పదు."

మేస్టారి మాటల్లో ఏదో మహత్తర సందేశం! తన్నినా పడ్డాడు శ్రీకృష్ణుడు. సరోజ తనను తన్నలేదుగా. తానే చేయి చేసుకున్నాడు. మనసంతా చల్లనైంది — శశాంకకు.

అయితే మేస్టారికి పూర్తిగా విషయమంతా తెలియదు గదా! తెలిస్తేవారు సరోజను క్షమిస్తారా? వారు క్షమించని సరోజను తాను మాత్రం ఎట్లా క్షమించగలడు?

వేడెక్కినయి—శశాంక ఆలోచనలు.

* * *

"నేనట్లాచల్లగాలికి డాబామీద పడుకుంటాను మేస్టారూ" అన్నాడు శశాంక.

"ఏమిటీ డాబామీద పడుకుంటావా? పడుకో. నాకేం తెల్లవారేటప్పటికి రెండు తుమ్ములు. జలుబు చేసిందని మీ చిన్నమేస్టారు ఇంత మిరియాల కషాయం తాగిస్తుంది. రెండురోజులు సున్నివుండలు బంద్!"

తనకు మాట్లాడే అవకాశమే యివ్వకుండా, అన్నీ యిట్లా సహజధోరణిలో నడిపిస్తున్న మేస్టారి ధోరణి శశాంకకు వింతగా తోచింది. అసలు విషయం చెప్పే అవకాశమే యివ్వరేమిటి, మేస్టారు?

* * *

"అబ్బాయి, అప్పుడే కునుకు పట్టిందేమిట్రా. మీ మేస్టారికి ముసలిముప్పున కొత్త కోర్కెలు పుట్టుకొస్తున్నాయి. అమ్మాయి చేతి తాంబూలం వేసుకుంటారుట."

"అమ్మాయి"ని మధ్య పెట్టుకొని, గదిలో కొచ్చారు, మేస్టారి దంపతులు. అక్కడున్నవేమో రెండే కుర్చీలు. సరోజకు మంచంమీద చోటివ్వక తప్పలేదు.

"ఇదిగో అమ్మాయి, కావాలంటే మీ మేస్టారికి ఎంత సున్నమైనా రాయి. ఆయనసలు సున్నమే బొక్కుతారు. శశికి మాత్రం జాగ్రత్తగా రాయి. వాడి నోరు ఊరికే ..."

"ఓసి నీ అసాధ్యం దొంగల తోలా, అదేమిటే, ఏదో కొత్తవాళ్ళకు చెప్పినట్లుచెప్తావు. అమ్మాయికి శశి సంగతి తెలియదా? ఛస్తున్నానోయి శశీ, మీ చిన్నమేస్టారి చాదస్తంతో" ఉస్సురన్నారు మేస్టారు.

"ఆ చావులో ఎంతో హాయి ఉంది మేస్టారూ. లేనిపోని తెలివితేటలు కంటే ఆ చాదస్తమే ఎంతో మంచిది" ఇప్పటికి నోరువిప్పాడు శశాంక. ఇకనైనా తనను మాట్లాడనిస్తారా?

"ఓరి నీ అసాధ్యం దొంగల తోలా. ఎంతైనా మీరూ మీరూ ఒకటే. అది సరేనోయి శశీ. నీకీ సంగతి తెలుసా. ఈ తాంబూలాలు చిలుకలున్నాయి చూశావా—యివి భలే మంచి రాయబారులోయ్— మన అంగదుడు, విదురుడు, వాజ్‌పాయిల కంటే. ఒకసారి ఏమైందంటే, ఈ చాదస్తం ..."

"సర్లేండి, ఏమిటా కబుర్లు, పిల్లల దగ్గర"

నెక్లెస్: తగవు—పట్టుచీరె తీర్పు

చిన్నమేస్టారు అందంగా కసురుకొంది.

"పిల్లల దగ్గర కాకపోతే, ఇవి నువ్వూ, నేనూ కూర్చొని చెప్పుకునే కబుర్లేమిటి? ఒకసారి ఏమైందంటే శశీ—మీ చిన్నమేస్టారికి పట్టుచీరెమీదకు మోజు పోయింది. సరిగ్గా అదే సమయంలో పబ్లిక్ పేపర్లు దిద్దటానికై వచ్చినై. అప్పుడు మంది మద్రాసు రాష్ట్రంగా. ఆ కోయంబత్తూరు వాళ్ళు ఎట్లా పట్టారో, అడ్రసు పట్టుకొని వచ్చారు — మార్కుల కోసం. వచ్చినవాళ్ళు ఊరికే వచ్చారా? కోయంబత్తూరు పట్టుచీరెలో బొల్లిపెట్టుకొచ్చారు. అందులో ఒకటి మంచిది ఎన్నుకొని, మీ చిన్న మేస్టారు కట్టేసుకుంది కూడ.

తర్వాత విప్పి వాళ్ళ ముఖాన కొట్టిందిలే. తర్వాత పాపం, పదిరోజులు నా ముఖం చూడలేక— చివరకు యిదిగో ఈ చిలుకలతోనే రాయబారం పంపించింది. చిలుకలతోపాటు వేలు కొరికితే — 'అమ్మయ్య! శిక్ష విధించారుగా, ఇక మాట్లాడండి'— అంటూ మీద ..."

> ## చిరునామాలు: మనవి
>
> పత్రికలో పడ్డ రచయితల చిరునామాలు కావాలని వ్రాయవద్దని మనవి. మీరు వారికి వ్రాసే ఉత్తరాలు కేరాఫ్ ఎడిటర్, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం అని వ్రాసి నట్లయితే — మా కార్యాలయం వాటిని "రీ డైరెక్టు" చేయడానికి ప్రయత్నిస్తుంది. కనుక రిప్లయి కార్డులు వ్రాయవద్దని మనవి.
>
> — సం॥

"ఏయి ... యిక ఆపుతారా, ఆపరా? ఏమిటా పిల్లలతో పాడుకబుర్లు. లేవండి. పోదాం. వాళ్ళు పడుకొంటారు. శశాంక అసలే నిద్ర ఆపలేడు."

లేచి వెళ్ళబోతున్న మేస్టారిని ధైర్యం చేసి అడిగాడు శశాంక—"అంత మాత్రంతోనే చిన్న మేస్టారు చేసిన తప్పును క్షమించేశారా మేస్టారూ?"

"అదేమిటోయి — అలా అంటావు. మన సూత్రాలు, మన ఆదర్శాలు మనం సుఖంగా ఉండి, నలుగురిని సుఖ పెట్టటానికేగాని, పంతాలకు పోయి పాడుచేసుకోటానికా? అదీగాక ఆదర్శ మార్గాన నడిచే వ్యక్తి అందరికంటె అడుగు ముందుగా ఉంటాడు. అతగాడు ఆగి చూసుకోవాలి. వెనక పడుతున్నవాళ్ళను వెంట కలుపుకోవాలి. అందులో భార్యామణిగారంటే ... జోడెద్దు గదా! జంటగా నడవ వద్దూ? సర్లే, పడుకోండి. ప్రొద్దు పోతోంది."

* * *

కోయంబత్తూరు పట్టుచీరె కథ ఎంత హృద్యంగా చెప్పారు మేస్టారు! శశాంక ఊహలకు విశాలత్వం ప్రాప్తించింది. సో...సరోజ చేసిందంతా తెలిసే మేస్టారామెను క్షమించారన్నమాట.

ఇక తనకు మాత్రం ఆమెపై కోపమెందుకు? తప్పు దిద్దుకునే అవకాశం సరూకు ఇవ్వకపోతే ఎట్లా?

* * *

చిలుక అందించిన సరోజ వేలు వెనుకకు పోలేదు. "ఏమిటీ, వ్రేలు తియ్యవా?" శశాంక లాలన.

"ఊహు, శిక్ష విధించండి మరి" సహజ అభ్యర్థన.

"ఏం శిక్ష?"

"అదే మేస్టారు చెప్పిన శిక్ష. భార్యలు చేసే తప్పులకు భర్తలు వేయాల్సిన శిక్ష."

"అమ్మో, అంత పెద్ద శిక్షే! నా అందాల సరూకి నేనంత శిక్షను వెయ్యలేను బాబూ."

"వెయ్యాలండి — ఇంకా అంతకుమించిన శిక్షను వెయ్యాలి. శిక్ష మీ సరూకు కాదు. ఆమెలో గూడు చూసుకున్న ఆశా పిశాచానికి. దాన్ని చీపురు దెబ్బలు కొట్టినా తప్పలేదండి."

"పిశాచం పారిపోయిందిగా — మేస్టారి మంత్రంతో. ఇప్పుడిక మిగిలింది న అందాల సరూనే. ఆమెకు నేను వేసే శిక్ష యిది!"

తాంబూలం వేసుకోకుండానే సరోజ పెదవులు ఎర్రబడినై. కసిగా రక్తం చిమ్మినై.

* * *

"ఏమిటమ్మా... ఎన్నిసార్లు తాగుతాడుట మీ ఆ యిన కాఫీ?" అంటున్నది మేస్టారి భార్య.

"ఏమోనండి. మీరే చెప్పారటగా — ఎన్నిసార్లయినా త్రాగవచ్చని. ఊరికే నా ప్రాణం తీస్తున్నారు" సరోజ పితూరీ.

"సరూ... కాసిని వేడినీళ్ళు పట్టుకురా. గడ్డం చేసుకోవాలి" అంటూ వచ్చాడు శశాంక.

"ఒరేయ్, ఒరేయ్ యివ్వాళ మంగళవారంరా."

"చిన్నమేస్టారూ, చిన్నమేస్టారూ... మాట తప్పుతున్నారు. నేను సెలవుపెట్టి ఉంటే..."

"సర్లే అయితే నువ్వు సెలవు మానేసి వెళ్ళిపో, భడవకానా అని."

"పద సరూ... ఇప్పుడే వెళ్ళిపోదాం."

"సరూ ఏం రాదు. అమ్మాయి నాలుగు రోజులు నాదగ్గరుండి వస్తుంది. నువ్వెళ్ళు."

"అమ్మో, సరూ రాందే నేను పోకేం. నేనూ యిక్కడే ఉంటాను."

"అయితే బుద్ధిగా ఉండు. ఆ షేవింగు సెట్టు తీసేసి, బుద్ధిగా వెళ్ళి స్నానం చెయ్యి. అమ్మాయి, ఆ కాఫీ ఫ్లాస్కులో పోయి. మధ్యాహ్నం త్రాగుతాడు."

"చిన్నమేస్టారూ..." గీపెట్టాడు శశాంక.

"సరే, నేనలా కాసేపు బయట తిరిగొస్తాను. సరూని నా బహుమానమన్నా యివ్వమనండి" కవ్వించాడు — శశాంక.


"బహుమానం సరూ యివ్వదు శశీ. నువ్వే యివ్వాలి. ఏమే అంతే కదూ!" మూర్తి మేస్టారు ముద్దు చేశారు.

"సర్లెండి, పాడు మాటలు మీరూను. పిల్లలున్నారనైనా లేకుండా..." మురిపెం చూపింది మూర్తి మేస్టారి భార్య.

రాళ్ళనెక్లెసు తగవును కోయంబత్తూరు పట్టుచీరె తీర్చేసింది. ★



మీరెవరి మదినైనా కలవర పెట్టాలనుకున్నప్పుడు
అమాయకత్వం చిందించే బొట్టు పెట్టుకోండి.
మీ కనురెప్పలలో తత్తరపాటు,
నడకలో వయ్యారంతోపాటు
నొసట శింగార్ కుమ్‌కుమ్ బొట్టు
పెట్టుకు చూడండి.
శింగార్ రంగులలోని
అత్యుత్తమ పదార్థాలతో
తయారైంది, మీ హావభావాలకు
సరితూగేలా...మీ బట్టల
అందాన్ని మరింత చేసేలా.
శింగార్
కుమ్ కుమ్ బొట్టు
–భారతదేశపు
అత్యంత అందమైన
సౌందర్య తిలకం
DELUXE KUMKUM
Shingar
Shing
DELU
KUMKUM
(SHAKE



గతి శీఘ్రమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని ఆధునికమైన మాల్టీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'విటమిన్'లు పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికి, ఆటకి కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.


వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న చలాకీగా, తాజాగా మేలుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని తీసుకుంటూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్కసారి వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే. యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.



JIL జగత్‌జిత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP-JIL-3-70 TEL

"చస్తాడు! మనల్ని కాదని వెళ్తున్నాడు కదూ? నిలువునా చస్తాడు! అదే వాణ్ని చంపేస్తుంది. అది– ఆడది కాదు, మనిషి కాదు, రాక్షసి! వాణ్ని మనకు కాకుండా చేసి, తీసుకుపోతోంది– పోనీ! వాణ్ని నిలువునా చంపేస్తుంది!..."

ఆవేశంతో వణికిపోతూ శాపనార్థాలు పెడుతున్న తండ్రి గొంతు పదేపదే చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది ఆనందరావుకు.

స్పృహలో ఉందో లేదో తెలియదు తల్లి. కిందపడిపోయింది. ఆమెకు ఉపచారాలు చేస్తోందొక చెల్లెలు. మరొక చెల్లెలు గోడ కానుకుని బిక్కచచ్చి నిలుచుంది.

ఆ దృశ్యం మరుపు రాకుండా ఉంది ఆనందరావుకు.

"ఇలా వెళ్ళిపోవటం వాడి చావుకే! వెళ్ళనీ! చావనీ!..." వణికిపోతూ అరుస్తున్నాడు తండ్రి.

*　　*　　*

సూళ్ళూరుపేటలో ఉదయం పదిన్నరకి బస్సు దిగిన ఆనందరావుకి– శూన్యం నుంచి శూన్యానికి వచ్చినట నిపించింది

అసలు తను పార్వతి నెందుకు పెళ్ళిచేసుకొన్నాడు? ఎవరినో ఒకరిని చేసుకోక తప్పదు గదా! పార్వతిని చూసినప్పుడు 'ఈ అమ్మాయిని పెండ్లి చేసుకుంటే!' అనుకున్నాడు. ఆ మాటే ఆమెతో అన్నాడు. కులాంతర మౌతుంది. మావాళ్ళొప్పుకోరు. ఇలా ఎన్నో కారణాలు చెప్పింది గదా! తప్పించుకోవాలని చూసింది గదా! అయినా తను తప్పించుకోనివ్వలేదు,చివరికిఒప్పించాడు.

తన తల్లి తండ్రీ ఒప్పుకోలేదా? ఒప్పుకున్నట్టే గదా! వాళ్ళు ఎంత కాలంగానో ఇస్తూ వుండిన భరోసాల వల్లనే గదా తను స్వతంత్రించి పార్వతిని అలా ఒప్పించాడు. కాని, ఎందుకో ఎక్కడో బెడిసి కొట్టింది! పెళ్ళయితే జరిగింది. హడావుడీగా జరిగింది. కాపురం మొదలయేసరికి అన్నీ కాని సంగతులు కానే తేలిపోయాయి. పార్వతికి భూతాల నరకం ప్రారంభమయింది కదా!

"తప్పంతా నాది! హాయిగా మీ అమ్మా నాన్నా చెప్పినట్లు మీ వాళ్లలో ఎవరినో చేసుకుని సుఖపడవలసిన దానివి– ఇలా ఈ తుత్తర బోనులో పడ్డావు–" అని తను పశ్చాత్తాపం పడితే, పార్వతి ఏడ్చింది. అంతే. నగటు స్త్రీ ఏం చేస్తుంది?



మేలెంచే ముందు తప్పనిసరిగా కీడెంచటం తనకు అలవాటే గదా! ఎంచిన కీడల్లా తంచనుగా జరుగుతూనే వచ్చింది. ఎడ మొగాలు, పెడ మొగాలు. వేరు వేరు భోజనాలు, కోడలి చాటుగా గుసగుసలు. వస్తువులన్నీ వేరువేరు, ఆఖరికి మాసిన బట్టలు పడేసే దగ్గర... రగడ పెరిగింది. అతుకుతుంది అతుకుతుంది అనుకుంటున్నది కాస్త– అప్పుడే తెగిపోయింది!

ఒక నిద్రలేని రాత్రి! ఒక అస్తవ్యస్తపు ఉదయం–

...తల్లి స్పృహతప్పి పడింది. చెల్లెళ్ళు కీలుబొమ్మల్లా ఉన్నారు. తండ్రి చావమని శాపనార్థాలు పెడుతున్నాడు.

తను కట్టుబట్టలతో, పార్వతితో ఇల్లొదిలి వచ్చేశాడు.

శూన్యంలోంచి శూన్యంలోకే వచ్చినట్లుంది ఆనందరావుకు. సూళ్ళూరుపేట రోడ్డుమీద

గారడీ

దుమ్ము రేగుతోంది.

"శ్రీహరికోట వెళ్ళటానికి బస్సుందా ఇప్పుడు ?-" అని అడిగాడు పక్కనే ఉన్న కిళ్ళీబంకులో.

"పావుగంట క్రితమే కావలి బస్సు వెళ్ళి పోయింది. ఇంక మధ్యాహ్నమే. కావలిస్తే రైల్వే గేటు దగ్గిర నిలబడి చూడండి. ప్రయివేటు బస్సులొస్తాయి. కాని అవి శ్రీహరికోట సెక్యూరిటీ గేటు దగ్గిరే ఆగి పోతాయి. లోపలికి వెళ్ళవు. కాలనీకెళ్ళాలంటే రెండు మైళ్ళుంటుంది... ఏం చేస్తారు ? పోనీ గేటు దగ్గిర చూడండి. షార్' బస్సులే ఉంటాయి. ఎవర్నయినా ఆ ఉద్యోగస్థుల్ని అడిగితే - వాళ్ళ పాస్ మీద మిమ్మల్ని తీసుకెళ్ళచ్చు..."

అదీ సమాధానం. సమాచారం.

దుమ్ము పీలుస్తూ నడుస్తున్నాడు ఆనందరావు.

శూన్యాన్ని పీలుస్తున్నట్టుంది. ఎక్కడ ఎలా ఉండవలసిన వాడు, ఇక్కడ ఇలా ఎందు కున్నాడు ?

చదువంతా చదివీ, ఉద్యోగం వెదికే ప్రయత్నం చెయ్యకపోవటం తప్పయిపోయిందా? గుడ్డిలో మెల్లగా పార్వతికయినా ఉద్యోగం ఉండబట్టిగాని- లేకుంటే ఇద్దరిగతీ ఏమయి ఉండేది ?

ఇంటినుంచి గెంటెయ్యబడే ప్రమాదం ఎప్పుడో ఊహించాడుగదూ తను ! అందుకే పార్వతిని క్వార్టర్స్‌లో గది ఖాళీచెయ్యొద్దన్నాడు.

ఎంత సరీగ్గా ఆదుకుంది అది ! ఆ గది !

పార్వతిని అందులో మళ్ళీ ప్రవేశపెట్టాడు! ఇంక నెలన్నర గడిస్తే శెలవులొస్తాయి ! అప్పుడు వేరే ఇల్లు వెదుక్కుని ఇద్దరూ కొత్త కాపురం పెట్టేదారి చూడవచ్చు.

"అలాగే చెయ్యండి గురూగారూ ! మీకేం భయం లేదు. అంతవరకూ మీరలా ఊళ్ళు తిరిగిరండి !..." అన్నాడు శివశంకరం.

"మీరొచ్చే సరికి ఇల్లు చూసి రెడీగా ఉంచే పూచీ నాది ! వొదినగారికి బోరుకొట్ట కుండా అప్పుడప్పుడూ కంపెనీ ఇచ్చే బాధ్యత మా ఆవిడది" అన్నాడు కొత్తగా పెళ్ళయిన మిత్రుడు పతి.

మిత్రులు లేకుంటే తను ఏమయి ఉండే వాడు ?

శ్రీహరికోటలో భాస్కరం మాత్రం ? అతనే తను అనేంత దగ్గరగా... పెళ్ళికిముందే ఇంత భరోసా ఇచ్చాడు!

"ఏదేమైనా కానివ్వు నేనున్నానని మరచి పోకు!..." ఎంతమాట !

"మళ్ళీ నెలన్నరకి!" అని వీడ్కోలిస్తూంటే, బలవంతాన నవ్వుతూ అంతలో కంటతడి పెట్టింది పార్వతి.

"అంతా సవ్యంగా జరుగుతుంది. మీరు వెళ్ళిరండి గురూగారూ!" అని సాగనంపారు శివశంకరం, పతీ!

అలా బయలుదేరాడు. ఇలా వచ్చాడు.

రైల్వే గేటు దాటాడు ఆనందరావు. అప్పుడే ఒక ప్రయివేటు బస్సు- బయలు దేరటానికి సిద్ధంగా ఉంది అది జనంతో కిటకిటలాడిపోతోంది. భరించి వెళినా- అక్కడా గేటు దగ్గర నడవాలి! ఎందుకూ?

'షార్' బస్సులూ ఉన్నాయి. ['షార్'- శ్రీహరికోటకు ఆధునిక పొట్టి పేరు!) వాటిలో దేన్నయినా పట్టుకుని వెళ్ళాలి! వెళ్ళవచ్చు! కాని, ఎవర్నయినా బతిమిలాడాలి! ప్రాధేయపడయినా- 'రిక్వెస్ట్' చెయ్యాలి! ఎవరూ సహకరించకుంటే?...

అసలా ప్రయత్నమే వద్దనిపించింది. విచారించగా, పన్నెండుకి నెల్లూరు బస్సు ఉందని తెలిసింది! ఇంకా గంటన్నర !

ఎంత దుమ్మయినా, లోచనితనమయినా సూళ్ళూరుపేటలో అలా తిరుగుతూ గడిపెయ్యటమే బాగుంటుందనిపించింది.

మళ్ళీ గేటుదగ్గరికి వచ్చాడు ఆనందరావు.

డుబుడుక్కు డుబుడుక్కుమని శబ్దం వినిపించింది. ఆకర్షించిన ఆ ధ్వని వినిపించిన వేపు చూశాడు ఆనందరావు.

గేటుఇవతలే "సబ్ రిజిస్ట్రారు ఆఫీసు" అని బోర్డు రాసి ఉన్న పెద్ద కాంపౌండ్ గోడ పక్కగా, రోడ్డు వారగా, బిచాణా పరు స్తున్నాడొక సన్నటి నల్లటి పొట్టి- గారడీ వాడు.

వాతావరణాన్నంతా కలయజూశాడు ఆనంద రావు. గేటుకి కొద్దిగా పైనే రైల్వేస్టేషను. గేటుదాటి ఊళ్ళోకి వెళ్ళే మట్టి రోడ్డుకి అటూ యిటూ షాపులు. సబ్ రిజిస్ట్రారు ఆఫీసులోనే ట్రెషరీ కూడా ఉన్నట్టు మరొక బోర్డు వ్రేళ్ళాడుతోంది. కాంపౌండు లోపల చాలా పాత పెంకుటింటి కట్టడాలు రెండు మూడున్నాయి. కాంపౌండు చాలా విశాలంగా


లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
లిమ్కా, జమైకన్ నిమ్మ మరియు సిసిలియన్ నిమ్మపళ్ల పుల్లని, తియ్యని రుచి, సువాసనల సంగమం. బాక్టీరియా రహిత పానీయం. మీ దాహం తీర్చడానికి దీనిలో 'ఐసోటానిక్' లవణాలున్నాయి. విటమిన్ సి కూడా. కాలరీలు కావాలనుకునేవారు ఇతర పానీయాలకు బదులు లిమ్కానే ఎంచుకుంటారు.
లిమ్కా. మీ ఇంటిల్లిపాదినీ రంజింపజేసే అన్ని వేళలా మీ సేదతీర్చే పానీయం—ఇంటా, బయటా కూడా.
ఈతకొట్టి పైకొచ్చాకా, ఇష్టంతో తాగేది లిమ్కా.
ఈత కొట్టాక సేదతీర్చే గుటక.
బాక్సింగ్ పిడుగు మెచ్చేది, లిమ్కా. వారికి నచ్చేది.
పోటీ తర్వాత సేదతీర్చే పానీయం
సైకిలు తొక్కే సమయం, లిమ్కా పానం రసమయం.
షికారు తర్వాత సేదతీర్చే పానీయం.
Limca
పిక్నిక్ సరదా కిలకిలలు, లిమ్కా నవ్వుల గలగలలు.
బయటకు వెళ్లినప్పుడు సేదతీర్చే పానీయం.
కేంటీన్ కబుర్ల సమయంలో, మెదులును లిమ్కా మదిలో!
ఊలాపాలా కబుర్లు చెప్పుకుంటూ తాగే పానీయం.
లిమ్కా
RADEUS/PE/L-2-81

ఉంది. ఖాళీ ఆవరణలో వేపచెట్లూ, రావి చెట్లూ ఉన్నాయి. వాటి చుట్టూ చక్కటి అరుగులున్నాయి. కోర్టు పనులు కొందరూ, పోలీసులు కొందరూ, కొందరు మధ్య వర్తులూ, కొందరు రికామీ శాల్తీలూ... వరండాల వెంటా, చెట్ల దగ్గిరా, అరుగుల మీదా తచ్చాడుతున్నారు, కూచుని వ్యవహారాలు మాట్లాడుకుంటున్నారు. ఎండ తీక్షణంగా ఉంది.

గంటున్నర కాలాన్ని గడపటానికి ఇంకెక్కడికీ వెళ్ళాలనిపించలేదు ఆనందరావుకు.

ఎప్పుడో చిన్నప్పుడూ, స్కూలుకి వెళ్ళే దారిలో చెట్ల కింద ఇట్లాంటి గారడీ ప్రదర్శనలు జరుగుతూండగా చూడబోయిన వైనం గుర్తొచ్చింది.

కాని, చిన్నతనాన ఆ భయాలు వేరు. సహజంగానే కాస్త భయస్తుడు ఆనందరావు. ఆ గారడీ ప్రదర్శనల్లో గారడీ వాడి వింత యాసమాటలూ, గారడీ ప్రదర్శనలో ఏముకలూ, బొమికలూ, గారడీ వాడి మాటల్లోనూ చేతల్లోనూ ఒకరకమైన క్రూరత్వమూ; ఇవన్నీ చిన్నప్పుడు చాలా భయపెట్టేవి. అంతేకాదు. ఈ ప్రదర్శనలు మామూలుగా స్కూలుకి వెళ్ళేదారిలో జరిగేవి. వీటిముందు పిల్లలు నిలుచున్నట్లు మేష్టర్లు చూస్తే— అప్పాటో మరసటి రోజో— వీపు విమానం మోత మోగిందన్న మాటే! అంత భయపడుతూ, భయపెట్టేవి కూడా అయిన గారడీ ప్రదర్శనలు చివరిదాకా ఎప్పుడూ చూడలేదు ఆనందరావు.

"ఇప్పుడు చూద్దాం. ఎలాగూ టైము గడవాలిగదా!" అనుకుంటూ గారడీ వాడి విడాకు బాగా దగ్గరగా, సినిమా ప్రకటన కోసంకట్టిన సరుగుడుగుంజకు అనుకున్నాడు. కాస్తంత విశ్రాంతిగా అనిపించింది. చింత చెట్టు కొమ్మలు ఎత్తులో ఉన్నా, కాస్త పలచటి నీడనయినా ప్రసాదిస్తున్నాయి.

సినిమా ప్రకటనకి కాస్త దిగువగా, వొక అడ్డుకొయ్య కట్టి ఉంది. అదీసరుగుడుదే. భుజాన బరువుగా అంతసేపూ ఉండి బాధించిన సంచీ తీసి, ఆ అడ్డుకొయ్య కొనకి తగిలించాడు ఆనందరావు. "ఈ గారడీ వాడు... ఇంతకీ ఎలా మొదలెడతాడు? ప్రదర్శన ఎలా రక్తి కట్టిస్తాడు? చూడాలి!" అనుకుంటూ, స్వంత బాధను కాస్సేపు విస్మరించి, సరుగుడు గుంజను కాస్త తేలికగా ఆనుకున్నాడు.

గారడీ

డుబుడుక్కు డుబుడుక్కుమని మధ్య మధ్యన డమరుకం మోగిస్తున్నాడు గారడీ వాడు. అటూ ఇటూ చూడలేదు. తల ఎత్తలేదు. ఏదో తనపనిలో తాను ఉన్నట్లు సరంజామా అంతా సరుస్తూ, సర్దుతూ ఉండిపోయాడు.

ఆసరికే ఆ సరంజామా అంతటిముందూ నేలలో ఒక బెత్తెడు సన్నటి ఇనపచువ్వ నాటాడు. దానికొక మూరెడు తాటితో ఒక ముంగిసను కట్టేశాడు. ఇత్తడి చెంబులోంచి పసుపు నీళ్ళు తీసి "ఘు - ఘు —" అని మంత్రించి ఆ ముంగిసమీద చిలకరించాడు. "హేయ్" అని పెద్దగా కేకపెట్టి దాన్ని అదిలించాడు. ముద్దుగా ఒత్తయిన బొచ్చుతో ఉన్న ఆ మచ్చల ముంగిస ఇనుపచువ్వచుట్టూ, వర్తులంగా వేగంగా తిరుగుతోంది.

సన్నగా సమంగా ఉన్న ఒక మూరెడు కర్రను నిలువుగా పెట్టి, దానిపై ఒకఇత్తడి పళ్ళెన్ని ఊతంగా నిలబెట్టి, దాన్ని చేతో గిర్రున తిప్పి, తిరుగుతున్న పళ్ళెం అంచుకి మరొక బెత్తెడు కర్రముక్కను తాకించి 'గర గరా— గరగరా' అని శబ్దం పుట్టించాడు గారడీ వాడు. "ఘు-ఘు-" అని గాలితో ఊదుతూ ఉపాసనా మంత్రంలా జపించి, "హేయ్" అని కేకపెట్టి; అదొక ఒడుపుతో కర్రనూ పళ్ళాన్నీ నేలమీదికి గిరాటుపెట్టాడు.

అంత వరకూ వాడు ఎవరితోనూ మాట్లాడలేదు ఎవరినీ తన గారడీ విద్య చూడరమ్మని ఆహ్వానించ లేదు.

కాని వాడి చేష్టలూ, వాడి కేకలూ, వాడు పుట్టించిన ధ్వనులూ, వాడు పరిచి పెట్టిన సరంజామా, వలయాలుగా తిరుగుతున్న వాడి ముంగిసా... మెలమెల్లగా జనాన్ని ఆకర్షించసాగాయి. వాడువేరుగా పిలువనవసరం లేకుండా, చిన్నా పెద్దా, ముసలిముతకా వాడి చుట్టూ పోగవటం మొదలయారు.

వెంట తెచ్చిన మూటల్లో మరొకదాని లోంచి ఇంకాస్త పొడుగ్గి బయటకి తీశాడు గారడీవాడు. చచ్చిపోయిన పాము నొకదాన్ని తీశాడు. నిజానికది పాములోలు మాత్రమే. లోపల గడ్డి కుక్కి, చర్మాన్ని కుట్టువేసి— దాన్ని పడగ విప్పిన పాములాగా కట్టిపెట్టి వుంచాడు.

ఆ పామును ముంగిస తిరుగుతున్న చోటికి కాస్త దూరంలో పెట్టాడు. ముంగిసను కట్టిన చువ్వనుంచి అక్కడికి ఒక గీతగీశాడు. మధ్యన "ఘు...ఘు..." అని మంత్రించాడు.

డమరుకం తీసి డుబుడుక్ డుబుడుక్‌మని తీవ్రంగా మోగించాడు. బట్టల మూటలోంచి రెండు పటాలు తీసి, ఏవో మంత్రాలు ఉచ్ఛరిస్తూ వాటిని ప్రతిష్ఠించాడు. డబ్బి లోంచి నల్లటి కాటుక తీసి, నుదుటన బొట్టుగా ఉంచుకున్నాడు. కుంకుమతో రెండుసార్లు ఆ పటాలను అర్చించాడు. పక్కగా వున్న బొమికను అందుకుని, మంత్ర దండంలా దాన్ని పటాలచుట్టూ "ఘుమ్... ఘుమ్...!" అంటూ తిప్పి— వాగుబాము బొమ్మకూ, ముంగిసకూ తాకించి "మళయాళ మగా బగమతీ— కాళీ—" అంటూ యింకా ఏదో అస్పష్టంగా వల్లెవేసి బొమికను అవతల పెట్టేశాడు. ఆ తరువాత మిగతా సామగ్రిని ఇంకా విశదంగా ప్రదర్శించి పెడుతూ ఆ పటాల్లోని దేవతల్ని ఉద్దేశిస్తున్నట్లుగా బిగ్గరగా ఇలా అన్నాడు—

"తంజావూరు మగా నగరంలో మన్ను చూపిస్తివి. ఎంత జనం ఇరగబడి సూశిరి. ఇంద పాము కన్నె మాదిరి వుండుకున్న ఇందప్పాము... వక్కసారిగ జీవం తెచ్చుకుని కలబడిపోరాడెనే...అదే వహారంగా...తాయే... మగా మంత్రదేవి... నీయొక్క మగిమ సూపించు... హేయ్... ఇరగమసగ...ఆగు! సూస్తినా నిలిసిపోవాల... మళ్లా కదల మంటునా అప్పుడు కదిలిపోవాల... అంద మాదిరే... పసుపునీల్లు సల్లి ఒక్క రూబా ఓల్లు పూడ్చి పెడితే... యాద్... బగమతీ! సూస్తు వుండగనే సెట్టు మొలిసెయ్యాలె గద... ఆఁ... ముసలాయన సంబరపడ్తడు. తప్పకొండి. జరుగుమీ... డబ్బు సెట్టుగాడు పళ్ళచెట్టు మొలవ్వాల! అరటిపయం... జాం పయం—ఏమిగావల... అదులూ తినవలె... యాప్రకారముగా కంచిలో నువ్వు ఆయొక్క మోడికట్టు సూపిస్తివో...అదే వహారంగా... ఇక్కడ సూపించ్చుమి...హేయ్! ఘ...ఘ..."

అలా మొదలయింది. గారడీవాడు మెల్ల మెల్లగా ఉత్సాహం పుంజుకున్నాడు. కాని ఆ నుత్సాహం అంతగా బయట పడనివ్వలేదు. వాడు మరో మారు పళ్ళెం కర్రమీద గిరున తిప్పాడు.డమరుకంమరింతసేపు మోగించాడు.

ప్రేక్షక సమూహం తగుపాటిగా పోగయింది. "ఆఁ... ఇహ జాస్తిగా తాచ్చారం

వనితలకు మనవి

కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించవీలు —సం.

గారడీ

లేదు. యాద్! బగమతీ! చెంగల్రట్టువయెయ్యి మందిరి ముందరగా వీయొక్క మోడి సూపిస్తివే...అదే ఇదంగా ఇక్కడ సూపించు. రాజ... నాయన... పిన్నలె తగ్గవలె! జరుక్కొ- జరుక్కొ..." గారడీ వాడు జనాన్ని వర్తులాకారంగాసర్ది కూచోబెట్టాడు.

పదేపదే డమరుకం మోగిస్తూ, కర్రమీద పళ్ళె తిప్పి శబ్దంచేస్తూ... తను ఏమేం వింతలుచెయ్యగలడో ఏకరువు పెట్టాడువాడు–

"బొమ్మ మాదిరిక చచ్చిపోయినట్టుగ వృడివుండె అందప్రాము బుసగొట్టి... పాకి వస్తుంది... ఇందముంగిస దానితొ పోరాట్టం వడుపును... చిన్నపిల్లలు ఉన్రటు...జరుక్కొ రాజ– నాయ్న... పిన్నాలె జరుక్కొ... అదే ప్రహారంగ నాన్ వొక్కపని సూపిస్తను... రూపాయి బిళ్ళదా పూడ్చి పెడుదును... పసుప్పు నీల్ సల్లుదును.. అదులేండి... అందరి కన్నులు మున్నోడిదాన్... సెట్టు మొలుసును– క్కా— బగమతి!... పెద్ద వాలు ఉన్రటు కైకట్ట కూడదు... చేతులు కట్టుగోవొద్దు... తలగుడ్డ చుట్టబాకండి... హేయ్!... ఎందమాదిరి విద్య సూపమన్నరు అందమాదిరి సూపుదునుగాని... అంత... ఖర్చవుతాది... హేయ్... అదంతాపూర్వగాలం ...ఇప్పుడు సామాన్య మనుషులు... చిన్నవిద్య సూపిస్తను సాలును... ఆ... తగ్గు... పాము బతుకును... సెట్టు మొలుసును. సెట్టు నిండ పండ్లు కాసును...అంతాసూపిస్తను– బెద్దాయన– కూసుకోండి... అఁ..."

అంతటితో గారడీ వాడికి ఆ పరిసరాల్లో ఉన్న జనులందరి మీద ఒకరకమైనఅధికారం వచ్చేసినట్టయింది. కొందర్ని వెనక్కితగ్గమన్నాడు. కుర్రాళ్ళని ముందుకు రమ్మన్నాడు. పెద్దవాళ్ళని చేతులు కట్టుకోవద్దు,విప్పెయ్యమన్నాడు. పసుపు నీళ్ళు చల్లి ముంగిసను మరో మారు అదిలించాడు. పటాలకు మరో సారి కుంకుమతో జపం చేశాడు. డమరుకం మోగించాడు. పళ్ళెం తిప్పాడు. సరంజామా అంతటినీ పదేపదే సర్దాడు. బొమికతో చుట్టూతా గీతగీసి 'క్షుక్షు' అంటూ మంత్రించి డబ్బీలోంచి ఇంకేదో పొడితీసి పటంలోని అమ్మవారు మీద చల్లాడు.

ఆనందరావుకు కాళ్ళపీకుడుమొదలయింది. మొదలెట్టి చాలా సేపే అయినా, గారడీవాడు వెంటనే ఏమీ చేసేట్టు కనిపించలేదు. అంత సేపూ ఆ కేకలు వెయ్యటం, తంతునిర్వహించటం– ఎందుకూ? అనుకుంటే... జనాన్ని ఆకర్షించి తన గుప్పెట్లో ఉంచుకోవటానికే ననిపించింది.

"పాము బతుకునంటె...సెట్టు మొలుసునంటె– నంబమాటెనంట్రు... ఎవురు నమ్ముతురు... సెంద్రుడి మీదికి రాకెట్టు పోవటంగాదు... ఇదివొగ విద్య... ఇందుకె యేమిసెప్తరు... ఇప్పుడు నమ్మనంటు... అందుకే నాన్ సూపిస్తను... –య్... అయ్యా... నీ గుడ్డ ఇస్తవా!..." అంటూ గారడీ వాడు, ప్రేక్షకుల్లో ఒక నడివయసాయన భుజంమీద నుంచి తెల్లటి పైగుడ్డను తీసుకున్నాడు.

"సూపిస్తను హో... బగమతి .. ఏమంటు దీన్ని... వొట్టిపై గుడ్డ దానె... మామూలుగానే ఉంది." అందరికీ బట్ట విదిలించి, మడత విప్పి సాపుగ మాపెట్టాడు "బెద్దాయన గుడ్డ... మామూలుగానే వుంది. ఎంతబ్బాగుంది నాకు వప్పలేదు– రాజ– ఓ రాజ... రా నాయ్న.." అంటూ ముందు వరస పిల్లల్లో ఒకణ్ణి పేరబిలిచాడు

కుర్రాడు చురుగ్గా ఉన్నాడు. గారడీవాణ్ణి చూసిగాని, జనాన్ని చూసిగాని ఏ మాత్రమూ బెరుకు పడలేదు.

"ఏం రాజ... ఈ పైబట్ట సూస్తివి గద– ఇగొ సూడు!..." అంటూ బట్ట అందించి "బాగుంద సాఫుగుంద?" అని అడిగాడు గారడీ వాడు.

"అఁ... బాగుంది' అన్నాడు కుర్రవాడు.

"అఁ... బాగుంద? నాకు మనస్సు వప్పటంలేదు... ఈబట్టను కాల్చివేస్తనా."

"అఁ... కాల్చెయ్!..."

చుట్టూ జనం అంతా విరగబడి నవ్వారు.

"అఁ... కాలు మంటవి! నీది కాదుగదా– కాల్చివెయ్‌మంటివి! నీదయితే కాల్చమనవు గదా!" అన్నాడు గారడీ వాడు, లోకంలో ప్రతివాడి ధోరణి ఇలాగే ఉంటుందన్నట్టు.

"నాదైతే నేనెందుకు కాల్చమంటాను?" అన్నాడు కుర్రవాడు, లోక సహజం అదేనన్న ధోరణిలో.

"అయ్యో!... నా పై పంచె!..." అన్నాడు పైపంచ స్వంతదారుడు, జనం లోంచి.

(ముగింపు పైవారం)

వారఫలం

1-5 1981 శుక్రవారం మొదలు 7-5-1981 గురువారం వరకు

మేషం : సరియైన పద్ధతిలో, అనుకున్న ప్రణాళిక ప్రకారం, ధనాదాయం సమకూర్చే వ్యవహారాలుండగలవు. అప్రయత్న ధన లబ్ధికి, ఆశించిన పనులు నెరవేరుటకు, సరిపరివిధాల ఆలోచనలు ప్రసరించుటకు, ముఖ్యంగా 6, 7 తా. లు లాభ ప్రదాయకాలు. స్త్రీలకు : ఆనందమయమైనవారం.


వృషభం : క్రీడారంగంలో నేర్పరితనము ఉంటే, అవకాశాలు లభించుటం, ప్రతిష్ట అతిశయించటం, వ్యాపారంలో ప్రగతి సమకూడటం, వైద్య, విద్యా, వైజ్ఞానిక రంగాలలో ప్రకాశం కనిపించటం, ధనం సమయానికి చేతికందటం, ఇత్యాది సుగుణములు అనుభవనీయములుగలవు. 7తా. సర్వోత్తమ ఫల ప్రదాయకం. స్త్రీలకు: సుఖశాంతులుండగల వారం.

మిధునం: మాటకు విలువ పెరుగుతుంది. జాయింటు వ్యాపారమైనా, భారీ వ్యాపారమైనా, 'మూడు పూలు ఆరుకాయలు'గా విస్తరింపగల వారం. అధికంగా అవకాశాలో, ఆదాయమో, రాజకీయ రంగానుభవం గలవారికి సమకూరగల వారం. ఏదో విధంగా, 5, 6 తా. లలో డబ్బు చేతి కందేమార్గముస్నది. స్త్రీలకు: ముఖ్య రంగాలలో యిబ్బందులు తటస్థించగలవు.

కర్కాటకం: గ్రహించండి. వారం సర్వోత్తమంగా, కళాసాహిత్య రంగాన, వైద్య వృత్తిలో, 'ఇంజనీరింగు' వృత్తిలో అనుభవం గడించిన వారికి అనుభవనీయమైన అపూర్వావకాశాలు, అప్రయత్న ధనలబ్ధి, ఆనందం, సుఖశాంతులుండగలవనుటకు సందేహంలేదు. కొందరకు ప్రయాణ సూచన గలదు. నామకోవటంమంచిది. స్త్రీలకు: సర్వత్రా విజయమే.

సింహం : దూర బంధువులు ఇంటికి చేరుకొంటారు. పరిపరి విధాల వూహాలు తారాపధాన్ని అందుకోగలవారం. ద్రవ్యాదాయముస్నది గాని, ప్రయోజనంలేదు. అంటేలంతకు అంతగా ఖర్చు తగులుతుందని అర్థం. అనవసరంగా పరుల చేతమాటలు పడవలసిన దినం కూడ చివరిదినమే. స్త్రీలకు: వృత్తి ఉద్యోగాలలో ప్రగతి తప్పక సంభవం.

కన్య : ఎవరు మనవారో, ఎవరు పరులో తెలిసికోలేక తికమకలు పడుతారు. వ్యాపారరీత్యా స్తంభించిన ధనం అంత సులభంగా చేతికందదు. అదొక విధమైన గందర గోళంలో చిక్కుకోవటం కూడా సంభవమే. స్త్రీలకు: కుటుం



వారఫలం

బంలో పనుల హడావుడితో,లేనిపోని వ్యవహారాలలో జోక్యం కలుగజేసికోవటంతో కాలం వ్యయించ బడుతుంది.

తుల : దూర బంధువులు ఇల్లు చేరుతారు. అధికంగా వారి ఆనందం కొరకు వ్యయం చేయ వలసి వస్తుంది. రాశికి వ్యయంలో స్థితుడైన శనిగ్రహం, ఇబ్బందులపాలు చేయగలవారం. స్వల్ప ప్రమాదానికి కడా గురి అయ్యేవారం. ఎంత జాగ్రత్తవహిస్తే అంత మంచిది. స్త్రీలకు: సుఖశాంతులుండగలవు.

వృశ్చికం : వ్యాపార విజయం,ముఖ్య వ్యవహార పరిష్కారం, చాల కాలంగా దూరంగా ఉన్న బంధువులు, మాటామంచీలేక దూరంగా ఉండిన వారు క్రమంగా దాపునకు రాగలరు. మాట నిక్కచ్చిగా ఉంచుకోవటం ఎంతైనా అవసరం. వ్యాపారంలో, జాయింటుగా చేసే వారికి లాభంగల వారం. స్త్రీలకు: శ్రద్ధాసక్తులు,లబ్ధి, సుఖ శాంతులుండగలవు.

ధనుస్సు: ఆదాయం చెప్ప వీలులేదు.అవకాశాలు జారిపోయే మార్గమున్నది. కళారంగంలో అవకాశాలు జారిపోయే మార్గమున్నది. వ్యాపారంలో, వ్యవహార పరిష్కారంలో జాగరూపకత శ్రేష్టము. స్త్రీలకు: విద్యా వైజ్ఞానికరంగాలలో కాశాలు, ఉద్యోగంలో ప్రగతి చెప్పదగినవారం కొందరకు నూతనోద్యోగ ప్రయత్నాలుసాగటం చెప్పదగినవారం.

మకరం : ఉరుములాంటి పట్టుదలమీద రుజా ప్రవర్తనగలవారు మీరు. నాటిగా మాట్లాడగలవారు మీరు. ఎంత శ్రమించితే అంతగా మేలున్నది, లాభమున్నది. ప్రయాణం చేయవలసి రావడటం, తమ్మాలంగా ఆదాయం సంభవించటం, చెప్పదగిన సమయం. గ్రహించండి. కృషి చేయండి. స్త్రీలకు: వృత్తిలో ఉద్యోగంలో అనుకూల సమయమే. లాభించే మార్గమున్నది.

కుంభం : భారీ వ్యాపారంలో ఒడిదుడుకులుంటాయి. అనవసరంగా డబ్బు చేతినుండి పోయే మార్గమున్నది. అధిక వ్యయ సూచనమున్నది. అనవసరమైన విషయాలలో జోక్యం కలుగజేసికోవటమున్నది. స్త్రీలకు: హటాత్తుగా ధనలబ్ధి, అనుకోకుండా ప్రయాణం సంభవింపగలవారము.

మీనం : వస్తువులు, బహుశా విలువగలవి లేక ధనమో, స్వల్పమో, అధికమో, ప్రయాణ సమయంలో పోగొట్టుకొనే అవకాశమున్నది. జాగ్రత్త! వ్యవసాయ ఫలితం చేతికందే మార్గమున్నది. స్త్రీలకు: సుఖశాంతులు, ఆదాయం, ఆనందానికి, క్రీడారంగావకాశాలకు అనుకూలమైన వారమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఉత్తరాలు

(6 వ పేజీ తరువాయి)

"మార్పు"

"మా అభిమాన ఆంధ్రసచిత్ర వార పత్రిక ఈ మధ్య చాల మార్పు కనపడుతోంది. ఈ మార్పు ప్రత్యేకించి ఏదో ఒక శీర్షికలో అని చెప్పడం కష్టం. ఈమార్పు కథలలో, సీరియల్స్‌లో ముఖచిత్రాలలో కనపడుతోంది. కథలు, నవలల ఎంపికలో మీరు చూపిస్తున్న శ్రద్ధ ఎంతైనా ప్రశంసనీయం. ఇదివరలో కంటే ఈ మధ్య మీరు ప్రచురిస్తున్న ముఖ చిత్రాలు చూడ ముచ్చటగా ఎంతో బాగుంటున్నాయి.

ఇక కథలు, నవలల విషయానికొస్తే ఈ మధ్య కాలంలో మీరు ప్రచురించిన మనోనేత్రం, వెతుకొక్కనాలి, బాధ్యత, కన్న హృదయాలు, పునరావృతం వంటి ఎన్నో మంచి కథలు, నిన్నటి స్పందన, రాగలహరి, నేటి రాగబంధితులు సీరియల్స్ చాల బాగున్నాయి. అందుకే ఆ కథలను, సీరియల్స్‌ను పాఠకులు విశేషంగా మెచ్చుకున్నారు.

ఇకముందు కూడా ఇలాగే మా అభిమాన ఆంధ్రసచిత్ర వారపత్రిక నిత్యనూతనంగా వెలుగొందుతూ, పాఠకుల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము.

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు
(అండలూరు)


మా తెలుగుతల్లికి మల్లెపూదండ
రాసింది శ్రీ శంకరంబాడి.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.
Editor : S. Radhakrishna.

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి రుచికి ఎల్లప్పుడూ నమ్మవచ్చును





గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చున రుచి

